



మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX






ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 289 | బుధవారం 15 -10 -2025 | పేజీలు : 12 | వెల-3


## త్వరలోనే ట్రంప్, కిమ్ భేటీ...!



ట్రంప్-కిమ్ మధ్య మరో సమావేశానికి అవకాశం
ఈ నెలాఖరులో ఏపీఈసీ సదస్సు వేళ భేటీకి ఆస్కారం
వేదికగా కొరియా సరిహద్దులోని పాన్‌మున్‌జోమ్
సంకేతాలిచ్చిన దక్షిణ కొరియా ఏకీకరణ మంత్రి
షరతులతో చర్చలకు కిమ్ సిద్ధంగా ఉన్నారన్న మంత్రి
అమెరికా సైనిక విన్యాసాలపై చర్చిస్తేనే సాధ్యమని వెల్లడి

2లో

## మాగంటి సునీత కన్నీళ్లపై డైలాగ్ వార్



కార్యకర్తల సమావేశంలో భర్తను తలుచుకుని కన్నీళ్లు పెట్టిన సునీత
ఆమె పట్ల సానుభూతి ఉందంటూనే.. కన్నీళ్లు పెట్టడమేంటన్న పొన్నం
అధికారం కోసం మహిళ కన్నీళ్లనూ బీఆర్ఎస్ వాడుకుంటోంది: తుమ్మల
భావోద్వేగాలపై విమర్శలా?.. కాంగ్రెస్ నేతలు నీతిమాలినవారు: కేటీఆర్

2లో

## రాష్ట్రం హక్కులను లాక్కుంటారా?



తమిళనాడు మద్యం కుంభకోణం కేసులో ఈడీని మందలించిన సుప్రీంకోర్టు
మద్యం రిటైలర్ అవకతవకలకు సంబంధించి దర్యాప్తు చేస్తున్న రాష్ట్ర పోలీసులు

2లో



# ప్రజానంద..పవనాలు!

సెజ్ రైతులకు న్యాయం
2,180 ఎకరాలు ఇచ్చేలా జీవో
రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయింపు
1551 మంది రైతుల ఆనందం
బోట్లకు రూ.72 లక్షల పరిహారం

2లో

పవన్ కల్యాణ్ నాడు హామీ ఇచ్చారు.. అది నేడు నెర వేర్చారు. కేఎస్ఈజెడ్ (కాకినాడ ప్రత్యేక ఆర్థిక మండలి) పరిధిలోని భూములను తిరిగి రైతు లకు ఇప్పించేలా బాధ్యత తీసుకుంటానని గత ఎన్నికల సమయంలో పవన్‌కల్యాణ్ హామీ ఇచ్చారు. ఆ హామీని డిప్యూటీ సీఎం హెూదాలో నిలబెట్టుకున్నారు. కాకినాడ సెజ్‌కు ఇచ్చిన భూ ముల్లో 2,180 ఎకరాలను తిరిగి రైతులకు ఇచ్చి మేలు చేయాలని ఆనాటి ప్రభుత్వం నిర?యం తీసుకొంది. ఈ మేరకు సెజ్‌లో అవార్డు భూము లను తిరిగి రైతులకు రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలని రెవెన్యూ శాఖ ప్రత్యేక కార్యదర్శి ఆదేశాలిచ్చారు. ఈ రిజిస్ట్రేషన్‌కు రుసుములు, స్టాంపు డ్యూటీలు వసూలు చేయవద్దని ఆదేశాలిచ్చారు. దీంతో కాకి నాడ జిల్లా కొత్తపల్లి, తొండంగి మండలాల పరి ధిలో 1551మంది రైతులకు మేలు చేకూరనుంది.

**సెజ్ రైతులకు ఊరట..** కాకినాడ సెజ్ పరిధిలో రైతులకు వెనక్కిచ్చిన భూమి తిరిగి రైతుల పేరున రిజిస్ట్రేషన్ కాక సత మతమవుతున్నారు. దీంతో డిప్యూటీ సీఎం గత ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని సరిచేస్తూ రైతులకు న్యా యం చేశారు. గత ప్రభుత్వంలో కేఎస్ఈజెడ్ భూములపై జీవోనెం.12 విడుదలైనా క్షేత్ర స్థా యిలో రైతులకు మేలు జరగలేదు. దీంతో పిల్లల పెళ్లిళ్లు, చదువుల నిమిత్తం భూములు ఉపయో గపడడంలేదని



# లక్ష కోట్లతో విశాఖకు గూగుల్...

విశాఖలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు
దేశ ఐటీ చరిత్రలోనే ఇది ఒక పెద్ద మలుపుగా అభివర్ణన
ఢిల్లీలో హిస్టారికల్ డీల్
అమరావతికి తిరిగొచ్చిన సీఎంచంద్రబాబు బృందం
గూగుల్ రాకలో ఐటీ మంత్రి లోకేశ్ దే కీలక పాత్రన్న సీఎం
నాడు మైక్రోసాఫ్ట్, నేడు గూగుల్ అంటూ చంద్రబాబు వ్యాఖ్య

2లో



తక్షణమే నిధులు విడుదల చేస్తాం
ఇకనుంచి ప్రతి నెలా రూ.340 కోట్లు
వైద్యశాఖ సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి
నేడు హనుమకొండకు ముఖ్యమంత్రి

## వైద్య కళాశాలల నిర్మాణానికి రూ.500 కోట్లు!

రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య, నర్సింగ్ కళాశాలల నిర్మా ణం కోసం తక్షణమే రూ.500 కోట్లు విడుదల చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. ఒకట్రెండు రోజుల్లోనే నిధులు విడుదలవుతా యన్నారు. వైద్య కళాశాలలు, ఆస్పత్రుల నిర్మాణం తదితర అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి, వైద్యఆరోగ్యశాఖ మంత్రి రాజనర్సింహలు మంగళవారం ఆ శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. బిల్లుల పెండింగ్ కారణంగా వైద్య కళాశాలల నిర్మాణంలో తీవ్ర జాప్యం నెలకొన్న సంగతి తెలిసిందే. దీనిపై ప్రభుత్వం ద ృష్టిసారించింది. ఇకపై ప్రతినెలా వైద్య, నర్సింగ్ ఆస్పత్రుల నిర్మాణం కోసం రూ.340 కోట్లు క్రమం తప్పకుండా విడుదల చేస్తామని సీఎం హామీ ఇచ్చినట్లు వైద్యవర్గాలు తెలిపాయి.

## ప్రజల ప్రాణాలతో జగన్ చెలగాటం



తప్పు చేసిన వారిని వదిలే ప్రసక్తే లేదు
ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకే లిక్కర్ కుట్ర: మంత్రి కొల్లు రవీంద్ర
విజయవాడలో మద్యం షాపు ఆకస్మిక తనిఖీ
కొనుగోలుదారులకు ఎక్సైజ్ సురక్ష యాప్‌పై అవగాహన

2లో

## రేపు రాష్ట్రానికి ప్రధాని మోదీ



కర్నూలులో 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్'
భారీ బహిరంగ సభలో ప్రసంగించనున్న ప్రధాని
13,429 కోట్లతో చేపట్టే 16 ప్రాజెక్టులకు శంకుస్థాపన
మంత్రుల పర్యవేక్షణలో పకడ్బందీ ఏర్పాట్లు
రేపు ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు శ్రీశైలానికి రాకపోకలు బంద్
శ్రీశైల జ్యోతిర్లింగం, శక్తిపీఠ క్షేత్రాల దర్శనం

2లో

## పోలవరం బనకచర్లను పరిశీలించొద్దు



సీడబ్ల్యూసీ, కృష్ణా గోదావరి బోర్డులు ప్రాజెక్టు ప్రతిపాదనను తిరస్కరించాయి
కేంద్ర జలశక్తి శాఖకు నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి లేఖ

2లో

# ప్రజానంద..పవనాలు!

## భూముల బదిలీకి ఫీజుల్లేవు
## కాకినాడ కలెక్టర్ షాన్‌మోహన్

కాకినాడ ఎస్‌ఈజెడ్ భూ ములను రైతుల పేరున బదిలీ ప్రక్రియకు రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్, స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు పూర్తిగా మినహాయింపు ఇచ్చిందని కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్‌మో హన్ మంగళవారం తెలిపారు. ఈ మినహా యింపు 1899 స్టాంపు చట్టం సెక్షన్9 (1) (ఏ), 1908 రిజిస్ట్రేషన్ చట్టం సెక్షన్ 78 ప్ర కారం అమలుచేస్తారని ప్రభుత్వం తెలిపింద న్నారు. ఈ మినహాయుంపు రైతుల భూమి బదిలీలకు మాత్రమే వర్తిస్తుంది.

**పవన్ ఫ్లెక్సీకి పాలాభిషేకం** సెజ్ భూములు తిరిగి రైతులకే ఉచి తంగా రిజిస్ట్రేషన్ చేయాలని అధికారిక ప్రకటన వెలువడంపై రైతులు ఆనం దం వ్యక్తం చేశారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం పవన్ ఫ్లెక్సీలకు ము మ్మిడివారిపాడు, రావివారిపోడు గ్రామాలతోపాటు పొన్నాడ శివారు మహాలక్ష్మి అమ్మవారి ఆలయం వద్ద సెజ్ రైతులు పాలాభిషేకాలు చేశారు. జనసేన పిఠాపురం ఇన్‌చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావు, డాక్టర్ జ్యోతుల శ్రీని వాస్, తెలగంశెట్టి శ్రీనివాసరావు, పిల్లా శివశంకర్, బాపన్నదొర పాల్గొన్నారు.

**దెబ్బతిన్న బోట్లకు రూ.72 లక్షల పరిహారం**
**గురువారం సభలో హామీ ఇచ్చి.. నెరవేర్చిన పవన్**

కాకినాడ జిల్లా కొత్తపల్లి మండలం ఉప్పాడ మినీహార్బర్ వద్ద దెబ్బతిన్న మత్స్యకారుల బోట్లకు ప్రభుత్వం రూ.72 లక్షల నష్టపరిహారం విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొం ది. నాలుగు రోజుల కిందట డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ మత్స్యకారుల సమస్యలు తెలుసుకునేందుకు కాకినాడ వచ్చారు. అక్కడ కలెక్టరేట్‌లో మత్స్యకార ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఉప్పాడ హార్బర్ డిజైన్ లోపం కారణంగా తమ బోట్లు దెబ్బతిన్న విషయాన్ని మత్స్యకారులు ఆయన ద ృష్టికి తీసు కెళ్లారు.

ఉప్పాడలో జరిగే సభకు వెళుతూ విహంగ వీక్షణం ద్వారా డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ హార్బర్ నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం బహిరంగ సభలో మాట్లాడారు. బోట్లు నష్టపోయిన మత్స్యకా రులకు న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం డిప్యూటీ సీఎం చొరవతో హార్బర్‌లో దెబ్బతిన్న బోట్లకు రూ.72 లక్షల నష్టపరిహారాన్ని ప్రభుత్వం విడుదల చేసింది. దీనికి సీఎం చంద్రబాబుకు డిప్యూటీ సీఎం పవన్ ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు. ఈమేరకు మత్స్యకారులు ఆనందం వ్యక్తంచేస్తున్నారు.

# లక్ష కోట్లతో విశాఖకు గూగుల్...

ప్రపంచ టెక్ దిగ్గజం గూగుల్ విశాఖలో రూ.1.33 లక్షల కోట్లతో ఏఐ హబ్ ఏర్పాటు చేయనుండడం తెలిసిందే. ఈ మేరకు గూగుల్ ప్రతినిధులతో ఏపీ ప్రభుత్వం నేడు ఢిల్లీలో హిస్టారికల్ డీల్ కుదుర్చుకుంది. ఈ ఒప్పందం అనంతరం, ఢిల్లీ నుంచి అమరావతికి చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు టీడీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర నేతలు మంగళవారం ఘన స్వాగతం పలికారు. రాష్ట్రానికి గూగుల్ ఏఐ డేటా సెంటర్ రానుండటంపై వారు హర్షం వ్యక్తం చేశారు. "థాంక్యూ సీఎం సార్, గూగుల్ కమ్స్ టు ఏపీ" అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నేతలతో ముచ్చటించిన చంద్రబాబు, ఈ భారీ పెట్టుబడి తనకు ఎంతో సంతృప్తినిచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ విజయం వెనుక ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ పోషించిన కీలక పాత్రను ముఖ్యమంత్రి ప్రత్యేకంగా ప్రశంసించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గూగుల్ సంస్థతో సంప్రదింపులు మొదలుపెట్టి, నిరంతరం ఫాలో అప్ చేయడం వల్లే ఈ లక్ష్యాన్ని సాధించగలిగామని తెలిపారు. రాష్ట్ర ప్రతిష‘, ‘ఏపీ బ్రాండ్’ పునరుద్ధరణతోనే 16 నెలల వ్యవధిలోనే ఇలాంటి భారీ పెట్టుబడులను ఆకర్షించగలిగామని చంద్రబాబు స్పష్టం చేశారు.

**చరిత్రను మార్చే పెట్టుబడి** విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు కేవలం ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే కాదని, దేశ ఐటీ రంగంలోనే ఒక పెద్ద మైలురాయిగా నిలిచిపోతుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. "గతంలో హైదరాబాద్ దశ, దిశను మైక్రోసాఫ్ట్ రాక ఎలా మార్చిందో, నేడు ఆంధ్రప్రదేశ్‌లో గూగుల్ డేటా సెంటర్ అదే పాత్ర పోషిస్తుంది. విశాఖను ఐటీ హబ్‌గా మార్చే మా ప్రయత్నాలలో ఇదొక అతిపెద్ద ముందడుగు" అని చంద్రబాబు అన్నారు.

**గతాన్ని గుర్తుచేసుకున్న సీఎం** ఈ సందర్భంగా తన గతానుభవాలను నేతలతో పంచుకున్నారు. "సుమారు 30 ఏళ్ల క్రితం నేను ఐటీ రంగాన్ని ప్రోత్సహించినప్పుడు సమాజంలో దానిపై ఇంత అవగాహన లేదు. భవిష్యత్తు అవకాశాలను ఊహించి ప్రణాళికలు అమలు చేస్తే ఎన్నో విమర్శలు ఎదుర్కోవాల్సి వచ్చింది. అప్పట్లో ముఖ్యమంత్రులు విదేశాలకు వెళ్లి పెట్టుబడులు ఆకర్షించిన సందరాలే లేవు. కానీ నేను దావోస్ వంటి అంతర్జాతీయ సదస్సులకు వెళ్లి, విదేశాల్లో పర్యటించి పరిశ్రమలను రాష్ట్రానికి తెచ్చేందుకు క ృషి చేశాను. ఆ ప్రయత్నాల ఫలితంగానే హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్ వంటి దిగ్గజ సంస్థలను తీసుకొచ్చి ఐటీకి బలమైన పునాది వేశాం" అని గుర్తు చేసుకున్నారు.

**సామాన్యుడికి ప్రయోజనాలు వివరించాలి**

గూగుల్ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటుతో విద్య, వైద్యం, వ్యవసాయం వంటి కీలక రంగాలలో విప్లవాత్మక మార్పులు వస్తాయని చంద్రబాబు వివరించారు. ఈ టెక్నాలజీ వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజల్లోకి, ముఖ్యంగా సామాన్యులకు అర్థమయ్యేలా వివరించాలని పార్టీ నేతలకు ఆయన సూచించారు. రాష్ట్రానికి వచ్చిన ఈ భారీ పెట్టుబడి ద్వారా కలిగే ప్రయోజనాలపై ప్రజలకు విస్త ృతంగా అవగాహన కల్పించాలని దిశానిర్దేశం చేశారు.

# మాగంటి సునీత కన్నీళ్లపై డైలాగ్ వార్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక యుద్ధంలో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత కన్నీరు.. మంటలు రేపుతోంది. బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో తన భర్త, దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌ను తలుచుకుని సునీత పెట్టుకున్న కన్నీళ్లు, దీనిపై మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు, అందుకు బీఆర్ఎస్ ముఖ్యనేతలు కేటీఆర్, సబితా ఇంద్రారెడ్డి, శ్రీనివాసగౌడ్ కౌంటర్లతో మంగళవారం ప్రచారం హీటెక్కింది. వాస్తవానికి జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో కాంగ్రెస్ ప్రభుత్వ అభివ ృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తూ.. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో జరిగిన అవినీతిని ఎత్తి చూపాలని సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల తన నివాసంలో జరిగిన సమావేశంలో పార్టీ నేతలకు సూచించారు. ఈ ఎన్నికలో బీఆర్ఎస్ సెంటిమెంట్‌నే నమ్ముకుని ఎన్నికలకు దిగుతోందని, ఈ నేపథ్యంలో మాగంటి గోపీనాథ్‌పై, ఆయన కుటుంబ సభ్యులపై విమర్శలకు పోవద్దని అన్నారు. అయితే సోమవారం రహమత్‌నగర్‌లో జరిగిన బీఆర్ఎస్ కార్యకర్తల విస్త ృత సమావేశంలో మాగంటి సునీత తన భర్తను గుర్తు చేసుకుంటూ కన్నీరు పెట్టుకున్న తీరు.. కాంగ్రెస్ నేతలను ఒక్కసారిగా ఉలిక్కిపడేట్లు చేసింది. దీంతో సునీతతో బీఆర్ఎస్ నాయకత్వం కన్నీళ్లు పెట్టిస్తోందంటూ మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, పొన్నం ప్రభాకర్ మంగళవారం ప్రచారంలో వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ నేతలు పదేళ్లపాటు రాష్ట్రాన్ని దోపిడీ చేశారని, మళ్లీ దోపిడీ చేయడానికి కన్నీళ్లను కూడా వదిలిపెట్టడంలేదని ఆరోపించారు. కన్నీళ్ల ద్వారా అధికారాన్ని మళ్లీ పొందే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.

**సునీత అంటే సానుభూతి ఉన్నా..** సునీత అంటే తమకు సానుభూతి ఉందని, కానీ.. అందరి ముందూ ఆమె మైక్ పట్టుకుని ఏడవడం విడ్డూరంగా ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. పదేళ్లలో ప్రజల సమస్యలను పరిష్కరించని బీఆర్ఎస్ వాళ్లు.. ఇవాళ మహిళను ఏడిపిస్తూ ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. గతంలో ఎమ్మెల్యే చనిపోతే ఉప ఎన్నికలో ఇతర పార్టీలు అభ్యర్థిని పెట్టేవి కావని, కానీ.. ఆ సంప్రదాయాన్ని తుంగలో తొక్కిందే బీఆర్ఎస్ పార్టీ అని తెలిపారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్‌రావు చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ ముఖ్య నాయకులు కేటీఆర్, సబితా ఇంద్రారెడ్డి, శ్రీనివాసగౌడ్ తీవ్రంగా తప్పుబట్టారు. మాగంటి సునీత భావోద్వేగంపై విమర్శలు చేసిన కాంగ్రెస్ నేతలు నీతిమాలిన మనుషులంటూ కేటీఆర్ మండిపడ్డారు. ఆమె ఆవేదనపై కూడా విమర్శలు చేస్తున్నవారు ఎంత సిగ్గులేనివారో సమాజం చూస్తోందన్నారు. కుటుంబ పెద్దను కోల్పోయిన సునీత భావోద్వేగానికి గురైతే.. దానిపై కూడా కాంగ్రెస్ నేతలు అవాకులు, చవాకులు పేలడం దారుణమన్నారు. ఒక మహిళగా, కుటుంబ పెద్దను కోల్పోయిన బాధ, ఆవేదన ఆమెకు ఉండదా? అని ప్రశ్నించారు. మాగంటి గోపీనాథ్ కుమార్తెపై కూడా అక్రమ ఎన్నికల కేసు పెట్టడం కాంగ్రెస్ పార్టీ నీతిలేని రాజకీయాలకు నిదర్శనమన్నారు.

**మహిళ దుఃఖంపై విమర్శలా?** ఒక మహిళ దుఃఖంపైనా విమర్శలు చేస్తున్న కాంగ్రెస్ మంత్రులను యావత్ మహిళా లోకం క్షమించదని సబితా ఇంద్రారెడ్డి అన్నారు. భర్తను కోల్పోయి తప్పనిసరి పరిస్థితుల్లో.. నమ్ముకున్న ప్రజల కోసం ప్రజా జీవితంలోకి వచ్చిన తమలాంటి వారిని ఆ వ్యాఖ్యలు ఎంతగానో బాధించాయన్నారు. రాష్ట్రంలో బాధ్యతాయుతమైన పదవిలో ఉండి సమాజానికి మంత్రులు ఇచ్చే సందేశం ఇదేనా? అని ప్రశ్నించారు. సునీతపై చేసిన వ్యాఖ్యలకు యావత్ మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలని ‘ఎక్స్’లో ఆమె డిమాండ్ చేశారు. కమ్మ సామాజికవర్గం మద్దతుతో మంత్రి అయిన తుమ్మల.. అదే సామాజికవర్గానికి చెందిన మహిళ దుఃఖంలో ఉంటే అవమానిస్తారా? అని మాజీ మంత్రి శ్రీనివాసగౌడ్ మండిపడ్డారు. సునీతను అవమానించిన మంత్రులు తుమ్మల, పొన్నం ప్రభాకర్ వెంటనే ఆమెకు క్షమాపణలు చెప్పాలన్నారు.

**ఇప్పుడు సెంటిమెంట్లు గుర్తొచ్చాయా?: మేడిపల్లి సత్యం**

సిటింగ్ ఎమ్మెల్యే చనిపోతే పోటీ పెట్టకుండా ఏకగ్రీవం చేసే సంప్రదాయానికి తూట్లు పొడిచిందే కేసీఆర్ అని కాంగ్రెస్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు లేని సెంటిమెంట్లు.. కేటీఆర్‌కు ఇప్పుడు గుర్తుకు వచ్చాయా? అని ప్రశ్నించారు. కేటీఆర్ డ్రామాలు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో చెల్లవని, ఆ నియోజకవర్గ ప్రజలు అభివ ృద్ధికే పట్టం కడతారని పేర్కొన్నారు. పీజేఆర్ చనిపోయాక జరిగిన ఖైరతాబాద్ ఉప ఎన్నికలో ఆయన కుమారుడు విష? పోటీ చేస్తే.. బీఆర్ఎస్ తరపున కేసీఆర్ అభ్యర్థిని పెట్టారని, ప్రస్తుతం కేటీఆర్ పక్కన తిరుగుతున్న విష?కు ఆ సోయి కూడా లేదని విమర్శించారు. నారాయణఖేడ్ ఎమ్మెల్యే కిష్టారెడ్డి, పాలేరు ఎమ్మెల్యే రాంరెడ్డి వెంకట్‌రెడ్డి చనిపోయినప్పుడు జరిగిన ఉప ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ అభ్యర్థులను పోటీకి పెట్టిందని గుర్తు చేశారు.

# రాష్ట్రం హక్కులను లాక్కుంటారా?

రాష్ట్ర ప్రభుత్వ అధికారాలను లాక్కుంటారా అంటూ ఈడీపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. తమిళనాడు మద్యం కుంభకోణం కేసును దర్యాప్తు చేస్తున్న ఈడీని భారత అత్యున్నత న్యాయస్థానం మందలించింది. రాష్ట్ర ప్రభుత్వ అధికారాలను ఈడీ లాక్కుంటుందా? అలా చేయడం సమాఖ్య వ్యవస్థకు విరుద్ధం కాదా అని ప్రశ్నించింది. మద్యం రిటైలర్ టాస్మాక్‌లో అవకతవకలపై తమిళనాడు పోలీసులు, అవినీతి నిరోధక శాఖ కేసులు నమోదు చేసి విచారణ జరుపుతున్నాయి. అయితే ఆయా కేసుల ఆధారంగా ఈడీ కూడా మనీలాండరింగ్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తును ప్రారంభించింది. ఈ క్రమంలో ఆయా ప్రాంతాల్లో సోదాలు నిర్వహించింది. తనిఖీలలో ఆధారాలు లభించినట్లు ఈడీ ప్రకటించింది. ఈ అంశం సుప్రీంకోర్టుకు చేరింది. రాష్ట్ర ప్రభుత్వం దర్యాప్తు చేస్తుండగా ఎందుకు జోక్యం చేసుకుంటున్నారని సీజేఐ బీఆర్ గవాయ్ నేత ృత్వంలోని ధర్మాసనం ఈడీని ప్రశ్నించింది. రాష్ట్ర పోలీసుల హక్కులను ఉల్లంఘించడమేంటి? మీకు అనుమానం వచ్చినప్పుడల్లా మీరే వెళ్లి దర్యాప్తు చేస్తారా? అని ప్రశ్నించింది. అలాంటప్పుడు సమాఖ్య వ్యవస్థకు అర్థం ఎక్కడ అని వ్యాఖ్యానించింది. ఈ కేసులో తమిళనాడు ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబాల్, ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. ఈ కేసులో పోలీసులు కేసు నమోదు చేసినట్లు కోర్టుకు తెలిపారు. ఈడీ టాస్మాక్ కార్యాలయంలో సోదాలు చేసి ఉద్యోగుల మొబైల్ ఫోన్లు, కంప్యూటర్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మహిళా ఉద్యోగులను గంటల తరబడి నిర్బంధించారని కోర్టుకు తెలియజేశారు. ఈడీ ఏదైనా ఇతర నేరానికి సంబంధించిన ఆధారాలను గుర్తిస్తే ఆ సమాచారాన్ని సంబంధిత ఏజెన్సీతో పంచుకోవాలని చట్టం చెబుతోందని వాదనలు వినిపించారు. ఈడీ తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు వాదనలు వినిపిస్తూ, తమిళనాడు పోలీసులు 47 కేసులు నమోదు చేశారని, ఇంకా అవినీతి కొనసాగుతూనే ఉందని పేర్కొన్నారు. సోదాల్లో పెద్ద మొత్తంలో అక్రమ నగదు, నకిలీ పత్రాలు, ఒప్పంద అక్రమాలకు సంబంధించిన ఆధారాలను గుర్తించినట్లు కోర్టుకు తెలిపారు.

# వైద్య కళాశాలల నిర్మాణానికి రూ.500 కోట్లు!



కాగా, వైద్య ఆరోగ్యశాఖలో కేంద్రం నుంచి వచ్చే నిధులపై ప్రత్యేకంగా ద ృష్టి సారించాలని సీఎం రేవంత్ అధికారులను ఆదేశించారు. అందుకు సంబంధించిన సమగ్ర కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ముఖ్యంగా పీఎం అభిమ్, జాతీయ ఆరోగ్య మిషన్, 15వ ఆర్థిక సంఘం ద్వారా రాష్ట్రానికి అందాల్సిన నిధులను వెంటనే రాబట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. కేంద్రం ఇచ్చే 60్జ నిధులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున 40్జ నిధులను జమ చేస్తే, వెంటనే వస్తాయని అధికారులు సీఎం ద ృష్టికి తీసుకొచ్చినట్లు సమాచారం. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న వైద్య కళాశాలు, నర్సింగ్, టిమ్స్ ఆస్పత్రులు, నిమ్స్ ఆస్పత్రి విస్తరణ, వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్ప త్రి నిర్మాణ పురోగతిపై సీఎం ఆరా తీసినట్లు తెలిసింది. ఈ ప్రాజెక్టులకు ఇప్పటివరకు ఎంత ఖర్చు పెట్టారు? ఇంకెంత వెచ్చించాలి? అనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నట్లు సమాచారం. వైద్య, నర్సింగ్ కళాశాలలు, ఆస్పత్రుల నిర్మాణం నిలిచిపోకూడదని సీఎం ఆదేశించినట్లు తెలిసింది.

**సీఎంతో రేవంత్‌తో మీనాక్షి భేటీ** రాష్ట్ర కాంగ్రెస్ వ్యహారాల ఇన్‌చార్జి మీనాక్షీ నటరాజన్ మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డితో భేటీ అయ్యారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ(డీసీసీ)ల నియామక ప్రక్రియ, జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, ప్రచారం తదితర అంశాలపై ఇరువురూ చర్చించారు. కాగా, సీఎం రేవంత్ బుధవారం హనుమకొండ వెళ్లనున్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తల్లి స్మారక కార్యక్రమంలో పాల్గొని, నివాళులు అర్పించనున్నారని ముఖ్యమంత్రి కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది.

# త్వరలోనే ట్రంప్, కిమ్ భేటీ...!

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ మధ్య మరోసారి కీలక సమావేశం జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నెలాఖరులో జరగనున్న ఆసియా-పసిఫిక్ ఆర్థిక సహకార (ఏపీఈసీ) సదస్సు సందర్భంగా ఈ భేటీ జరగవచ్చని దక్షిణ కొరియా కీలక ప్రకటన చేసింది. ఇరు దేశాల సరిహద్దులోని పాన్‌మున్‌జోమ్ గ్రామం ఈ చారిత్రక సమావేశానికి వేదిక కావచ్చని అంచనా వేసింది. మంగళవారం పార్లమెంటులో జరిగిన ఆడిట్ సెషన్‌లో ఈ అంశంపై అధికార డెమోక్రటిక్ పార్టీ ఎంపీ యూన్ హు-దుక్ అడిగిన ప్రశ్నకు దక్షిణ కొరియా ఏకీకరణ మంత్రి చుంగ్ డాంగ్-యంగ్ సమాధానమిచ్చారు. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం ఇరు దేశాల నేతలు చర్చలకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోందని ఆయన పేర్కొన్నారు. ట్రంప్‌తో తనకు ‘మంచి జ్ఞాపకాలు’ ఉన్నాయంటూ ఇటీవల కిమ్ చేసిన వ్యాఖ్యలను ఆయన గుర్తుచేశారు. దీనిబట్టి షరతులతో కూడిన చర్చలకు కిమ్ సుముఖంగా ఉన్నట్లు అర్థమవుతోందని వివరించారు. ఉత్తర కొరియాపై ఉన్న అణ్వస్త్ర నిర్మూలన డిమాండ్‌ను అమెరికా పక్కన పెడితే చర్చలకు సిద్ధమని గత నెలలో కిమ్ ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, దక్షిణ కొరియాతో అమెరికా నిర్వహిస్తున్న సైనిక విన్యాసాలపై చర్చించేందుకు ట్రంప్ సుముఖత వ్యక్తం చేస్తే ఈ సమావేశం జరిగే ఆస్కారం ఉందని మంత్రి చుంగ్ అభిప్రాయపడ్డారు. "ఇక నిర?యం తీసుకోవాల్సింది ట్రంప్ మాత్రమే" అని ఆయన స్పష్టం చేశారు. ఈ నెలాఖరులో దక్షిణ కొరియాలోని గ్యాంగ్‌జూ నగరంలో ఏపీఈసీ సదస్సు జరగనుంది. ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు ట్రంప్ దక్షిణ కొరియా రానున్నారు. ఈ నేపథ్యంలో ప్రపంచ నేతల పర్యటన ద ృష్ట్యా ప్రెసిడెన్షియల్ సెక్యూరిటీ సర్వీస్ (పీఎస్ఎస్) ఇప్పటికే భద్రతా ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించింది. జాతీయ గూఢచార సంస్థ, పోలీసు, సైనిక విభాగాలతో కలిసి సమగ్ర భద్రతా చర్యలపై చర్చించినట్లు పీఎస్ఎస్ చీఫ్ హ్వాంగ్ ఇన్-క్వోన్ తెలిపారు.

# ప్రజల ప్రాణాలతో జగన్ చెలగాటం

ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు కుట్ర చేసి, ఆ కుట్రలో వైసీపీ నేతలే చిక్కుకున్నారని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఎక్సైజ్ కమిషనర్ సీహెచ్ శ్రీధర్‌తో కలిసి విజయవాడలో ఓ మద్యం షాపును మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారా కొన్ని మద్యం బాటిళ్లను స్కాన్ చేసి, వాటి వివరాలు పరిశీలించారు. తాము కొనుగోలు చేసింది అసలైనదో, కల్తీనో ఈ యాప్ ద్వారా ఎలా తెలుసుకోవచ్చో కొనుగోలుదారులకు వివరించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ వైసీపీ హయాంలో కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలు తీసారన్నారు. కూటమి అధికారంలోకి రాగానే పారదర్శకమైన మద్యం పాలసీని తీసుకొచ్చిందని చెప్పారు. కూటమి ప్రభుత్వానికి వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక వైసీపీ నేతలు కుట్రలకు తెరలేపారన్నారు. మద్యం కల్తీలో భాగస్వామిగా ఉన్న జనార్దనరావు బయటపెట్టిన వీడియోలో కుట్రకోణం స్పష్టంగా బయటపడిందని తెలిపారు. నెల్లూరులో డీహైడ్రేషన్ కారణంగా, మతిస్థిమితం లేక రోడ్డు పక్కన చనిపోయినవారినీ కల్తీ మద్యం కేసుకు ముడిపెట్టారన్నారు. తాజాగా తిరుపతిలో ఒక వ్యక్తి కళ్లు తిరిగి పడిపోతే చనిపోయాడన్నారని, గుడివాడలో బీరు కొన్న వ్యక్తి గంట తర్వాత వచ్చి గ్యాస్ లేదంటూ హడావిడి చేశారని తెలిపారు. ములకలచెరువులో కల్తీ ఘటన వెలుగులోకి రాగానే ప్రభుత్వం అప్రమత్తమైందని, రాష్ట్రవ్యాప్తంగా తనిఖీలు నిర్వహించామని చెప్పారు. కల్తీ మద్యం కేసుతో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరినీ విచారిస్తామని, తప్పు చేసినవారు ఎక్కడ దాక్కున్నా వదిలే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ లైసెన్సు కలిగిన మద్యం షాపులో మాత్రమే కొనాలని సూచించారు. ఎక్కడైనా అనుమానం కలిగితే తక్షణమే ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంలగా ఉన్న ఎక్సైజ్ అధికారులు, సిబ్బందితో మంత్రి వీడియో కానారేన్స్ నిర్వహించారు. ప్రతి మద్యం షాపులో ఎక్సైజ్ సురక్ష యాప్‌పై అవగాహన కల్పించి, ఎక్కువ మందితో డౌన్‌లోడ్ చేయించాలని ఆదేశించారు. బెల్ట్ షాపుల విషయంలో కఠినంగా వ్యవహరించాలని చెప్పారు.

# రేపు రాష్ట్రానికి ప్రధాని మోదీ

ప్రధాని మోదీ గురువారం కర్నూలు, నంద్యాల జిల్లాల్లో పర్యటించనున్నారు. ఢిల్లీ నుంచి ఓర్వకల్లు విమానాశయం చేరుకొని అక్కడి నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో శ్రీశైలం చేరుకుంటారు. జ్యోతిర్లింగం, శక్తిపీఠం క్షేత్రాలను దర్శించుకుంటారు. మల్లికార్జునస్వామి, భ్రమరాంబిక దేవికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శిస్తారు. శ్రీశైలంలోని ఘంటా మఠంలో పురావస్తు శాఖ ప్రదర్శించిన 21 సెట్ల తామ్ర శాసనాలను, 53 రాగి రేకులను, నాణేలను తిలకిస్తారు. ఆ తర్వాత ప్రత్యేక హెలికాప్టర్‌లో కర్నూలు నగర శివారున ఓర్వకల్లు మండలం నన్నూరు టోల్ ప్లాజా దగ్గర రాగమయూరి గ్రీన్‌హిల్స్‌కు చేరుకుంటారు. అక్కడ ‘సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్’ భారీ బహిరంగ సభలో మోదీ పాల్గొంటారు. రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖలు రూ.13,429 కోట్లతో నిర్మించనున్న 16 ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన చేయనున్నారు. దేశంలోనే జీఎస్టీ-2.0పై అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న తొలి సభ ఇది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ సహా కేంద్ర, రాష్ట్ర మంత్రులు, కూటమి పార్టీల ప్రముఖ నాయకులు హాజరుకానున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రధాని సభను ప్రతిష‘త్మకంగా తీసుకుంది. ఈ సభకు 3 లక్షల మందికి పైగా హాజరయ్యేలా పక్కా ప్రణాళికతో, భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.

**అందరూ కర్నూలులోనే...** రాష్ట్రంలో మంత్రివర్గం మొత్తం కర్నూలులో మకాం వేసింది. దాదాపు వంద మంది ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, రాయలసీమ జిల్లాలు సహా ప్రకాశం, గుంటూరు జిల్లాలకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, టీడీపీ ముఖ్య నేతలు తమకు కేటాయించిన బాధ్యతల్లో నిమగ్నమయ్యారు. మంగళవారం మంత్రులు నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్, బీసీ జనార్దన్‌రెడ్డి, టీజీ భరత్, ఎన్ఎండీ ఫరూక్, నారాయణ, అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవికుమార్, సత్యకుమార్, అనగాని సత్యప్రసాద్, వంగలపుడి అనిత, రాంప్రసాద్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, మాజీ ఎంపీ టీజీ వెంకటేశ్ తదితరులు ఏర్పాట్లను పరిశీలించారు. ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల్లో 14 అసెంబ్లీ నియోజకవర్గాల్లో జనసమీకరణ కోసం ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిలు, ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశమై నియోజకవర్గం నుంచి సభా ప్రాంగణానికి జనాలను ఎలా చేర్చాలి, ఆహారం, తాగునీరు సరఫరా వంటి ఏర్పాట్లపై సమీక్షించారు. కాగా, ఏర్పాట్లపై కూటమి నేతలకు పవన్ కల్యాణ్, లోకేశ్ కానారేన్స్ కాల్ ద్వారా సూచనలు చేశారు. అలాగే పీఎం ప్రోగ్రామ్ స్పెషల్ ఆఫీసర్ వీరపాండియన్, కర్నూలు కలెక్టర్ ఎ.సిరి, ఎస్పీ విక్రాంత్ పాటిల్ పర్యవేక్షణలో పనులు చురుగ్గా సాగుతున్నాయి.

**సమష్టిగా ప్రధాని సభను జయప్రదం చేద్దాం** ప్రధాని మోదీ పర్యటనను జయప్రదం చేయాలని మంత్రులు, టీడీపీ, బీజేపీ రాష్ట్ర నాయకులు విజ్ఞప్తి చేశారు. కర్నూలులోని ప్రభుత్వ అతి?థి గ ృహంలో భారీ జన సమీకరణపై కర్నూలు, నంద్యాల జిల్లాల కూటమి పార్టీల ముఖ్య నాయకులతో మంత్రులు సమావేశం నిర్వహించారు. సభా ప్రాంగణంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా టీడీపీ, బీజేపీ, జనసేన కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని సూచించారు. సభకు 4 లక్షల మంది హాజరయ్యే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. సీసీ కెమెరాలు, కమాండ్ కంట్రోల్ రూం ద్వారా వాహనాల రద్దీని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఇబ్బంది లేకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ప్రధాని పర్యటన విజయవంతం చేసేందుకు సీమ ప్రజలు ఎంతో ఉత్సాహంతో ఉన్నారన్నారు.

# పోలవరం బనకచర్ల'ను పరిశీలించొద్దు

పోలవరం-బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టు ప్రాథమిక సాధ్యాసాధ్యాల నివేదిక (పీఎఫ్ఆర్)ను పరిశీలించవద్దని కేంద్రాన్ని తెలంగాణ కోరింది. ఈ మేరకు కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి కాంతారావుకు రాష్ట్ర నీటిపారుదలశాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా సోమవారం లేఖ రాశారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టానికి, గోదావరి ట్రైబ్యునల్ తీర్పునకు విరుద్ధంగా పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు చేపడుతున్నారని అందులో పేర్కొన్నారు. ఇప్పటికే ఈ ప్రాజెక్టును పోలవరం ప్రాజెక్టు అథారిటీ(పీపీఏ), కేంద్ర జలవనరుల సంఘం(సీడబ్ల్యూసీ), గోదావరి, క ృష్ణా? బోర్డులతో పాటు ప్రభావిత రాష్ట్రాలు తిరస్కరించాయని వివరించారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014లోని సెక్షన్-90 (2) ప్రకారం పోలవరం జాతీయ ప్రాజెక్టు అయినందున.. దీని నిర్మాణం, నిర్వహణ, నీటి వినియోగం అన్నీ కేంద్ర పరిధిలోకి వస్తాయని, ఏపీ ఎటువంటి నిర్మాణాలు చేపట్టకూడదని గుర్తు చేశారు. అయినా ఏపీ నిబంధనలు ఉల్లంఘిస్తూ పోలవరం-బనకచర్ల అనుసం?ధాన ప్రాజెక్టును చేపట్టిందని, డీపీఆర్ కోసం నోటిఫికేషన్ జారీ చేసిందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు దిశగా ఏపీ ముందుకెళ్లకుండా కట్టడి చేయాల్సింది కేంద్రమేనని స్పష్టం చేశారు. కాగా, గోదావరి ట్రైబ్యునల్ తీర్పు, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం నిబంధనలను ఉల్లంఘిస్తూ ఏపీ ప్రభుత్వం పోలవరం-బనకచర్ల అనుసంధానం చేపడుతోందని.. అందువల్ల గోదావరి నదిని పంచుకునే రాష్ట్రాలతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేయాలని పోలవరం ప్రాజెక్టు అథారిటీ(పీపీఏ)ని తెలంగాణ కోరింది. ఈ మేరకు తెలంగాణ ఈఎన్‌సీ మహ్మద్ అంజద్ హుస్సేన్ లేఖ రాశారు.

# ప్రధాని పర్యటనకు సుమారు 1800 మందితో

# ప్రతిష్ట బందోబస్తు ఏర్పాట్లు



**శ్రీశైల క్షేత్రం చుట్టూ పోలీసుల డేగ కన్నుతో నిఘా...**

**ప్రధాని పర్యటించే ప్రాంతాలలో భద్రత మరింత కట్టుదిట్టం చేయాలని ఆదేశాలు జారీ....**

**అడిషనల్ ఎస్పీ స్థాయి నుండి ఎస్సై స్థాయి వరకు బందోబస్తు నిమిత్తం విచ్చేసిన పోలీస్ అధికారులు, లైజనింగ్ ఆఫీసర్స్ తో సమీక్ష సమావేశం నిర్వహణ....**

**నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షెరాన్ గారు....**

శ్రీశైలం ప్రతినిధి సెప్టెంబర్ 14 (నంది పత్రిక) ఈనెల 16వ తేదీన భారతదేశ ప్రధాని శ్రీ నరేంద్రమోదీ గారు నంద్యాల జిల్లా శ్రీశైలం నందు పర్యటించి శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకోనున్న సందర్భంగా నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షెరాన్ %ఖూా% గారు సుమారు 1800 మంది పోలీస్ అధికారులు మరియు సిబ్బందితో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రధానమంత్రి హెలిపాడ్ కు చేరుకున్నప్పటి నుండి దర్శనం అనంతరం తిరిగి వెళ్లే వరకు ఆయన పర్యటించు ప్రాంతాలలో విస్తృత తనిఖీలు నిర్వహించి ముఖ్యమైన ప్రాంతాలలో మరియు కూడళ్లలో సాయిధ బలగాలతో పికెట్లను ఏర్పాటు చేసి భద్రత కట్టుదిట్టం చేయడం జరిగింది.బందోబస్తుకు వచ్చిన సిబ్బందిని 10 సెక్టార్లుగా విభజించి ప్రతి సెక్టార్కు ఒక ఉన్నతాధికారిని ఇన్చార్జిగా నియమించడం జరిగింది. జియో గ్రాఫికల్ మ్యాప్ ద్వారా ప్రధాని పర్యటించే ప్రాంతాలలో తీసుకోవలసిన భద్రత చర్యలను క్షుణ?ంగా సిబ్బందికి జిల్లా ఎస్పీ గారు వివరించారు.ప్రధాని మంత్రి గారికి భద్రతాపరంగా అత్యంత భద్రత ఉంటుందన్నారు. రోడ్డు మార్గాలలో, ముఖ్యమైన కూడళ్లలో ,గుడి పరిసర ప్రాంతాలలో రూఫ్ టాప్ సిబ్బందిని నియమించి వారికి బైనాక్యులర్ తో నిరంతరం పరిశీలించాలని ఆదేశించడం జరిగింది.శ్రీశైలానికి వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ?ంగా తనిఖీచేయాలని ఇది 24/7 కొనసాగించాలన్నారు.కమాండ్ కంట్రోల్లో ఉన్న సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ కెమెరాలను పరిశీలించాలని ఏదైనా అనుమానాస్పదంగా ఉంటే వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలన్నారు. హెలిపాడ్, గుడి, శివాజీ సూర్తి కేంద్రం ప్రాంతాలలో ప్రవేశ నిష్క్రమణ మార్గాలలో యాక్సెస్ కంట్రోల్ ఏర్పాటు చేసి క్షుణ?ంగా తనిఖీలు నిర్వహించాలన్నారు. శివాజీ సూర్తి కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా క్రౌడ్ కంట్రోల్ కొరకు రూఫ్ టాప్, క్యూఆర్టి, స్పెషల్ పార్టీలను



నియమించుకోవాలని ఆదేశించారు.ప్రధాని పర్యటనకు వచ్చిన సుమారు 1800 మంది పోలీస్ అధికారులు సిబ్బందికి ప్రత్యేకమైన డ్యూటీ పాసులను ఆత్రేయ డిజిటల్స్ వారి సహకారంతో ఏర్పాట్లు చేయడం జరిగింది. డ్యూటీలో ఉన్న పోలీసు అధికారులు సిబ్బంది ప్రతి ఒక్కరూ ఐడి కార్డులు ధరించాలన్నారు. రెవిన్యూ అధికారులు ఇచ్చిన ఆసులను క్షుణ?ంగా తప్పనిసరిగా పరిశీలించాలన్నారు.



## ప్రధాని పర్యటన సందర్భంగా శ్రీశైలం నందు భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన ఆంధ్రప్రదేశ్ డిజిపి గారు....



శ్రీశైలం ప్రతినిధి అక్టోబర్14 (నంది పత్రిక) అక్టోబర్ 16 న భారతదేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు ప్రముఖ పుణ్యక్షేత్రం జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీశైలం నందు పర్యటించి శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకోనున్న సందర్భంగా ఆంధ్రప్రదేశ్ డిజిపి శ్రీ హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్ గారు భద్రత ఏర్పాట్లు పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా డిజిపి గారు ప్రధాని పర్యటించే ప్రదేశాలలో హెలిపాడ్,రోడ్డు మార్గం, భ్రమరాంబ గెస్ట్ హౌస్, శివాజీ సూర్తి కేంద్రం ,గుడి పరిసర ప్రదేశాలు, సేఫ్ హౌస్ మొదలగు ప్రాంతాలలో పర్యటించి భద్రత ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా తీసుకోవలసిన చర్యలపై సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిజిపి గారితో పాటు కర్నూలు రేంజి డిఐజి శ్రీ కోయ ప్రవీణ్ %ఖూా% గారు,ఈగల్ టీం ఐజీ శ్రీ ఆకే. రవికృష్ణ గారు, నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షెరాన్ %ఖూా% గారు, శ్రీ అదిరాజ్ సింగ్ రాణా గారు, ఆత్మకూరు డిఎస్పి రామాంజి నాయక్ గారు పాల్గొన్నారు.



# క్వాలిటీ, క్వాంటిటీ తో ప్రజలకు ఇంధన సేవలు..!



**జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులు రెడ్డితో కలిసి రెవెన్యూ సంక్షేమ ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభం**

ప్రొద్దుటూరు చీఫ్ బ్యూరో, అక్టోబర్ 14 :నంది పత్రిక క్వాలిటీ, క్వాంటిటీలో ఎక్కడా రాజీ లేకుండా ప్రజలకు పారదర్శకంగా మెరుగైన సేవలు అందించే లక్ష్యంతో రెవెన్యూ శాఖ నిర్వహణలో పెట్రోల్ స్టేషన్ ఏర్పాటు చేయడం హర్షణీయం అని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు.మంగళవారం ప్రొద్దుటూరు పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయ సమీపంలో ప్రధాన రహదారిలో నూతనంగా ఏర్పాటు చేసిన రెవెన్యూ సంక్షేమ ఫిల్లింగ్ స్టేషన్ ను జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులు రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇంధన సేవా రంగంలో ప్రజలకు మెరుగైన.సేవలు అందించే లక్ష్యంతో రెవెన్యూ సంక్షేమ ఫిల్లింగ్ స్టేషన్ ను భారత్ పెట్రోలియం సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాయలసీమలో ఇది మూడవ రెవెన్యూ పెట్రోల్ బంక్ అని, అలాగే జిల్లాలో కూడా మూడు పెట్రోల్ బంక్ లు నిర్వహణలో ఉన్నాయన్నారు. భవిష్యత్తులో ప్రొద్దుటూరు పట్టణంలో సీఎన్జీ ఫిల్లింగ్ స్టేషన్ కూడా క్ స్థాపించడానికి చర్యలు చేపడుతామన్నారు. ఆర్థికంగా అత్యంత వేగవంతంగా జిఎస్టీ ఆదాయంలో ప్రొద్దుటూరు పట్టణంలో 20% భాగస్వామ్యాన్ని కలిగివుందన్నారు. ప్రొద్దుటూరు పట్టణంలో వినియోగదారులు అధికంగా ఉన్నారని.. రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నడిచే ఈ ఫిల్లింగ్ స్టేషన్ కు మంచి ఆదరణ లభిస్తుందన్నారు. భవిష్యత్తులో పొగలేని సిఎన్జీ ఇంధనాన్ని ప్రాచుర్యంలోకి తీసుకు వచేందుకు చర్యలు చేపడతామన్నారు. రైతులు పండించే పంట ఉత్పత్తుల ద్వారా ఉత్పత్తయ్యే ఇథనాల్ ను కాలుష్య రహిత ఇందనంగా వినియోగదారులకు అందివ్వడం జరుగుతోందన్నారు.ఎమ్మెల్యే



వరదరాజులు రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ సంస్థల నిర్వహణలో సేవలందించే పెట్రోల్ బ్యాంకుల్లో స్వఛమైన, నాణ్యమైన, కొలత పరంగా కూడా కచ్చితమైన పరిమాణంలో సరఫరా చేయడం జరుగుతుందన్నారు. రెవెన్యూ పెట్రోల్ బంక్ సర్వీసు లాభదాయకంగా జరిగేలా ప్రొద్దుటూరు ప్రజలు సహకరించాలని కోరారు.అనంతరం ఫిల్లింగ్ స్టేషన్ ఆవరణలో "హరిత ప్రొద్దుటూరు" లో భాగంగా జిల్లా కలెక్టర్ మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొనిరెడ్డి శివచంద్రా రెడ్డి, భారత్ పెట్రోలియం లిమిటెడ్ టెర్రిటరీ మేనేజర్ (నెల్లూరు) వేణుగోపాల్, తహశీల్దార్ గంగయ్య, రెవెన్యూ అధికారులు, భారత్ పెట్రోలియం సంస్థ ప్రతినిధులు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఎంఎల్ఎ కోట్లను కలిసిన టిడిపి పట్టణ కన్వీనర్ బుగ్గన ప్రసన్న లక్ష్మి.



బేతంచెర్ల అక్టోబర్ 14 ( నందిపత్రిక ). తెలుగుదేశం పార్టీ నూతన బేతంచర్ల పట్టణ కన్వీనర్గా నియమితులైన బుగ్గన ప్రసన్న లక్ష్మి మంగళవారం నాడు డోన్ ఎమ్మెల్యే కోట్ల నివాసంలో, మర్యాద పూర్వకంగా డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డిని మరియు డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మను కలిసి తమ నియామకంపై కృతజ్ఞతలు తెలిపారు.బేతంచెర్ల కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ షెడ్యూల్డ్ కులాల ఉచిత విద్యా పథకం శ్రేష'కు స్థానికత వర్తించే అంశానికి త్వరలో పరిస్కారం చూపుతామని హామీ

**ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు వై సత్య కుమార్ యాదవ్**



కర్నూలు నంది పత్రిక..... ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు వై సత్య కుమార్ యాదవ్ ని కలిసి శ్రేష్ట విద్యార్థులకు జీ.ఓ. ఎమ్మెస్.నం:20 నుండి మినహాయించి, స్థానికతని వర్తింప చేయాలనీ ఇతర రాష్ట్రాల్లో చదివిన శ్రేష' విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు. ఎస్సి విద్యార్థులు శ్రేష' ఉచిత విద్యా పథకం ద్వారా ఇతర రాష్ట్రాల్లో చదవటం మూలంగా స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ రాక ఇంజనీరింగ్, వైద్య విద్య లాంటి ఉన్నత చదువులకు దూరం అవుతున్నారని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్య కార్యదర్శితో మాట్లాడి సమస్య పరిష్కరించమని పేరెంట్స్ అసోసియేషన్, అరుంధతి ఫౌండేషన్ సభ్యులు మంత్రిని కోరారు. మంత్రి సత్యకుమార్ స్పందిస్తూ ఈ విషయం నా దృష్టికి వచ్చిందని రాష్ట్రపతి ఉత్తర్వులునందున జీ.ఓ.ని సవరణ చేయాల్సిన అవసరం ఉన్నదని త్వరలో పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. మంత్రిగారిని కలిసిన వారిలో పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింహ రాజు, అరుంధతి ఫౌండేషన్ సభ్యులు ప్రసాద్,ప్రకాష్,రాముడు, విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు.

# పాలకొల్లు క్షీరా రామలింగేశ్వర స్వామి దేవస్థానం కార్తీక శోభతో వెల్లి విరియాలి...



**భక్తులకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయడంతో పాటు, పరిశుభ్రతలో మేటిగా నిలపాలి..**

**దేవాలయం లోపల, వెలుపల పూర్తిగా ప్లాస్టిక్ నిషేధాన్ని కచ్చితంగా పాటించాలి .. పూజ సామాగ్రిని ఆలయంలోనికి తీసుకెళ్లడానికి చిన్న మేదర బుట్టలను వినియోగించాలి...**

**కార్తీక మాసంలో అలంకరణలు పండుగ శోభ ఉట్టిపడేలా ఉండాలి...**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

పాలకొల్లు చీఫ్ బ్యూరో అక్టోబర్ 14 నంది పత్రిక అక్టోబర్ 22న ప్రారంభం కానున్న కార్తీకమాసాన్ని పురస్కరించుకొని మంగళవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాలకొల్లు శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం అధికారులు, ధర్మకర్తల మండలి చైర్మన్, సభ్యులతో సమావేశాన్ని నిర్వహించి ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పంచారామాలలో ప్రసిద్ధిగాంచిన క్షీరా రామలింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాసం సందర్భంగా భక్తులకు ఏ విధమైన లోటుపాట్లకు తావులేని విధంగా ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఎక్కడ అపరిశుభ్రత అనే మాట లేకుండా పరిశుభ్రమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయడంతో పాటు, స్వఛమైన తాగునీరుని అందించాలన్నారు. భక్తుల సౌకర్యార్థం చలువ పందిర్లు, షామియానాలు ఏర్పాటుతోపాటు, ఆలయమునకు, రాజగోపురమునకు ప్రత్యేక విద్యుత్ అలంకరణ, పువ్వుల అలంకరణలు ప్రత్యేక శ్రద్ధతో చేయాలని సూచించారు. విఐపి లకు ప్రత్యేక దర్శనం కొరకు ఒక సమయాన్ని కేటాయించి భక్తులకు ఇబ్బంది కలగన విధంగా ఆ సమయంలో మాత్రమే దర్శనాన్ని కల్పించేలా చూడాలన్నారు. భక్తులకు ప్రసాదాలు, నిత్య అన్నదానం కార్యక్రమాలను సాధారణ రోజుల కంటే ఘనంగా నిర్వహించాలని సూచించారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకుని తెల్లవారుజాము 3.00 గంటల నుండి రాత్రి 10.00 గంటల వరకు దేవాలయం తెరిచి ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. క్యూలైన్లను పక్కాగా ఏర్పాటు చేయడంతో పాటు, చిన్నపిల్లలకు పాలును కూడా ఏర్పాటు చేయాలన్నారు. కార్తీక మాసంలో అవసరమైతే అదనపు పారిశుద్ధ్య సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. భక్తులకు, ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా తోపుడు బండ్లు, కొబ్బరికాయ కొట్లు నియంత్రించాలని మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు. చివరిగా భక్తులు తెలియజేసిన పలు సూచనలు, సలహాలపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ నా దృష్టికి తీసుకువచ్చిన ప్రతి విషయాన్ని పరిశీలించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.తొలుత జిల్లా కలెక్టర్ కు ఆలయ ఈవో,





ధర్మకర్తల మండలి చైర్మన్ స్వాగతం పలకగా, వేద పండితులు పూర?కుంభంతో, మంగళ వాయిద్యాల మధ్య అంతరాలయానికి తోడుకుని వెళ్లారు. ప్రధాన అర్చకులు కిష్టప్ప, అనిల్ జిల్లా కలెక్టర్ పేరిట ప్రత్యేక పూజలను నిర్వహించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆశీర్వాచన మండపం నందు వేద పండితులు వేదమంత్రాలతో ఆశీర్వచనాలు పలికి తీర్థ ప్రసాదాలను అందజేయగా, ఆలయ ఈవో ముచ్చర్ల శ్రీనివాసరావు అయ్యవారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ సమావేశంలో నరసాపురం ఆర్టీవో దాసిరాజు, జిల్లా దేవాదాయ శాఖ అధికారి వి.హరి సూర్య ప్రకాష్, దేవస్థానం ఈవో ముచ్చర్ల శ్రీనివాసరావు, ధర్మకర్తల మండలి చైర్మన్ మీసాల రామచంద్రరావు, మున్సిపల్ కమిషనర్ విజయ సారథి, దేవాలయాల తనిఖీ అధికారి వి.వెంకటేశ్వరరావు, తహసీల్దార్ వై.దుర్గా కిషోర్, ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఏపీ రాష్ట్ర డిజిపి ని మర్యాద పూర్వకంగా కలిసిన కర్నూల్ జిల్లా ఎస్పీ.

కర్నూలు నంది పత్రిక....... అక్టోబర్ 16 తేదీన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కర్నూల్ పర్యటన నేపథ్యంలో భద్రతా ఏర్పాట్ల పై మంగళవారం రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్ కర్నూల్ నగరంలోని బి.క్యాంప్ దగ్గర ఉన్న పోలీసు అతిథి గృహం చేరుకున్నారు.ఈ సందర్భంగా కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ ఏపీ రాష్ట్ర డిజిపి ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క ను అందచేశారు.



# అవినీతి,అక్రమాలకు పాల్పడుతున్న బీఈడీ కళాశాలలపై చర్యలు తీసుకోవాలి.

**యూనివర్సిటీ నా ! అక్రమాల పుట్టా ?**

**సంబంధం లేని కాంట్రాక్ట్ ఉద్యోగి సర్వం పెత్తనం**

**యూనివర్సిటీ బీఈడీ అప్లియేషన్ కమిటీ సభ్యులపై విచారణ జరిపించాలి.**

**బీఈడీ కళాశాలల అవినీతి,అక్రమాల పట్ల యూనివర్సిటీ అధికారుల నిర్లక్ష్య వైఖరి తగదు.**

**బిజినెస్ ఆఫ్ ఎడ్యుకేషన్ ను అరికట్టాలి.ఏఐఎస్ఎఫ్ - ఏఐఎస్ఏ ఆధ్వర్యంలో వినూత్న నిరసన.**

**చర్యలు తీసుకోకపోతే ఉద్యమాలు ఉధృతం చేస్తాం.**

**ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.శరత్ కుమార్, ఏఐఎస్ఏ రాష్ట్ర కార్యదర్శి ఎస్.నాగార్జున**

కర్నూలు నంది పత్రిక..... జిల్లా వ్యాప్తంగా ఉన్న బీఈడీ కళాశాలలు ధనార్జనే ధ్యేయంగా ఉన్నాయని ఏఐఎస్ఏ రాష్ట్ర కార్యదర్శి ఎస్.నాగార్జున,ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.శరత్ కుమార్ ఆరోపించారు. మంగళవారం యూనివర్సిటీ ముఖ ద్వారం వద్ద బీఈడీ కళాశాలలు వసూలు చేసే డబ్బులు, సీట్లను తూకంలో చూపిస్తూ వినూత్న నిరసన చేపట్టారు.అనంతరం వారు మాట్లాడుతూ బీఈడీ కళాశాలలు పూర్తిగా అవినీతిమయమయ్యాయని ధ్వజమెత్తారు. ప్రభుత్వ నిబంధనలు, ఎన్సీటీఈ నిబంధనలు తుంగలో తొక్కి, యథేఛగా అక్రమాలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఈడీ కళాశాలల యాజమాన్యాలు తమ సొంత నిబంధనలను ఏర్పాటు చేసుకొని, వారి సొంత నిర?యాలు అమలు చేస్తూ, కళాశాలలను నడుపుతున్నారని అన్నారు. బీఈడీ సీట్లను స్థానిక విద్యార్థులకు కాకుండా ఇతర రాష్ట్రాలైన బీహార్,ఒడిస్సా,మణిపూర్,అస్సాం పశ్చిమబెంగాల్ తదితర రాష్ట్రాల వారికి సీట్లు కేటాయించి, వారి నుంచి ఒక్కొక్క సీటు దాదాపు 1,50,000/- అమ్ముకుంటున్నారని అసహనం వ్యక్తం చేశారు. పక్కా భవనాలు లేకుండా, రేకుల షెడ్లులలో తరగతులు నిర్వహిస్తూ, ఒకే భవనంలో మూడు కళాశాలలను నడుపుతున్నారని అన్నారు.




విద్యార్థులకు ఎలాంటి పూర్తిస్థాయి బోధనలు లేకుండా, నామమాత్రపు తరగతులు నిర్వహిస్తూ, కాలం వెళ్లదీస్తున్నారని అన్నారు. అంతేకాకుండా ఎలాంటి అనుభవం లేని, అర్హత లేని వారి చేత రికార్డుల మూల్యాంకనం తూతూ మంత్రంగా జరిపి, విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.యూనివర్సిటీ నుంచి వచ్చిన అప్లియేషన్ కమిటీ సభ్యులు ఇవేమీ పరిశీలించకుండా, కళాశాలల యాజమాన్యాలు ఇచ్చే కాసులు తీసుకొని, అనుమతులు ఇచ్చే ధోరణి నెలకొందని మండిపడ్డారు. ఈ ధోరణిని ప్రశ్నించగా యూనివర్సిటీ అధికారుల ఒత్తిళ్లతో వారి ఆజ్ఞలను అమలు చేశామని అంటున్నారని అన్నారు.అదే విధంగా యూనివర్సిటీ లో పరిపాలనకు సంబంధం లేని ఓ కాంట్రాక్ట్ ఉద్యోగి తనకు ఉన్నతవిద్యా మండలి లో మరియు అధికార పార్టీ ప్రజా ప్రతినిధులతో,నాయకులతో పలుకుబడి, సంబంధాలు ఉన్నాయంటూ, తను సిఫార్సు చేసిన బీఈడీ కళాశాలలకు అనుమతులు ఇవ్వాలని హుకుం జారీ చేయడం వంటి పరిస్థితులు అవగాహనా రహిత్య పరిపాలనకు నిదర్శనం అన్నారు. కావున తక్షణమే సీట్లను అమ్ముకుంటున్న మరియు ప్రభుత్వ నిబంధనలు ఎన్సీటీఈ నిబంధనలు ఉల్లంఘిస్తున్న కళాశాలలను తక్షణమే సీజ్ చేసి, యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, యూనివర్సిటీ అప్లియేషన్ కమిటీ సభ్యులపై విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్, ఏఐఎస్ఏ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఉద్యమాలకు సిద్ధంగా ఉన్నామని వారు హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ యూనివర్సిటీ నాయకులు ఆలీ,ప్రశాంత్,ఈశ్వర్,శివ నాయక్, ఏఐఎస్ఏ నాయకులు రాము, శ్రీనాథ్,యశ్వంత్,చిన్న,మధు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం దేవస్థానం మాస్టర్ ప్లాన్ అభివృద్ధి పై ఉప ముఖ్యమంత్రి తో సమీక్షా సమావేశం



శ్రీశైలం ప్రతినిధి 14(నంది పత్రిక) శ్రీశైలం దేవస్థానం మాస్టర్ ప్లాన్ పై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధ్యక్షతన సమీక్షా సమావేశంఉప ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం లో జరిగిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి శ్రీశైలం దేవస్థానం అభివ ృద్ధి, మాస్టర్ ప్లాన్ అమలు, దశల వారీగా అభివ ృద్ధి ప్రణాళికలపై సమగ్ర సమీక్ష శ్రీశైలం ఆలయం పరిసర ప్రాంతాల అభివ ృద్ధి, భక్తులకు సౌకర్యాలు, క్షేత్ర అభివృద్ధి కొరకు అటవీ శాఖ అభ్యంతరాలు తదితర అంశాలు, విస్తరణపై చర్చసమీక్షా సమావేశంలో పాల్గొన్న దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ హరి జవహర్ లాల్, కమిషనర్ రామచంద్ర మోహన్, అటవీ శాఖ ఉన్నతాధికారులు. శ్రీశైలం అభివ ృద్ధి మాస్టర్ ప్లాన్‌లో రహదారులు, వసతి గ ృహాలు, పార్కింగ్, భక్తుల సౌకర్యాలు, పర్యాటక మౌలిక సదుపాయాలపై ద ృష్టి ఆలయ పరిసరాల్లో పర్యావరణ పరిరక్షణ, అటవీ శాఖ అనుమతులపై సమగ్ర సమీక్ష ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనలతో భవిష్యత్తు లో శ్రీశైల క్షేత్ర మాస్టర్ ప్లాన్ పై ఫోకస్... మాస్టర్ ప్లాన్ కు సంబంధించిన సమగ్ర సమాచార నివేదిక ను రేపు శ్రీశైలం రానున్న ప్రధాని మోడీ కి సమర్పించే ఆలోచన లో అధికారులు.



# నరేంద్ర మోడీ పర్యటనను వ్యతిరేకించండి




**జీఎస్టీ పై చేస్తున్నవన్నీ అసత్య ప్రచారాలే.**

**జిఎస్టి పేరుతో దేశవ్యాప్తంగా 55 లక్షల కోట్లు దోచుకున్నారు.**

**రాయలసీమ సస్యశ్యామలంకై సిద్దేశ్వర అలుగును తక్షణమే నిర్మించాలి.**

**ప్రముఖ శైవక్షేత్రం శ్రీశైలానికి రైల్వే ప్రాజెక్టులను ప్రకటించాలి.**

**కనీసం బేతంచర్లలో అన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆపలేని నరేంద్ర మోడీ.**

**వామపక్ష పార్టీలు సీపీఐ సీపీఎం.**

బేతంచెర్ల అక్టోబర్ 14 ( నంది పత్రిక) నంద్యాల జిల్లాలో నరేంద్ర మోడీ పర్యటనను వ్యతిరేకిస్తూ బేతంచర్ల పట్టణంలో వామపక్ష పార్టీలు సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ గో బ్యాక్ నిరసన కార్యక్రమాన్ని రామాంజనేయులు అధ్యక్షతన నిర్వహించారుఈ సందరరేగా సీపీఐ, సీపీఎం నాయకులు భార్గవ్, ఎల్లయ్య లు మాట్లాడుతూ.రాష్ట్రానికి ప్రత్యేక హోదా విభజన హామీలు అమలు చేయని ప్రధాని పర్యటనలు రాష్ట్రానికి ఏం ప్రయోజనమో చెప్పాలని సూటిగా ప్రశ్నించారు సుమారుగా బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి జీఎస్టీ పేరుతో సామాన్యుడి నడ్డి విరిచి 55 లక్షల కోట్లు వసూలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు ఒకవైపు జీఎస్టీ భారం తగ్గించి ప్రతి ఇంటికి 15 వేల రూపాయలు మేలు చేశామని అసత్య ప్రచారాన్ని నిర్వహించడానికి వస్తున్న నరేంద్ర మోడీ పర్యటన వ్యతిరేకించాలని ప్రజలను కోరారు జీఎస్టీ అమలు చేసినప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రతి నెల ప్రతి పేదవాని ఇంటి నుంచి 15000 వసూలు చేసిన దానికి ఏం సమాధానం చెబుతారని సూటిగా ప్రశ్నించారు, రాష్ట్ర విభజన సందరరేగా పార్లమెంటు సాక్షిగా ఇచ్చిన హామీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికిప్రత్యేకహోదా,రాయలసీమ, ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీ, పోలవరం ప్రాజెక్టు కు నిధులు ఇవ్వకుండా, అమరావతి శంకుస్థాపనకు రెండుసార్లు వచ్చిన నరేంద్ర మోడీ ఈ రాష్ట్రానికి ఏం చేశారని ప్రశ్నించారు, విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అయిన స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ మొండిగా అమలు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు, కార్మికులు తమ ప్రాణ త్యాగాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా చేయడం సరైనది కాదన్నారు, రాయలసీమ సస్యశ్యామలం కోసం తక్షణమే సిద్దేశ్వరం అలుగు ప్రాజెక్టును నిర్మించాలని, కడప స్టీల్ ప్లాంట్ ను పూర్తి చేయాలని, డోన్ లో జాతీయ మైనింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలని, రాయలసీమలో ఉన్న ఖనిజ సంపద అనుగుణంగా నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, రాయలసీమ రైతులకు గిట్టుబాటు ధర ప్రకటించి రైతాంగాన్ని ఆత్మహత్యల నుండి కాపాడాలని డిమాండ్ చేశారు దేశంలో నరేంద్ర మోడీ పరిపాలన కేవలం కార్పొరేట్లకు అనుకూలమైన చట్టాలు చేయడం తప్ప దేశంలో ఉన్న సామాన్య మధ్య తరగతి పేద బడుగు బలహీన వర్గాల ప్రజల జీవితాలను మార్పు చేసే దిశగా జరగలేదన్నారు దేశంలో నిరుద్యోగం పెరిగిపోయి దేశ యువత రోడ్లపై తిరుగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ ఆపాలన్నారు, ఉమ్మడి జిల్లాలో ప్రముఖ పారిశ్రామిక ప్రాంతంగా పేరుగాంచిన బేతంచెర్ల పట్టణంలో కరోనా కంటే ముందు ఆగిన అన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్ళను ఇప్పుడు ఆపలేని నరేంద్ర మోడీ ఏం మొహం పెట్టుకుని నంద్యాల జిల్లాకు వస్తున్నారన్నారుఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి తాలూకా తిరుమలేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్, సిపిఐ, సిపిఎం నాయకులు ఎల్లక ృష?, మధు, బాలు, ప్రదీప్, ఖదీర్, గొర్లగుట్ట రవి, ఎస్.కే.భాష, రామక ృష?, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, విష? నారాయణ, రాజబాబు, రమణ, నాగేశ్వరరావు, శ్రీరాములు, సోమన్న, సాయితేజ, శ్రీమన్నారాయణ, శేషాద్రి, తదితరులు పాల్గొన్నారు

## మహాదేవపురంలో వాడవాడలా ఎల్ఈడి వెలుగులు. : సర్పంచ్ పెద్ది రమణయ్య



శిరివెళ్ల (నంది పత్రిక) సిరివెళ్ల మండల పరిధిలోని నల్లమల అటవీ సమీప గ్రామం అయినటువంటి మహదేవాపురం లో వాడవాడల ఎల్ఈడి విద్యుత్ వెలుగులు విరజిమ్ముతున్నట్లు గ్రామ ప్రజలు పేర్కొన్నారు. మంగళవారం గ్రామపంచాయతీ సర్పంచ్ పెద్ది రమణయ్య ఆధ్వర్యంలో పలు విద్యుత్ పోల్స్ ఏర్పాటు చేసి మరమ్మత్తులకు గురైనటువంటి విద్యుత్ బల్బుల స్థానంలో నూతన ఎల్ఈడి బల్బులు అమర్చినట్లు తెలిపారు. మహదేవపురం గ్రామంలోని పలు కాలనీలలో సర్పంచ్ పెద్ది రమణయ్య సందర్శించి గ్రామంలోని మౌలిక వసతులతో పాటు వర్షాకాలంలో వీధిలైట్లు వెలుగుతున్నాయా లేదా అని పబ్లిక్ ను అడిగి తెలుసుకున్నారు. గ్రామ ప్రజల విజ్ఞప్తి మేరకు మరమ్మతులకు గురైనటువంటి వాటి స్థానంలో తక్షణమే స్పందించి సమస్య పరిష్కారానికి క ృషి చేసినట్లు తెలియజేశారు. ప్రస్తుత వర్షాకాలంలో విశసర్పాల సంచారం అధికంగా ఉంటుందన్న ప్రజల అభిప్రాయం మేరకు ఏ కాలనీలో గాని గ్రామంలోని చివరి గడప వరకు గానీ గాఢాంధకారం ఉండకూడదని భావించి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టామని సర్పంచ్ పెద్ది రమణయ్య అన్నారు.

## 108 వాహనంలో ప్రసవం... మగ బిడ్డకు జననం..

### 108 సిబ్బంది ని అభినందించిన జిల్లా అధికారులు..



నంద్యాల/బనగానపల్లె నంది పత్రిక జిల్లా బ్యూరో, అక్టోబర్14 బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రి లో అవుకు మండలం శివవరం గ్రామానికి కి చెందిన బాల ఉసెనమ్మ అనే మహిళ ప్రసవం కోసం చేరింది. బాల ఉసేనమ్మ కు గతంలో గుండెకు ఆపరేషన్ జరగటం వల్ల రిస్క్ కేసుగా పరిగణించి నంద్యాల హాస్పిటల్ కు రెఫర్ చేయడం జరిగింది. నంద్యాల ఆసుపత్రికి బాల హుస్సేనమ్మ ను తీసుకొని వెళ్తుండగా ప్రసవము నొప్పులు ఎక్కువ అవ్వడంతో ఈఎంటీ భాస్కర్ 108 వాహనంలోనే ప్రసవం చేయడం జరిగింది. బాల ఉసేనమ్మ కు మగ బిడ్డ జన్మించడం జరిగింది. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని ఈఎంటీ భాస్కర్ తెలియజేశారు. ఈ సందరరేగా వారిని 108 నంద్యాల జిల్లా మేనేజర్ వెంకట తిమ్మారెడ్డి ఈఎంటి భాస్కర్ ను, పైలెట్ ఆర్కే రాముడు ని అభినందించడం జరిగింది..

# హంద్రీనీవాతో రాయలసీమకు జలసిరి.

**హంద్రీనీవా పరిధిలో 517 ట్యాంకులకు, 299 కృష్ణాజలాలతో నింపాము.**

**వైకాపా 5 ఏళ్లలో చేయలేనిది సంవత్సరంలోనే చేసి చూపించాం.**

**సకాలంలో హంద్రీనీవా పనులు పూర్తి చేసిన అధికారులకు అభినందనలు.**

**జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు.**

కర్నూలు నంది పత్రిక.... హంద్రీనీవా ప్రాజెక్టు ఆయకట్టు పరిధిలోని మొత్తం 517 చెరువులకు గాను 299 చెరువులని క ృషా?జలాలతో నింపామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. హంద్రీ నీవా నీరుతో చెరువులు నింపే కార్యక్రమానికి సంబంధించి కర్నూలు ఇరిగేషన్ సిఈ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారాయన. హంద్రీనీవా ప్రధాన కాలువ పనులు సకాలంలో పూర్తి చేసిన అధికారులను అందరినీ మంత్రి నిమ్మల రామానాయుడు అభినందించారు. చివరన ఉన్న కుప్పం వరకు క ృషా?జలాలు తరలి వెళ్ళడంలో ఎటువంటి అవాంతరాలు లేకుండా, అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని అధికారులను ఆదేశించారు. రాయలసీమకు గుండెకాయ అయిన హంద్రీనీవా ప్రాజెక్ట్ ని గత ఐదేళ్ల పాలనలో వైకాపా ప్రభుత్వం ఆటకెక్కించింది అన్నారు. ఆ ప్రభుత్వం ఐదేళ్లలో చేయనిది, కూటమి ప్రభుత్వం సంవత్సరంలో చేసి చూపించిందని రామానాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని రిజర్వాయర్లన్ని 961 టిఎంసిల సామర్థ్యం ఉంటే 844 టీఎంసీలతో వాటిని నింపగలిగామన్నారు. అంటే 87.86% నీటిని నిల్వ చేయగలిగామని వివరించారు. అలాగే రాయలసీమలోని మొత్తం 38 నియోజకవర్గాల పరిధిలో హంద్రీనీవా ప్రాజెక్టు కాలువలు విస్తరించి ఉన్నాయి అన్నారు. ఈ కాలువలకు అనుబంధంగా 517 చెరువులు ఉన్నాయి. వీటిలో 174 చెరువులు పూర్తిగా, 125 చెరువులు పాక్షికంగా అంటే మొత్తం 299 చెరువులు నింపగలిగామన్నారు. మిగిలినవి ప్రాధాన్య క్రమంలో ఫిబ్రవరి మాసానికల్లా నింపుతామన్నారు. ఈ కారణంగా ప్రస్తుతం రాయలసీమ చెరువుల్లో జలసిరి తాండవిస్తోందన్నారు. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమర్థ నాయకత్వంలో ప్రతి ఎకరాకు నీరు ఇవ్వాలన్న ఆయన ఆశయం మేరకు రేయింబవళ్లు కష్టపడి పని చేస్తున్నామన్నారు. ప్రతిష్టాత్మకమైన హంద్రీనీవాకు రూ 3,850 కోట్ల రూపాయలు వెచ్చించడమే గాక 738 కిలో మీటర్లు క ృష?మ్మ జలాలను కుప్పం వరకు తీసుకెళ్లడం ఒక చరిత్రగా మంత్రి అభివరి?ంచారు. ప్రతి నియోజకవర్గంలో ఉన్న చెరువులను నింపే బాధ్యతను, పర్యవేక్షణను ఇరిగేషన్ అధికారులతో పాటు, రెవెన్యూ అధికారులకు కూడా అప్పగించినట్లు రామానాయుడు పేర్కొన్నారు. ఇందులో భాగంగా అక్కడున్న కలెక్టర్లు, తహసిల్దార్లు, వీఆర్వోలు వరకు ఈ బ ృహత్తర కార్యక్రమంలో భాగస్వాములు అవుతారని ఆయన స్పష్టం చేశారు. ఈ ఆనంద సమయంలో రాయలసీమ ప్రజలు గత ప్రభుత్వ పనితీరుకు, కూటమి ప్రభుత్వ పనితీరుకు మధ్య వ్యత్యాసాన్ని గమనించాలన్నారు. గత వైకాపా ప్రభుత్వ పాలనలో సినిమా సెట్టింగులు, అద్దె ట్యాంకర్లు, అద్దె గేట్లు, బెంగళూరు నుంచి పూలు తెప్పించి నీటి వనరుల ప్రారంభోత్సవాలు నిర్వహించిన సంగతి, జగన్ హెలికాప్టర్ ఎక్కే సమయానికి ఆ నీరు ఆవిరి అయిపోయిన సంగతి అందరికీ గుర్తుండే ఉంటుందని మంత్రి నిమ్మల ఎద్దేవా చేశారు. రాయలసీమ ముద్దుబిడ్డనని చెప్పుకునే జగన్ రాయలసీమ ప్రాజెక్టులకు తీరని ద్రోహం చేశాడని రామానాయుడు విమర్శించారు. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పింది చేస్తున్నారు. చేసిందే చెబుతున్నారు. వాస్తవాలన్నీ ప్రజలు కళ్ళారా చూసే విధంగా ఈ ప్రభుత్వ పనితీరు పారదర్శకంగా ఉన్న సంగతి గమనించాలని రామానాయుడు విజ్ఞప్తి చేశారు. హంద్రీనీవా ప్రాజెక్టు రెండోదశగా మడకశిర బ్రాంచ్ కాలువ పనులు అన్నీ పూర్తి చేసి హిందూపురం, మడకశిర, పెనుగొండ నియోజవర్గాలకు నీరుస్తామన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టుకు సంబంధించి 400 కిలోమీటర్ల నుంచి 554 కిలోమీటర్ల వరకు అంటే అడివిపల్లి రిజర్వాయర్ నుంచి నీవా, అక్కడ నుంచి తిరుపతి కళ్యాణి డ్యామ్ వరకు అతి త్వరలో నీరు తీసుకెళ్లాలనేది ముఖ్య మంత్రి ఆశయంగా రామానాయుడు స్పష్టం చేశారు. తద్వారా రాయలసీమను రతనాల సీమ చేయాలని కూటమిలోని తెలుగుదేశం, జనసేన, భాజపా పార్టీ లు క ృత నిశ్చయంతో ఉన్నట్లు మంత్రి మరోసారి చెప్పారు. ఈసమీక్ష సమావేశంలో ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహామూర్తి, ప్రాజెక్టు సిఈలు కబీర్ భాషా నాగరాజు, ఎస్ఈలు, ఈఈలు, మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## సంక్షేమ బోర్డు పునర్దించాలని బి ఓ సి చైర్మన్ వలవల మల్లికార్జున రావు కి వినతి భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటీయూసీ




కర్నూలు నంది పత్రిక....... మంగళవారం భవన నిర్మాణ సంక్షేమ బోర్డు చైర్మన్ ఉలవల మల్లికార్జున రావు కి కర్నూలులో చాంబర్ ఆఫ్ కామర్స్ హాల్లో భవన నిర్మాణ కార్మికుల సమావేశం నిర్వహించడం జరిగినది దాంట్లో భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై పరిష్కారం చేయాలని వారు చైర్మన్ కి. వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ మునేప్ప నగర కార్యదర్శి జి చంద్రశేఖర్ భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు మల్లన్న రహిమాన్.క ృష? ఆనంద్ కలిశారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ మునియప్ప కార్యదర్శి జి చంద్రశేఖర్. భవనిర్మాణ కార్మిక సంఘం నాయకులు డ్.నల్లన్న మాట్లాడుతూ.రాష్ట్ర వ్యాప్తంగా భవన నిర్మాణ సంక్షేమ బోర్డులో నమోదు.అయినటువంటి. కార్మికులకు 2019 నుండి సహజ మరణం ప్రమాద మరణం పెళ్లి కానుక అంగవైకల్యం ప్రసూతి సహాయం సంబంధించినటువంటి అన్ని క్లైములు గత ప్రభుత్వం జీవో నెంబర్ 17 ని తీసుకొచ్చి అన్ని రకాల క్లైములు నిలిపివేయడం జరిగినది. దీని వలన్న కార్మిక కుటుంబాలు సహాయము అందక లక్షలాది కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే భవన నిర్మాణ సంక్షేమ చట్టాన్ని పునర్దిస్తాము అని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారు .కావున ఇప్పటికైనా కార్మికులను ద ృష్టిలో ఉంచుకొని జీవో నెంబర్ 17 రద్దుచేసి భవనిర్మాణ సంక్షేమ చట్టాన్ని పునర్దించాలని పెండింగ్లో ఉన్న అన్ని క్లైయిమ్స్ ను విడుదల చేయాలని చైర్మన్ కి సమస్యలతో కూడుకున్న వినతిపత్రం ఇవ్వడం జరిగినది.

# ప్రధాని పర్యటన తర్వాత చర్చలు?





### సమ్మెకు సంఘీభావం

**బండి ఆత్మకూరు నంది పత్రిక అక్టోబర్ 14:** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈనెల 16న శ్రీశైలం పుణ్యక్షేత్రం సందర్శించిన పిదప వైద్యాధికారులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం చర్చలు జరిపే అవకాశం ఉంటుందని వైద్యాధికారులు భావిస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన కారణంగా వైద్యాధికారుల సమస్యలపై చర్చలకు బ్రేక్ పడినట్లుగా అయింది. గత పది రోజుల నుండి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ వైద్యాధికారులు విజయవాడ కేంద్రంగా సమ్మెను నిర్వహిస్తూ ఉన్నారు. గత నెల 26వ తేదీ నుంచి ఆన్లైన్ సేవలను పూర్తిగా నిలిపివేసిన వైద్యాధికారులు ఈనెల 1వ తేదీ నుండి సమ్మెలో పాల్గొంటూ ఉన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం రెండుసార్లు చర్చలకు పిలిచినప్పటికీ ఎలాంటి ప్రయోజనం చేకూరలేదు. ప్రధాని మోదీ పర్యటన తర్వాత అయినా తమ సమస్యలు తీరేందుకు ప్రభుత్వ మరోసారి చర్చలకు పిలిచే అవకాశం ఉంటుందని వైద్యాధికారులు ఆశాభావంతో ఉన్నారు. సాధ్యమైనంత తొందరలో ప్రభుత్వం వీలు కల్పించుకొని వైద్యులకు ఇచ్చిన హామీలను పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని నంద్యాల జిల్లా డాక్టర్ అసోసియేషన్ అధ్యక్షులు పక్కిరెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు భావన రెడ్డి, కాంతారావు నాయక్ కోరుకుంటున్నారు.

**సమ్మెకు సంఘీభావం** గత పది రోజులుగా వైద్యాధికారులు చేస్తున్న సమ్మెకు వైద్య సిబ్బంది సంఘీభావం ప్రకటించారు. బండి ఆత్మకూరు, నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన 20 గ్రామాల పరిధిలో పనిచేస్తున్న హెల్త్ సూపర్వైజర్లు,ల్యాబ్ టెక్నీషియన్లు ఎం ఎల్ హెచ్ పి లు, ఫార్మసిస్టులు, స్టాఫ్ నర్సులు,హెల్త్ అసిస్టెంట్లు సంఘీభావం ప్రకటించారు. నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తూ విధులకు హాజరయ్యారు. ప్రభుత్వం వైద్యులకు ఇచ్చిన హామీలను త్వరితగతిన నెరవేరే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## విశ్రాంత ఇంజనీర్ సుబ్బరాయుడు మృతి రైతు లోకానికి తీరని లోటు.

### ఇంజనీర్ సుబ్బరాయుడు మృతికి ఎపి.రైతుసంఘం నివాళి.





**బేతంచెర్ల అక్టోబర్ 14 (నందిపత్రిక)** కర్నూలులో నివాసం ఉంటున్న విశ్రాంత ఇంజనీర్ సుబ్బరాయుడు మంగళవారం అనారోగ్యంతో మరణించారు. వారి మరణం రాయలసీమ ప్రాంత రైతాంగానికి, ముఖ్యంగా ఉమ్మడి కర్నూలు జిల్లా రైతాంగానికి తీరని లోటుఅని ఎపి. రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ప్రభాకర్ రెడ్డి నంద్యాల రైతు సబఘం కార్యాలయంలో విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇంజనీర్ సుబ్బరాయుడు ఇరిగేషన్ శాఖలో వివిధ హెూదాల్లో పని చేశారు. ఉద్యోగం నుండి రిటైర్ అయిన తర్వాత,విశ్రాంత జీవితాన్ని అందరిలాగా కుటుంబం కోసం వెచ్చించడం కాకుండా, ఉమ్మడి కర్నూలు జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల రూపకల్పన కొరకు, సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధి కొరకు వెచ్చించిన గొప్ప వ్యక్తి. కర్నూలు జిల్లాలో అత్యంత వెనకబడ్డ ప్రాంతమైన ఆలూరు ప్రాంత సాగునీటి వనరుల అభివృద్ధి కొరకు వేదవతి నిర్మించాలని, ఆ ప్రాంతాన్ని కరువు నుండి కాపాడాలని వేదవతి రిజర్వాయర్ల నిర్మాణం కొరకు రూపకల్పన చేశారు. మేళిగనూరు వరద కాలువ నిర్మిస్తే, కర్నూలు జిల్లాకే కాకుండా, రాయలసీమలోని అత్యంత వెనకబడ్డ ప్రాంతాలైన ఉమ్మడి అనంతపురం, కడప జిల్లాలలోని వివిధ ప్రాంతాలకు కూడా సాగు తాగునీరు, త్రాగునీరు అందించవచ్చని ప్లాన్లు రూపొందించి, ప్రభుత్వం ముందు పెట్టారు. గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణం చేపడితే ఉమ్మడి కర్నూలు జిల్లా సాగునీటి అభివృద్ధికి, కె.సి.కెనాల్ ఆయకట్టుకు ఎంతో తోడ్పడుతుందని, ఆర్డీఎస్ కుడికాలు నిర్మాణం, సిద్దేశ్వరం అలుగు నిర్మాణం ద్వారా రాయలసీమ జిల్లాలకు సాగునీటి అందించే అవకాశం ఉందని వివిధ రూపాల్లో ముఖ్యమంత్రులకు, ప్రభుత్వాలకు నివేదికలు పంపి, రాయలసీమ సాగునీటి అభివృద్ధి కొరకు కృషి చేశారు. వారి కృషి చరిత్రలో చిరస్థాయిగా ఉంటుంది. సుబ్బరాయుడు మృతి రైతు లోకానికి తీరని లోటు అని వారి మృతికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు.వారి కుటుంబ సభ్యులకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పక్షాన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## కాలువల్లో వ్యర్థాలు లేకుండా శుభ్రం చేయండి.

### కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి చీఫ్ బ్యూరో అక్టోబర్ 14నంది పత్రిక** నగరంలోని మురుగునీటి కాలువల్లో వ్యర్థాలు లేకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని కమిషనర్ ఎన్.మౌర్య నగరపాలక సంస్థ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం నగరంలోని 44, 35 వార్డుల్లో పారిశుధ్య పనులను కార్పొరేటర్ నారాయణ, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని మురుగునీటి కాలువల్లో చెత్త లేకుండా తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. ఎక్కడైనా కాలువలు పాడై ఉంటే వాటిని మరమ్మత్తు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. సి.పి.ఆర్. అపార్ట్మెంట్ పక్కన ఉన్న రోడ్డులో వాహనాలు వెళ్లేందుకు ఇబ్బందిగా ఉంది, వెడల్పు చేయాలని కోరారని తెలిపారు. ఆ మేరకు సర్వే చేస్తున్నారని, వీలైనంత వెడల్పు చేసేందుకు చర్యలు చెపడతామని తెలిపారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిసిపి ఖాన్, రెవిన్యూ ఆఫీసర్ రవి, ఏసిపి మూర్తి, డి.ఈలు రమణ, శిల్పా, వెంకట ప్రసాద్ , సర్వేయర్ కోటేశ్వరరావు, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య తదితరులు ఉన్నారు.



## ప్రధాని పర్యటన నేపథ్యంలో ఎంపీ బస్తిపాటి నాగరాజు కార్యాలయం లో టీడీపీ నేతల సమావేశం

**సమావేశంలో పాల్గొన్న మంత్రి అచ్చెన్నాయుడు, రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, ఎంపీ నాగరాజు, ఎం.ఎల్.ఏ వెంకటేశ్వర ప్రసాద్**



**కర్నూలు నంది పత్రిక......** కర్నూలు జిల్లాలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పర్యటనకు సమయం సమీపిస్తుండటంతో ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి.. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు... ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో కర్నూలు నగరంలోని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, మంత్రి అచ్చెన్నాయుడు, ఎంపీ బస్తిపాటి నాగరాజు, అనంతపురం ఎం.ఎల్.ఏ వెంకటేశ్వర ప్రసాద్ సమావేశమయ్యారు.. సమావేశంలో భాగంగా నన్నూరు టోల్ ప్లాజా వద్ద నిర్వహించే మోదీ బహిరంగ సభకు సంబంధించిన ఏర్పాట్లు, జన సమీకరణ, భద్రత ఏర్పాట్ల పై చర్చించారు...ఈ సందర్భంగా వారు మోదీ బహిరంగ సభకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు , ప్రజలు పెద్ద సంఖ్య లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు..

## శిలారెడ్డి భౌతికకాయానికి పూలమాలవేసి, నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి.-:



**పాములపాడు అక్టోబర్ 14 (నంది పత్రిక):-** పాములపాడు మండలంలోని, వాడాల గ్రామంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్న శిలా రెడ్డి అనారోగ్యంతో మరణించడంతో ఆయన పార్థివ దేహానికి నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ప్రభుత్వ టెలికాం అడ్వైజరీ కమిటీ మెంబర్-కురువ.రమేష్, టిడిపి మండల సీనియర్ నాయకుడు కురువ.ఎల్లయ్య, తదితర నాయకులు పూలమాలలు వేసి, నివాళులర్పించడం జరిగింది. అనంతరం వారు కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందరరేగా మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ వాడాల గ్రామానికి చెందిన చిన్న శిలా రెడ్డి తెలుగుదేశం పార్టీలో మొదటి నుండి ఇప్పటిదాకా పనిచేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయడం జరిగిందన్నారు. ఆయన మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అభిమానులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## తిరుపతిలో జోనింగ్ నిబంధనలు - శక్తి సామర్థ్య అధ్యయనం పై ఈ నెల 28 న వర్క్ షాప్.



**తిరుపతి చీఫ్ బ్యూరో అక్టోబర్ 14 నంది పత్రిక** తిరుపతిలో జోనింగ్ నిబంధనలు - శక్తి సామర్థ్య అధ్యయనం పై ఈ నెల 28 న కచ్చపి ఆడిటోరియంలో అవగాహన సదస్సు మరియు వర్క్ షాప్ ను నిర్వహించనున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. అమృత్ పథకం క్రింద విజయవాడ స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ బృందం నగరంలో నిర్వహించిన పైలెట్ ప్రాజెక్ట్ సర్వే వివరాలను మంగళవారం కమిషనర్ కు వివరించారు. కాగా కేంద్ర ప్రభుత్వ విద్యా మంత్రిత్వశాఖకు చెందిన జాతీయ ప్రాముఖ్యత కలిగిన సంస్థ ఽస్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ ( ఎస్ పి ఎ ఎస్ పి ఎ), విజయవాడ "ఎనర్జీ ఎఫిషెన్సీ కన్సిడరేషన్స్ ఇన్ జోనింగ్ రెగ్యులేషన్స్ %--% ఎ స్టడీ ఆఫ్ తిరుపతి" అనే ప్రాజెక్టును చేపట్టింది. ఈ ప్రాజెక్టు అమృత్ సెంటర్ ఆఫ్ అర్బన్ ప్లానింగ్ ఫర్ కెపాసిటీ బిల్డింగ్ ఆధ్వర్యంలో, గృహనిర్మాణ%--%నగర వ్యవహారాల మంత్రిత్వశాఖ (%వీశీఎఖూూ%) నిధులతో అమృత్ కార్యక్రమం కింద కొనసాగుతుంది. ఈ అధ్యయనం ద్వారా తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో జోనింగ్ నియమాలు విద్యుత్ శక్తి వినియోగంపై ఎలా ప్రభావం చూపుతున్నాయో విశ్లేషించడం, అలాగే తగిన సవరణలు, ప్రణాళికాత్మక జోక్యాల ద్వారా విద్యుత్ శక్తి వినియోగాన్ని తగ్గించే మార్గాలను గుర్తించడం లక్ష్యంగా ఉంది. ఈ ఫలితాలు భవిష్యత్తు పట్టణ ప్రణాళిక విధానాలకు మార్గదర్శకంగా నిలుస్తాయి. ఎస్ పి ఏ బృందం భూ సర్వేలు, గణాంకపరమైన విశ్లేషణలు, సాఫ్ట్వేర్ ఆధారిత అధ్యయనాల ద్వారా తుది సూచనలను సిద్ధం చేసింది. ఈ ప్రాజెక్టు ఫలితాలపై అవగాహన సదస్సు మరియు వర్క్ షాప్ (%ణఐంంవఎఱఅఖ్ఱశీఅ ఔశీతీఎంప్త్రశీజూ%) అక్టోబర్ 28న కచ్చపి ఆడిటోరియం, తిరుపతిలో జరుగనుందని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ ( ఎస్ ఎస్ పి ఏ), విజయవాడ అడిషనల్ ప్రొఫెసర్ జనమేజయ్, డిప్యూటీ సిటీ ప్లానర్ మహబూబ్ ఖాన్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ మూర్తి పాల్గొన్నారు.

## ఎంపీ బస్తిపాటి నాగరాజును కలిసిన టౌన్ మోడల్ కళాశాల నూతన ప్రిన్సిపల్



**కర్నూలు నంది పత్రిక......** కర్నూలు నగరంలోని ప్రభుత్వ టౌన్ మోడల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పద్మావతి కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు ను మర్యాదపూర్వకంగా కలిసింది...నగరంలోని ఎంపీ కార్యాలయంలో ఆయనను కలిసి పుష్పగుచం అందజేసింది..ఈ సందర్భంగా కళాశాలలోని పలు అంశాల పై చర్చించారు.. అనంతరం కళాశాల అభివృద్ధికి సహకరించాలని ప్రిన్సిపల్ ఎంపీ ని కోరగా, కళాశాల అభివృద్ధి కి తన వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు...ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు పాల్గొన్నారు.

## జిల్లాలోని అన్ని ఫ్యాక్టరీలు భద్రతా ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి.

**ప్రమాద నివారణకు సమగ్ర చర్యలు- మాక్ డ్రిల్లులు, భద్రతా మాన్యువల్ తప్పనిసరి.**

**ఫ్యాక్టరీలు భద్రతా ప్రమాణాలు పర్యవేక్షణ వ్యవస్థ, నోడల్ ఏజెన్సీస్లు ఏర్పాటు చెయ్యాలి.**

**జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...**



**ఏలూరు,చీఫ్ బ్యూరో అక్టోబరు 14: నంది పత్రిక** జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా స్థాయి పారిశ్రామిక భద్రతా కమిటీ మరియు క్రైసిస్ గ్రూపులు కమిటీ సమావేశాన్ని ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫాక్టరీస్, సేఫ్టీ అధికారులతో కలసి జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన నిర్వహించారు. జిల్లాలో ఏ కేటగిరి 04, బి 1 కేటగిరి 26, బి2 కేటగిరి 06 మొత్తం 36 పరిశ్రమలు మీద భద్రత ప్రమాణాలపై సుదీరంగా చర్చించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో ప్రతి ఫ్యాక్టరీకి తప్పనిసరిగా భద్రతా అధికారిని నియమించి, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన భద్రతా చర్యలను అమలు చేసి రొటీన్ గా మాక్ డ్రిల్లు నిర్వహించాలన్నారు. భద్రతా వృత్తాలు, జోన్లు ఏర్పాటు చెయ్యాలని, ప్రజలు కూడా ప్రమాదాలు జరిగే సమయంలో అప్రమత్తంగా ఉండేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు. వార్షిక భద్రతా శిక్షణ క్యాలెండరు, భద్రతా మాన్యువల్, భద్రతా బుక్లెట్ ద్వారా కార్మికులకు అవగాహన కల్పించడం, భద్రతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటించడం జరగాలన్నారు. ఎమర్జెన్సీ అలారం సిస్టమ్ సజావుగా పనిచేయడం, సెన్సర్ యాక్టివేషన్ ద్వారా జిల్లా అధికారులను అప్రమత్తం చేయడం వంటి అంశాలను పగడ్బందీగా అమలు చెయ్యాలని ఆదేశించారు. భద్రతా చర్యలుపై ప్రతి ఫ్యాక్టరీ 30 రోజుల్లోగా పూర్తి నివేదికను సమర్పించాలని, ఈ నెలలో ప్రతి ఫ్యాక్టరీలో మాక్ డ్రిల్ ఏర్పాటు చెయ్యాలని ఆదేశించారు. ఇందులో ఆన్-సైట్ మరియు ఆఫ్-సైట్ భద్రతా చర్యలు, మాక్ డ్రిల్ ఫలితాలు, హెచ్చరిక వ్యవస్థ పనితీరుపై ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించి నివేదికలు అందజేయాలన్నారు. ఏదైనా అనుకోని ప్రమాదం సంభవిస్తే ఆటోమేటిక్ అలారం మరియు ఎస్ ఎమ్ ఎస్ సిస్టమ్ ద్వారా సంబంధించిన అధికారులు వెంటనే అప్రమత్తం కావలసిన వ్యవస్థను ఏర్పాటు చెయ్యాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమలు కేంద్రం జియం పి.సుబ్రహ్మణ్యేశ్వర రావు, జిల్లా పరిశ్రమలు తనిఖీ అధికారి కె. కృష?మూర్తి, ఐటిడిఏ పివో కె. రాములు నాయక్, ప్రాంతీయ కాలుష్య నియంత్రణ మండలి ఇఇ కె.వెంకటేశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.పి.జె. అమృతం, జిల్లా స్కిల్ డెవలప్మెంటు అధికారి యన్.జితేంద్రబాబు, జిల్లా మత్స్యశాఖ డిడి బి.నర్సయ్య, జిల్లా ట్రాన్స్ పోర్టు అధికారి యస్.బి. శేఖరు, వివిధ శాఖల అధికారులు, వివిధ పరిశ్రమలు సేఫ్టీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం

### -ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగేశ్వరమ్మ

**కొత్తపల్లి - నంది పత్రిక** : ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవన్ని కొత్తపల్లి మండలంలోని ముసలిమడుగు, శివపురం గ్రామాల్లో హైస్కూల్లో నిర్వహించిచారు ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగేశ్వరమ్మ మాట్లాడుతూ బాలల హక్కులు పర్యవేక్షణ, లింగ సమానత్వం, సైబర్ నేరాలు క్యూబర్ భద్రత, నాయకత్వ లక్షణాలు వ్యక్తిగత పరిశుభ్రత, పైన అవగాహన కల్పిస్తూ బాలికలకు ఎస్ఏ కాంపిటీషన్ ఎగ్జామ్ నిర్వహించడం అయినది., ప్రథమ ద్వితీయ బహుమతులను బహుకరించడమైనది. అనంతరం ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్కూల్ టీచర్లు మరియు హెడ్మాస్టర్లు , ఆశా వర్కర్లు, ఎం ఎస్ కే లు అంగన్వాడీ టీచర్లు హరిత, లక్ష్మీదేవి, నాగమణి, సునీత, రమాదేవి, అంకమ్మ, శిరీష పాల్గొన్నారు



## అనధికారిక నిర్మాణాలను అడ్డుకున్న ప్లానింగ్ సిబ్బంది



**తిరుపతి చీఫ్ బ్యూరో అక్టోబర్ 14నంది పత్రిక** నగరపాలక సంస్థ పరిధిలోని మధురానగర్ లో అనధికారికంగా జరుగుతున్న అదనపు నిర్మాణాలను మంగళవారం పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, సిబ్బంది అడ్డుకున్నారు. మధురా నగర్ 17 వ సచివాలయం పరిధిలో అనధికారిక నిర్మాణాలు జరుగుతున్నట్లు సమాచారం అందడంతో కమిషనర్ ఎన్.మౌర్య ఆదేశాల మేరకు పరశీలించామని డిసిపి ఖాన్ తెలిపారు. అక్కడ జరుగుతున్న అదనపు నిర్మాణలకు ఎటువంటి అనుమతులు లేకపోవడంతో సెంట్రింగ్ వర్క్ తొలగించి నిర్మాణాలను అడ్డుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ మూర్తి, టిపిఓ వంశీ, టిపిబిఓ సంతోష్, ప్లానింగ్ సెక్రటరీ లు అక్బర్, మునీంద్ర, పాల్గొన్నారు.

# బద్వేల్ సీపీఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్ కు ఘన సన్మానం





## జీఎస్టీ పేరుతో ప్రజల వద్ద దోచుకుని తగ్గించినట్లు సంబరాలు చేయడం తగునా సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర ప్రభుత్వాలపై ఆగ్రహం.

**పోరుమామిళ్ల అక్టోబర్ 14 (నంది పత్రిక ):** పోరుమామిళ్ల పట్టణంలో స్థానిక ఎస్టియు భవనం లో రవి అధ్యక్షతన సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో సిపిఐ నూతన ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్ ఆత్మీయ అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ మాట్లాడుతూ అనునిత్యం బద్వేల్ నియోజకవర్గం లో సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శిగా పిడుగు మస్తాన్ బాధ్యతలు తీసుకున్న రోజు నుండి ప్రజా సమస్యల కోసం, పార్టీ ప్రతిష్ట కోసం, కార్యకర్తల సమస్యల కోసం ఏ వ్యక్తి నా సమస్య ఉన్నది అన్న పిలవగానే ఎన్ని పనులు ఉన్నా నియోజకవర్గంలో రాగల వ్యక్తి, సమస్యను పరిష్కరించడంలో ఓపిక ,సహనం, పార్టీ సభ్యుల పట్ల అంకిత భావం కలిగిన పిడుగు మస్తాన్ కు ఏరియా కార్యదర్శి ఎన్నిక అవడం సంతోషం, ఆనందదాయకమని వారు అన్నారు. అలాగే రాష్ట్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఈ నెల 16న కర్నూల్ జిల్లాలో ని ఓర్వకల్లు వద్ద జివిస్టి సంబరాలని , అటహాసంగా కూటమి ప్రభుత్వం చేస్తుండడం సిగ్గుచేటని అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం జీఎస్టీ పేరుతో ప్రజలను దోపిడీ చేసి మళ్లీ మీరే జివిస్టి తగ్గించామని ప్రజలను కల్లబొల్లి మాటలు చెప్పి రకాలు బాలు పలకడం దానికి ప్రజాధనాన్ని లక్షల రూపాయలు ఖర్చు చేయడం ఎంతవరకు సభమని బిజెపి కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించడం జరుగుతుంది. ఈ రాష్ట్రానికి 11 సంవత్సరాల పరిపాలనలో మీరు ప్రజలకు ఏమి వెలగబెట్టారు ఒకసారి ఆత్మహత్య చేసుకోవాలన్నారు, రాష్ట్రానికి ప్రత్యేక ప్యాకేజీ అన్నారు, కడపకు ఉక్కు ఫ్యాక్టరీ సెయిల్ ఆధ్వర్యంలో నిర్మిస్తామని సాక్షాత్తు శ్రీ వెంకటేశ్వర స్వామి తిరుమలలో ప్రకటన చేసి చేసింది ఏమీ లేదన్నారు. మరోపక్క రాష్ట్రంలో కులం పేరుతో మతం పేరుతో ప్రాంతాల పేరుతో చిచ్చులు పెట్టడం, ఎలక్షన్ సమీపించు సమయంలో ఏదో ఒక ఇష్యూ ప్రజల పైన రుద్ది ఆ సమస్యతో అందలం ఎక్కడ మా పరిపాలన గొప్పది మా పార్టీ గొప్పదని చెప్పుకోవడం తప్ప రాష్ట్ర ప్రజలకు మీరు మేలు చేసింది గాని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించింది గాని, నిరుద్యోగ సమస్య తీర్చింది గాని, మహిళలకు ఉపాధి కల్పించింది గాని, రైతులకు పురుగుల మందులు, రేట్లు తగ్గించడంలో గాని ఏమి వలగబెట్టింది లేదని వారు ప్రశ్నించారు ఇప్పటికైనా ఈనెల 16వ తేదీన ఆంధ్రప్రదేశ్ పర్యటనలో ఈ రాష్ట్ర ప్రజలకు స్పష్టంగా ఏం ప్యాకేజిస్తారా, ఉక్కు ఫ్యాక్టరీ పరిశ్రమ ఏర్పాటు చేస్తారా, స్పష్టత ఇవ్వాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు బాలు, సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు , మస్తాన్, సహాయ కార్యదర్శి పివి రమణ, ఇమ్మానియేలు,, రవికుమార్, వెంకటరమణ, కేశవ, సఫా, పిరయ్య, జాకో బ్, మహబూబ్ బాషా, షాహిదా, వెంకటేశ్వర్లు, రఫీ, మండల పార్టీ సభ్యులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బద్వేల్ సీపీఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్ కు ఘన సన్మానం

## జీఎస్టీ పేరుతో ప్రజల వద్ద దోచుకుని తగ్గించినట్లు సంబరాలు చేయడం తగునా.. సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర ప్రభుత్వాలపై ఆగ్రహం.

**బద్వేల్ అక్టోబర్ 14 నంది పత్రిక :** పోరుమామిళ్ల పట్టణంలో స్థానిక ఎస్టియు భవనం లో రవి అధ్యక్షతన సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో సిపిఐ నూతన ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్ ఆత్మీయ అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ మాట్లాడుతూ అనునిత్యం బద్వేల్ నియోజకవర్గం లో సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శిగా పిడుగు మస్తాన్ బాధ్యతలు తీసుకున్న రోజు నుండి ప్రజా సమస్యల కోసం, పార్టీ ప్రతిష్ట కోసం, కార్యకర్తల సమస్యల కోసం ఏ వ్యక్తి నా సమస్య ఉన్నది అన్న పిలవగానే ఎన్ని పనులు ఉన్నా నియోజకవర్గంలో రాగల వ్యక్తి, సమస్యను పరిష్కరించడంలో ఓపిక ,సహనం, పార్టీ సభ్యుల పట్ల అంకిత భావం కలిగిన పిడుగు మస్తాన్ కు ఏరియా కార్యదర్శి ఎన్నిక అవడం సంతోషం, ఆనందదాయకమని వారు అన్నారు. అలాగే రాష్ట్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఈ నెల 16న కర్నూల్ జిల్లాలో ని ఓర్వకల్లు వద్ద జివిస్టి సంబరాలని , అటహాసంగా కూటమి ప్రభుత్వం చేస్తుండడం సిగ్గుచేటని అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం జీఎస్టీ పేరుతో ప్రజలను దోపిడీ చేసి మళ్లీ మీరే జివిస్టి తగ్గించామని ప్రజలను కల్లబొల్లి మాటలు చెప్పి రకాలు బాలు పలకడం దానికి ప్రజాధనాన్ని లక్షల రూపాయలు ఖర్చు చేయడం ఎంతవరకు సభమని బిజెపి కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించడం జరుగుతుంది. ఈ రాష్ట్రానికి 11 సంవత్సరాల పరిపాలనలో మీరు ప్రజలకు ఏమి వెలగబెట్టారు ఒకసారి ఆత్మహత్య చేసుకోవాలన్నారు, రాష్ట్రానికి ప్రత్యేక ప్యాకేజీ అన్నారు, కడపకు ఉక్కు ఫ్యాక్టరీ సెయిల్ ఆధ్వర్యంలో నిర్మిస్తామని సాక్షాత్తు శ్రీ వెంకటేశ్వర స్వామి తిరుమలలో ప్రకటన చేసి చేసింది ఏమీ లేదన్నారు. మరోపక్క రాష్ట్రంలో కులం పేరుతో మతం పేరుతో ప్రాంతాల పేరుతో చిచ్చులు పెట్టడం, ఎలక్షన్ సమీపించు సమయంలో ఏదో ఒక ఇష్యూ ప్రజల పైన రుద్ది ఆ సమస్యతో అందలం ఎక్కడ మా పరిపాలన గొప్పది మా పార్టీ గొప్పదని చెప్పుకోవడం తప్ప రాష్ట్ర ప్రజలకు మీరు మేలు చేసింది గాని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించింది గాని, నిరుద్యోగ సమస్య తీర్చింది గాని, మహిళలకు ఉపాధి కల్పించింది గాని, రైతులకు పురుగుల




మందులు, రేట్లు తగ్గించడంలో గాని ఏమి వలగబెట్టింది లేదని వారు ప్రశ్నించారు ఇప్పటికైనా ఈనెల 16వ తేదీన ఆంధ్రప్రదేశ్ పర్యటనలో ఈ రాష్ట్ర ప్రజలకు స్పష్టంగా ఏం ప్యాకేజిస్తారా, ఉక్కు ఫ్యాక్టరీ పరిశ్రమ ఏర్పాటు చేస్తారా, స్పష్టత ఇవ్వాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు బాలు, సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు , మస్తాన్, సహాయ కార్యదర్శి పివి రమణ, ఇమ్మానియేలు,, రవికుమార్, వెంకటరమణ, కేశవ, సఫా, పిరయ్య, జాకో బ్, మహబూబ్ బాషా, షాహిదా, వెంకటేశ్వర్లు, రఫీ, మండల పార్టీ సభ్యులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# బోదకాల వ్యాధిపై అవగాహన

### -రక్త నమూనాల సేకరణ



**బేతంచెర్ల అక్టోబర్ 14 ( నందిపత్రిక ).** బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం 1 మరియు 2 సచివాలయాలలో మంగళవారం బోదకాల వ్యాధి గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. మరియు రక్తపూతల నమూనాలను 300 స్లైడ్స్ సేకరించడం జరిగినది. ఏఎన్ఎంలు మరియు ఎంఎల్ హెచ్పి లు ఆశాలు ఐదుగురు సభ్యులుగా ఏర్పడి, ఒక్కొక్క గ్రూపు 50 రక్త నమూనాలు చొప్పున మొత్తం 300 రక్త నమూనాలు సేకరించడం జరిగింది. ముఖ్యంగా ఈ వ్యాధి యు కరేరియా బ్రాంక్రాఫ్టీ అనే సూక్ష్మ క్రిమి వల్ల బోధకాల వ్యాధి వ్యాప్తి చెందుతుంది. ముఖ్యంగా ఈ క్రిమిని మానవుని శరీరంలో సాయంత్రం 6 గంటలకు 8 గంటల వరకు రక్తప్రసరణలో ఉండడం వల్ల, ఆ సమయంలో రక్త పూతలు సేకరించడం వల్ల, ఈ వ్యాధి బయటపడుతుంది.ఈ కార్యక్రమం నందు వైద్యాధికారి డాక్టర్ అబ్దుల్ ఆలిం మలేరియా సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వర్లు, విజయ భాస్కర్, సూపర్ వైజర్ రాజ్య లక్ష్మి,హెల్త్ అసిస్టెంట్ రామాంజనేయులు ఏఎన్ఎంలు ఎం ఎల్ హెచ్పిలు మరియు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# డోన్‌లో ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

### మోడీని గద్దె దింపుదాం పిలుపుతో నినాదాలు



**డోన్, అక్టోబర్ 14.** రాహుల్ గాంధీ పిలుపు మేరకు "ఓట్ చోర్ గద్దిచోడ్" అనే నినాదంతో దేశవ్యాప్తంగా జరుగుతున్న సంతకాల సేకరణ కార్యక్రమం భాగంగా డోన్‌లో ఎన్ఎస్‌యూఐ నాయకుడు తెలుగు విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం డోన్‌లోని కాలేజీలు, పాత బస్టాండ్, గుత్తి రోడ్ పరిసరాల్లో విద్యార్థులు, ప్రజలతో విస్తృతంగా నిర్వహించారు. ఈ సందరరేగా కాంగ్రెస్ నాయకులు సుబ్బు యాదవ్, యాగంటి విద్యార్థి నాయకులు మధు, మాబు, దాదా ఖలేందర్, నవీన్, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆంధ్ర రాష్ట్రానికి తీరని ద్రోహం చేశారని, విభజన హామీలను అమలు చేయలేదని, ప్రత్యేక హోదా ఇస్తామన్న మాటను నిలబెట్టుకోలేదని తీవ్రంగా విమర్శించారు. జీఎస్టీ విధానంతో దేశంలోని నిరుపేదలపై భారాన్ని మోపి, ఇప్పుడు తగ్గించామంటూ గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు.అలాగే ప్రభుత్వ రంగాలను ప్రైవేటీకరణ చేసి కార్పొరేట్ వర్గాలకు అప్పగించారని, యువతకు ఉద్యోగాలు ఇవ్వడంలో మోసం చేశారని, నల్లధనాన్ని వెలికితీస్తానంటూ అబద్ధాలు చెప్పారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశాన్ని కార్పొరేట్ వర్గాల చేతుల్లోకి అప్పగించి ప్రజలకు ద్రోహం చేస్తున్న మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కర్నూలులో జరగబోయే బహిరంగ సభలో ఎన్ఎస్‌యూఐ తరపున మోడీని అడ్డుకుంటామని వారు హెచ్చరించారు.

# రాష్టస్థాయి బేస్ బాల్ పోటీలకు రుద్రవరం ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఎంపిక



**రుద్రవరం ప్రతినిధి అక్టోబర్ 14 (నంది పత్రిక):** రుద్రవరం ఆదర్శ పాఠశాల మరియు కళాశాల విద్యార్థులు జిల్లా స్థాయి బేస్ బాల్ పోటీల్లో అదుతే ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. కర్నూలులో ఇటీవల జరిగిన జిల్లా స్థాయి బేస్ బాల్ పోటీల్లో ఈ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో ఇద్దరు విద్యార్థినులు పతకాలు సాధించారని మరియు వారు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని పాఠశాల ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వరరావు తెలిపారు. రాష్ట్రస్థాయికి అర్హత సాధించిన వారిలో ఇద్దరూ బాలికలే ఉన్నారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థిని బి. పూజిత, మరియు ప్రథమ సంవత్సరం విద్యార్థిని ఎం. హ ృదయ భాను తమ అదుతే ప్రదర్శనతో పతకాలను సాధించారు. ఈ విజయం సాధించిన క్రీడాకారిణులు రాబోయే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనబోతున్నారని పీడీ. శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థినులను ఉపాధ్యాయ బ ృందం మరియు సిబ్బంది అభినందించారు. రాష్ట్రస్థాయిలో కూడా ప్రతిభ ప్రదర్శించి జాతీయస్థాయికి వెళ్లాలని వారు ఆకాంక్షించారు.

# క్రీడా రంగంలో ప్రతిభ చాటిన పాములపాడు ఆదర్శ పాఠశాల విద్యార్థులు



**పాములపాడు అక్టోబర్ 14 (నంది పత్రిక)–:** పాములపాడు ఆదర్శ పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభతో మరోసారి గర్వించదగిన విజయాన్ని సాధించారు.ఇటీవల కర్నూల్ అవుట్‌డోర్ స్టేడియంలో నిర్వహించిన అండర్%-- %19 ఎస్.జి.ఎఫ్ సెలెక్షన్లలో పలు క్రీడల్లో విశేష ప్రతిభ కనబరిచి, రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. సాఫ్ట్‌బాల్‌లో . జీవన్ కుమార్, క్రికెట్‌లో జయంత్ ఆచారి, బాల్ బ్యాడ్మింటన్‌లో ప్రణయ్, సందీప్, . ప్రసన్న లక్ష్మి, త్రోబాల్‌లో ఈశ్వర్, అశోక్, క్యారమ్స్‌లో సంతోష్, షటిల్‌లో ప్రణయ్, యం. సందీప్, యస్. ఈశ్వర్‌తమ క ృషి, నిబద్ధతతో ఆదర్శంగా నిలిచారు.ఈ గర్వకారణమైన విజయంపై పాఠశాల ప్రిన్సిపాల్ నాగ రవీంద్ర ఫిజికల్ డైరెక్టర్ కె. సాయి క ృష? మరియు రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను హృదయపూర్వకంగా అభినందించారు.విద్యార్థుల క ృషి వెనుక ఉన్న ఆచార్యుల మార్గదర్శకత మరియు తల్లిదండ్రుల ప్రోత్సాహానికి ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు.ఈ విజయాలు ఆదర్శ పాఠశాల గర్వకారణమై, భవిష్యత్తులో మరిన్ని రాష్ట్ర, జాతీయ స్థాయి విజయాలకు పునాది వేస్తాయని ఆయన అన్నారు. "క్రీడ అంటే కేవలం గేమ్ కాదు ు అది మన క ృషి, క్రమశిక్షణ, సంకల్పానికి ప్రతీక" అని ప్రిన్సిపాల్ గారు పేర్కొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి.

### -దళారులనుంచి రైతులను కాపాడాలి.
### -కొనుగోలు కేంద్రాలు లేక తక్కువ ధరలకే మొక్కజొన్నను దాన్యాన్ని అమ్ముకుంటున్న రైతన్నలు ప్రభుత్వం ఆదుకోవాలి
### - జడ్పిటిసి సోమల సుధాకర్



**కొత్తపల్లి – నంది పత్రిక :** మండలంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని జెడ్పిటీసీ సోమల సుధాకర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. మండలంలో సుమారు 4 వేల హెక్టార్ల దాక రైతులు ఖరీఫ్ సీజన్ కు మొక్కజొన్న పంటలను వేసుకొన్నారన్నారు. మొక్కజొన్న పంటల కాలం పూర్తి కావడంతో కోతలు ప్రారంబించారన్నారు. కోతలు కోసుకున్న ధాన్యాన్ని అమ్ముకొనేందుకు కోనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వం మద్దతు ధర రూ.2400 క్వింటాలుకు కేటాయించిందన్నారు. కాకపోతే దళారులు రూ.1800 నుంచి 1900లోపు కొనుగోలు చేస్తూ రైతులను నట్టేముంచు తున్నారన్నారు. ఇప్పటికే అధిక వర్షాలతో దిగుబడి తగ్గడంతోపాటు దళారుల దండా ఎక్కువైం దన్నారు. కొనుగోలు కేంద్రాలు లేక తక్కువ ధరలకే మొక్కజొన్న దాన్యాన్ని రైతులు అమ్ము కుంటు న్నారన్నారు. దళారులనుంచి రైతన్నలను ప్రభుత్వమే ఆదుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రా లు ఏర్పాటు చేయాలని జిల్లా వ్యవసాయాధికారులు, ఏడీఏ. ఏఓలను అడిగామన్నారు. వారు మార్క్ ఫ్రెడ్ వారికి సిఫారస్సు చేసి కొనుగోలు ఏర్పాటు చేస్తామని అంటున్నారు తప్ప ఆచరణలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలేదని అన్నారు.ప్రభుత్వమేరైతులనుఆదుకోవాలని కోరారు.

# మా ఇంటి కల ఇక నెరవేరదా? అంటున్న జగనన్న కాలనీ వాసులు

### జగనన్న కాలనీ సందర్శించిన ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ సభ్యులు



**పోరుమామిళ్ల అక్టోబర్ 14 (నంది పత్రిక ):** కడప జిల్లా బద్వేల్ తాలూకా పోరుమామిళ్ల మండలంలోని కాలవ కట్ట దగ్గర జగనన్న కాలనీ ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ సభ్యులు సందర్శించడం జరిగినది. గత ప్రభుత్వము నిర్మించిన ఈ గ ృహాలు అసంపూర్తిగా ఉన్నాయి ఇక్కడ మొత్తము 76 ఇల్లు ఉన్నాయి ఎవరు కూడా ఇక్కడ సంసారం లేరు ఈ ఇల్లు కట్టేరే కానీ ఇక్కడ ఒక భయానక వాతావరణంగా తయారయింది. ఒక అడవిలో ఉన్నట్లుగా కంపచెట్లు రకరకాల చెట్లతో కట్టిన ఇల్లే కనపడకున్నటువంటి చెట్లు పెరిగిపోయాయి. కరెంటు సౌకర్యం గాని రోడ్డు సౌకర్యం కానీ వాటర్ సౌకర్యం గాని ఇక్కడ ఏవి సరిగా లేవు ప్రజలకు ఏవి అందుబాటులో లేవు ఇక్కడ 76 ఇల్లు లబ్ధి పొందిన వాళ్లు వాళ్ల ఊర్లోనే ఉన్నారు . ఇక్కడికి వచ్చి సంసారం చేసే పరిస్థితి లేదు. ఎందుకంటే సరైన వసతులు లేవు ఏ రాత్రి ఏమి జరిగినా కూడా ఏది ఇక్కడ అందుబాటులో లేదు కనీసం ఈ ప్రభుత్వము అయినా ఇలాంటి కానీలను సంబంధిత అధికారులతో పరిశీలించి ప్రజలకు సౌకర్యమైనవంతమైన వసతులు కల్పించి లబ్ధిదారులకు అప్పగించ వలెను . కూటమి ప్రభుత్వం చూసి చూడనట్లు ఉండకుండా హౌసింగ్ బోర్డు సంబంధించిన డిపార్ట్మెంటును ప్రతి కాలనీకి పంపించి తగిన వసతులు కల్పించి లబ్ధిదారులకు అప్పగించవలనని ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ సభ్యులు సెక్రెటరీ ఫణి రావు, ప్రెస్ సెక్రటరీ ప్రవీణ్, జాయింట్ సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి కోరుతున్నారు. ప్రతి రాజకీయవేత్త ఎలక్షన్ ముందు ప్రతి ఇంటి ప్రతి మనిషికి ఓ ఇల్లు అని వాగ్దానాలు చేస్తారు కానీ వాళ్ల సీటు వాళ్లకు వచ్చిన తర్వాత ప్రజలను పట్టించుకోకుండాన వారి సీటును కాపాడుకుంటారు. కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వ ఖజానాను దుర్వినియోగం చేయకుండా ప్రజల సౌకర్యాలతో కాలనీని సంబంధిత అధికారులు త్వరగా పూర్తి చేసి లబ్ధిదారులకు ఇవ్వవలసిందిగా కోరడమైనది.

# కల్తీ మద్యం కేసు పై సిబిఐ విచారణ జరిపించాలి

### పోతిరెడ్డి నాగార్జున రెడ్డి డిమాండ్



**పోరుమామిళ్ల అక్టోబర్ 14(నంది పత్రిక ):** అన్నమయ్య జిల్లా మొలకలచెరువు సమీపంలో బయటపడిన కల్తీ మద్యం ఫ్యాక్టరీతో రాష్ట్ర రాజకీయాల్లో కలకలం రేగింది. ఈ ఘటనలో కోట్ల రూపాయల విలువైన కల్తీ మద్యం స్వాధీనం కాగా, అక్కడ పనిచేస్తున్న బీహార్ కూలీలు అదుపులోకి తీసుకున్నారు.ఈ నేపథ్యంలో మాజీ పంచాయతీ రాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి మాట్లాడుతూ "కల్తీ మద్యం వ్యవహారంపై ఈ ప్రభుత్వానికి నిజమైన చిత్తశుద్ధి ఉంటే సిబిఐ విచారణకు ఆదేశించాలి" అని డిమాండ్ చేశారు.టిడిపి ఇన్‌చార్జ్ జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో అద్దేపల్లి జనార్దన్‌రావుకు టిడిపి పెద్దల లింకులు ఉన్నాయన్న ఆరోపణల నేపథ్యంలో, పెద్ద నాయకులు భయంతో హడలిపోతున్నారని ఆయన పేర్కొన్నారు. ఆఫ్రికా నుంచి తిరిగి వస్తూ జనార్దన్‌రావు ఫోన్ పోయిందని చెప్పడం కూడా అనుమానాలకు తావిస్తోందని వ్యాఖ్యానించారు.నాగార్జున రెడ్డి ఇంకా మాట్లాడుతూ "ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నెల్లూరులో చేసిన వ్యాఖ్యలు చూస్తే, నకిలీ మద్యం తయారు చేసిన వారిపై ఆగ్రహం చూపినట్లుగా కనిపిస్తున్నప్పటికీ, వాస్తవానికి పెద్ద నాయకుల బండారం బయటపడకుండా మాయచేస్తున్నట్టుగా ఉంది. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం, ఏలూరులో పట్టుబడిన కల్తీ మద్యం రాష్ట్రవ్యాప్తంగా సరఫరా అయినట్లు స్పష్టమవుతోంది" అని అన్నారు. "సిట్ విచారణతో అసలైన నిందితులు బయటపడతారనే భయంతో అమాయకులపై కేసును పక్కదోవ పట్టించడానికి కుట్ర జరుగుతోంది. అందుకే ఈ వ్యవహారాన్ని సిబిఐ చేత విచారింపజేయడం ద్వారానే నిజాలు వెలుగులోకి వస్తాయి" అని ఆయన స్పష్టం చేశారు.

# వరిలో సస్యరక్షణ చర్యలు

**బండి ఆత్మకూరు నంది పత్రిక అక్టోబర్ 14:** అకాల వర్షాలకు పంట పొలాల్లో నీరు నిలవడంతో చీడపీడలు పురుగు ఉధ ృతి పెరిగే అవకాశం ఉందని బండి ఆత్మకూరు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ మంగళవారం తెలిపారు. రైతులు అప్రమత్తమై వెంటనే సస్య రక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. మండలంలో కురిసిన 16.8 %ఎ% వర్షపాతానికి తుఫాను ప్రభావం వలన నేలకొరిగిన జడలు కట్టుకోవాలని అన్నారు. వర్షపు నీరు నిలవడంతో వరికి సోకే తెగుళ్లు వివిధ రకాల పురుగులతో అప్రమత్తంగా ఉండాలని తెగుళ్ల బారిన పడిన పంటలను కాపాడుకునేందుకు పలు నివారణ సూచనలను ఏవో వివరించారు. వరి పంటకు తెగులు రాకుండా నివారించడానికి పొలంలో నీరు నిలవకుండా డ్రైనేజీని మెరుగుపరచాలని అన్నారు. తెగులు సోకిన మొక్కలను తొలగించాలని, సరైన సమయంలో పురుగు మందులు వాడాలని, విత్తన శుద్ధి చేయాలని, మరియు అగ్గి తెగులు సుడిదోమ ఉల్లికోడు తెగులు వంటివి ఆశించకుండా తగిన సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని రైతులకు సూచించారు. ఎండాకు తెగులు నివారణకు ప్రాప్తి కొనజోల్ ఒక మిల్లీలీటరు లేదా హెక్సా కొనజోల్ రెండు మిల్లీలీటర్లు లేదా వాలిడా మెషిన్ రెండు మిల్లీలీటర్లు మోతాదులో లీటర్ నీటికి కలిపి పొలంలో నీరు మొత్తం తీసివేసి మొదళ్లు బాగా తడిచేలా పిచికారి చేయాలని అన్నారు.

**పొడతెగులు మాని పండు తెగులు** ఈ తెగులు పంట పుష్పించే దశలో ఆశిస్తుందని అన్నారు. అండాశయం ఆకుపచ్చ రంగు ముద్దగా మారిన తర్వాత గింజలన్నీ పసుపు రంగు ఉండ లాగా మారి పంట దిగుబడి తగ్గుతుందని అన్నారు. నివారణకు హెక్సా కొనజోల్ రెండు మిల్లీలీటర్లు లేదా ట్రాఫిక్ కొనుగోలు ఒక మిల్లీలీటర్లు లేదా వాలిడా మెషిన్ 2 మిల్లీలీటర్లు మోతాదులో ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని అన్నారు. అలాగే మోనోక్రోటోఫాస్ రెండు మిల్లీ లీటర్ల మోతాదులో లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని అన్నారు.

**ఉల్లికోడు** ఉల్లికోడు శోభకు ముందే వరి పంట నాటిన 10 నుంచి 15 రోజుల వ్యవధిలో ఎకరాకు 10 కిలోల కార్బోహైరాన్ లేదా 6కిలోల పో రేట్ గుళికల మందు వేయాలని అన్నారు. వరిలో దోమపోటు నివారణకు నారు నాటే సమయంలో ప్రతి రెండు మీటర్లకు 20 సెంటీమీటర్లు బాటలు వదిలి నాటు వేసుకోవాలని అన్నారు. దోమ పోటు సుడిదోమ గుర్తించిన వెంటనే ఎసిఫేట్ ఒకటి పాయింట్ ఐదు గ్రాములు లేదా ఇమిడా క్లోఫ్రైడ్ 2.2 మిల్లీ లీటర్ల మోతాదులో లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని ఏవో విజ్ఞప్తి చేశారు ఈ



కార్యక్రమంలో ఏవో తో పాటు వ్యవసాయ విస్తరణ సిబ్బంది అశోక్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## రాయలసీమ సమస్యలతో మోడీకి ఘన స్వాగతం

### రాయలసీమ డిక్లరేషన్ పేరుతో మోసం చేసిన బీజేపీ

### విద్యార్థి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు ఇమిడి లక్ష్మణ్ సాయి




**డోన్, అక్టోబర్ 14.** రాయలసీమ ప్రాంత అభివ ృద్ధి పేరుతో బీజేపీ పార్టీ చేస్తున్న మోసాన్ని రాయలసీమ ప్రజలు, మేధావులు, యువత ప్రశ్నించాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు ఇమిడి లక్ష్మణ్ సాయి పిలుపునిచ్చారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వారు మాట్లాడుతూ రాయలసీమ వెనుకబాటు సమస్యలు దేశ ప్రధాన మంత్రి మోడీకి తెలియవా? అని ప్రశ్నించారు. బీజేపీ రూపొందించిన “రాయలసీమ డిక్లరేషన్” పేరు తో ప్రజలను మోసం చేసి ఓట్లు దండుకున్న పార్టీగా బీజేపీ నిలిచిందని ఆయన తీవ్రంగా విమర్శించారు. 1990%––%91లో రాయలసీమ అభివ ృద్ధి కోసం బీజేపీ పాదయాత్ర చేపట్టినా, ఇప్పటి వరకు ఈ ప్రాంతానికి ఎటువంటి ప్రయోజనం కలగలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 14 పాయింట్ల రాయలసీమ డిక్లరేషన్ పేరిట నాలుగు జిల్లాల్లో మీటింగ్‌లు నిర్వహించి ప్రజలను మోసం చేశారని, ప్రాంత అభివ ృద్ధిని పూర్తిగా మరిచిపోయారని విమర్శించారు. అలాగే జీఎస్టీ ప్రవేశపెట్టింది, పెంచింది, తగ్గించింది కూడా బీజేపీనే అని గుర్తు చేస్తూ, “అయితే దానికి పండగ ఎందుకు?” అని ప్రశ్నించారు. రాయలసీమలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేస్తామని మోడీ గారు ఈనెల 16న జరగబోయే జీఎస్టీ సభలో హామీ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

## శ్రీశైలంలో ప్రధాని పర్యటన సందర్భంగా శ్రీశైల క్షేత్రంలోనికి ప్రవేశించు ప్రతి వాహనాన్నిక్షుణ్ణంగా తనిఖీ చేస్తున్న పోలీస్ అధికారులు....

### నల్లమల్ల అడవులలో తనిఖీలు ముమ్మరం చేసిన స్పెషల్ పార్టీ, గ్రేహౌండ్స్ సిబ్బంది...







**శ్రీశైలం ప్రతినిధి అక్టోబర్ 14(నంది పత్రిక)** అక్టోబర్ 16వ తేదీన నంద్యాల జిల్లాలోని శ్రీశైలంనకు ప్రధాని పర్యటన ఉన్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షెరాన్ గారి ఆదేశాలమేరకు శ్రీశైల క్షేత్రంలోకి ప్రవేశించే ప్రతి వాహనాన్ని క్షుణ?ంగా తనిఖీలు చేయడం జరుగుతుంది. ఇది 24/7 కొనసాగుతుంది. స్పెషల్ పార్టీ సాయుధ బలగాలు శ్రీశైల క్షేత్రం చుట్టుపక్కల గల నల్లమల అడవులలో కూంబింగ్ నిర్వహించడం జరుగుతుంది. ప్రధాని పర్యటించి ప్రాంతాలలో రోడ్డు మార్గంలయందు రోడ్డు ఓపెనింగ్ పార్టీ సిబ్బంది హ్యాండ్ హెల్డ్ మెటల్ డిటెక్టర్ సహాయంతో మరియు పోలీస్ జాగిలాలతో సెర్చ్ ఆపరేషన్స్ నిర్వహించడం జరుగుతుంది. గుడి పరిసరాలలో ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా గారి ఆధ్వర్యంలో క్యూలైన్లు, భక్తులు వేచి ఉండు కంపార్ట్మెంట్లు, పుష్కరిణి, మాడావీధులు,గుడి పరిసరాలలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయడంతో పాటు వాచ్ టవర్లలో(రూప్ టాఫ్ )సిబ్బందిని నియమించి బైనాక్యులర్ ద్వారా నిఘా కట్టుదిట్టం చేయడం జరిగింది. శ్రీశైల క్షేత్రం నందు అన్ని డార్మెంటరీలు,సత్రాలలో బస చేయుచున్న వ్యక్తుల వివరాలను క్షుణ?ంగా పరిశీలించడంతో పాటు కొత్త వ్యక్తులపై అనుమానాస్పద వ్యక్తులపై అనునిత్యం నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ తనిఖీలు నిరంతరం కొనసాగడం జరుగుతుంది.



## పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగు యూనిట్లు స్థాపనకు సింగిల్ విండో ద్వారా త్వరితగతిన అనుమతులు మంజూరు చెయ్యాలి.

### జిల్లా సమగ్ర అభివృద్ధికి నూతన పెట్టుబడిదారులను ఆకర్షించేలా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి. ఒక కుటుంబంలో ఒకరిని పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దాలి. జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...



**ఏలూరు,చీఫ్ బ్యూరో అక్టోబరు 14నంది పత్రిక:** జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా పరిశ్రమలు, ఎగుమతులు ప్రోత్సాహక కమిటి సమావేశాన్ని జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ, జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, సంబంధిత శాఖల అధికారులతో కలసి జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన ప్రగతిని, పెండింగ్లో ఉన్నవి, భవిషత్తు కార్యాచరణను శాఖలు వారీగా సుదీరంగా సమీక్షించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లా గిరిజన ప్రాంతాల్లో పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగు యూనిట్లు ఎక్కువగా స్థాపించుటకు ప్రత్యేక ద ృష్టి పెట్టాలని, గిరిజన యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెండుగా కల్పించాలన్నారు. ఐటిడిఏ గిరిజన ఉత్పత్తులను మరింత పెంచి, నాణ్యత, అందమైన ప్యాకింగులు, మార్కెటు సౌకర్యం కల్పించి గిరిజనులకు అధిక లాభాలను వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగు యూనిట్లు 200 మంజూరు కాగా ఈ సంవత్సరం 165 లక్ష్యం కాగా, వచ్చే సమావేశానికి 100 యూనిట్లు తగ్గకుండా ప్రారంభించేలా చర్యలు తీసుకుని, అందుకు సంబంధించిన ఫొటోస్, నివేదికను అందజేయాలని ఆదేశించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఇండస్ట్రియల్ పార్కులు నిర్మాణాలు వేగవంతం చెయ్యాలని, ఇంకా నిర్మాణంలో ఉన్నవి ఈ నెల చివరినాటికి పూర్తి చెయ్యాలని ఆదేశించారు. సింగిల్ విండో పథకం ద్వారా త్వరితగతిన అనుమతులు ఇవ్వాలని, అలాగే మంజూరు చేసిన ప్రతి యూనిట్ ప్రారంభించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఎళీళీణాలు మంజూరులో ప్రత్యేక ద ృష్టి సారించాలని, దీరకాలికంగా పెండింగ్లో ఉన్న రుణాలను క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను పరిష్కరించాలన్నారు. పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగు యూనిట్లు, టూరిజం, వ్యవసాయ అనుబంధ రంగాలు, ఆక్వా రంగాలలో నూతన వరవడులు గుర్తించి ప్రైవేటు పెట్టుబడులు ఆకర్షించేలా జిల్లా అభివ ృద్ధికి తోడ్పడాలని సూచించారు. ప్రైవేటు పెట్టుబడిదారులను ఆహ్వానించి ప్రభుత్వం నుండి వారికి కావలసిన సౌకర్యాలు, సహాయం అందించడం కోసం వారితో పెద్ద ఎత్తున ఈ నెలాఖరులోగా సమావేశాలు ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చెయ్యాలని అధికారులు ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో ఐటిడిఏ పివో కె.రాములు నాయక్, జిల్లా పరిశ్రమలు తనిఖీ అధికారి కె.క ృష?మూర్తి, జిల్లా పరిశ్రమలు కేంద్ర జియం పి.సుబ్రహ్మణ్యేశ్వర రావు, ప్రాంతీయ కాలుష్య నియంత్రణ మండలి ఇఇ కె.వెంకటేశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.పి.జె.అమ ృతం, జిల్లా స్కిల్ డెవలప్మెంటు అధికారి యన్. జితేంద్రబాబు, జిల్లా మత్స్యశాఖ డిడి బి.నర్సయ్య, జిల్లా ట్రాన్స్ పోర్టు అధికారి యస్.బి.శేఖరు, వివిధ శాఖల అధికారులు, పరిశ్రమలు సేఫ్టీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గో బ్యాక్ నరేంద్ర మోడీ.. సీపీఐ, సీపీఎం నిరసన




**బనగానపల్లె అక్టోబర్ 14 నందిపత్రిక** ఈ నెల 16న ఉమ్మడి కర్నూలు జిల్లా పర్యటన కు వస్తున్న భారత ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనను వామపక్షాలు తమ నిరసన ద్వారా వ్యతిరేకించాయి. నరేంద్రమోడీ గో బ్యాక్ అంటూ బనగానపల్లె లో మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వామపక్షాల నాయకులు మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ . రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, విభజన హామీలు,రాయలసీమ ఉత్తరాంధ్రలకు ప్రత్యేక ప్యాకేజీ, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని కడపజిల్లా లో ఉ క్కు పరిశ్రమ ప్రారంభం చేయాలని. సిద్దేశ్వరం అలుగునిర్మానం చేపట్టాలని డిమాండ్ చేశారు. అదేవిదంగా ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేయడం ప్రభుత్వ సంస్థల ప్రైవేటుపరం ఆపాలని రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పీఎం నరేంద్ర మోడీ పర్యటన ను అడ్డుకుంటామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి శివయ్య సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఏ సుబ్బారెడ్డి సిపిఎం నాయకులు సుబ్బయ్య ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి పి. ఎర్రిస్వామి సిపిఐ మండల సమితి శివ నాగయ్య, ఖాదర్, సుబ్రహ్మణ్యం సిపిఐ నాయకులు గంగన్న సిపిఎం నాయకులు దస్తగిరి వామపక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హిందువుల మనోభావాలు దెబ్బతీయకండి,



### దేవాళయాల జోలికి వెళ్లకండి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి జోక్యం తో రైల్వే స్టేషన్ సమీపంలో సద్దుమణిగిన ఆలయాల సమస్య

**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 14 . (నంది పత్రిక ):**ప్లీజ్ హిందువుల మనోభావాలు దెబ్బతీయకండి, ఆలయాల జోలికి వెళ్ళకండి, ఎవరూ ఫిర్యాదు చేయకున్నా ఆలయాల పైకప్పు ఎలా తొలగిస్తారు, బాటసారులకు ఇబ్బంది లేకుండా ఉన్న సమూహ ఆలయాలు తొలగించాలని మీకు ఆలోచన ఎందుకు వచ్చింది, దేవుళ్ళకు నిత్యం సేవచేసే ప్రభుత్వ ఉద్యోగి టీచర్ నారాయణను రైల్వే స్టేషన్ లో ఒక రోజంతా ఎలా నిరరేదిస్తారు అంటూ రైల్వే అధికారులను నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ఫోన్ ద్వారా క్లాస్ పీకారు. మంగళవారం నంద్యాల రైల్వే స్టేషన్ కు నూనెపల్లి నుంచి వచ్చే రహదారి పక్కన ఉన్న వినాయక గుడి, నాగుల కట్ట శ్రీవల్లి సమేత సుబ్రహ్మణ్యం స్వామి, పరమేశ్వరుడు, శ్రీ వెంకటేశ్వరస్వామి, సాయిబాబా, శ్రీ లక్ష్మి నరసింహ స్వామి, శ్రీ రాఘవేంద్ర స్వామి, నవగ్రహ చిన్న మండపాలు పూర్వం నుంచి ఏర్పాటు చేసుకొని మూలసాగరం, నూనెపల్లి, సాయిబాబా నగర్, ఎం ఎస్ నగర్, తదితర కాలనీల భక్తులు పూజలు చేసూకుంటూ తమ మొక్కుబడులు తీర్చుకీంటున్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడు నారాయణ, వారి మిత్ర బ ృందం ఈ సామూహిక చిరు ఆలయాల్లో ప్రతి పండుగ ఘనంగా జరుపుకొని అటు వెళ్లే బాటసారులకు అన్న ప్రసాద వితరణ చేస్తూ వస్తున్నారు. ఉన్నట్టుండి నంద్యాల రైల్వే డివిజనల్ ఓ అధికారీ ఇక్కడ ఈ ఆలయాల గోల ఎలా, వెంటనే వాటిని తీసివేయండి అంటూ నంద్యాల రైల్వే పోలీసులకు ఆదేశాలు ఇవ్వడం, సోమవారం రాత్రి ఆలయాల పర్యవేక్షకుడు నారాయణను రైల్వే పోలీసులు అదుపులోకి తీసుకొని ఆలయాలపై ఉన్న రేకులు ఉటాహుటిన తొలగించారు. ఇది తెలుసుకున్న నూనెపల్లి, మూలసాగరం, రైల్వే స్టేషన్ ప్రాంతం లోని కాలనీల ప్రజలు, హిందూసంఘాల ప్రతినిధులు సుమారు మూడు వందల మంది ఆలయాల వద్దకు చేరుకొని ఎవరికీ ఇబ్బంది లేని మా ఆలయాలు ఎందుకు తొలగిస్తున్నారని రైల్వే పోలీసులు, అధికారులతో వాదనకు దిగారు. రాష్ట్రీయ ధర్మ రక్షా దళ్ నంద్యాల జిల్లా అధ్యక్షులు ఎన్. పి.నవీన్ గౌడ్, చింతలపల్లి వాసు తదితరులు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి ఫోన్ ద్వారా సమస్య తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి రైల్వే అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, దేశ ప్రధాని నంద్యాల జిల్లాకు వస్తున్న సమయంలో ఇలాంటి సరైనవి కాదని, భక్తుల మనోభావాలు కాపాడాలని, తొలగించిన రేకుల షెడ్ వెంటనే వేయాలనీ, పూర్వం నుంచి ఉన్న ఆలయాలు అలాగే యధావిధిగా ఉండేలా రైల్వే అధికారులు చూడాలని కోరడంతో రైల్వే అధికారులు వెనక్కు వెళ్లడంతో సమస్య సద్దుమణిగింది.

దీంతో హిందూ సంఘాల ప్రతినిధులు కౌన్సిలర్ ఖండే శ్యాంసుందర్ లాల్, చింతలపల్లి వాసు, శేష సాయి, రంగస్థల కళాకారుడు శివరామిరెడ్డి, కన్నయ్య, బసవరాజు, రాం ప్రసాద్, నాగదీప్, నాగభూషణం, చందు తదితరులు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి ధన్యవాదములు చెప్పారు.

## రిటైర్డ్ టీచర్ నేత్రదానం....

**కర్నూలు నంది పత్రిక.....** కర్నూల్ నగరంలోని లక్ష్మీ నగర్ కు చెందిన రిటైర్డ్ టీచర్ రూపనగుడి నీలవేణి 76 వయస్సు ఆరోగ్య సమస్యతో ఈ ఉదయం మ ృతి చెందగా మానవతా సభ్యులు కుటుంబ సభ్యులను నేత్ర దానం గురించి అవగాహన కలిగించగా సమ్మతించిన కుటుంబ సభ్యులు రెడ్ క్రాస్ సంస్థకు నేత్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మానవతా మహిళా విభాగం కన్వీనర్ యాని ప్రతాప్,మాజీ అధ్యక్షులు అపర? శోభన్ బాబు లు గాకుటుంబ సభ్యులు పాల్గొన్నారు. గతంలో వీరు సి.క్యాంప్ నందలి గర్ల్స్ హైస్కూల్లో టీచరుగా పనిచేయడం జరిగింది.



## వరి సాగు సస్యరక్షణ అవగాహన కార్యక్రమం..

**వెలుగోడు, అక్టోబర్ 14 (నంది పత్రిక):** క ృషి విజ్ఞాన కేంద్రం యాగంటిపల్లి ఆధ్వర్యంలో, ఎస్.సి. సబ్‌ప్లాన్‌లో భాగంగా వెలుగోడు గ్రామంలో వరి రైతుల కోసం సస్యరక్షణపై శిక్షణ మరియు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందరరేగా క ృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డా. ధనలక్ష్మి మాట్లాడుతూ, ఇటీవల కాలంలో పురుగుమందులు మరియు తెగులు మందులను అధిక మోతాదులో వాడటం వల్ల విషతుల్యమవుతోందని, దాంతో మానవ ఆరోగ్యం దెబ్బతింటోందని సూచించింది. సరైన, అవసరానికి తగ్గ మోతాదులోనే మందులు వాడటం ద్వారా ధాన్యంలో రసాయన అవశేషాలను తగ్గించాలని సూచించింది. ప్రతి రైతు ఈ నైపుణ్యాన్ని సాధించాలని ఆమె కోరింది.

భూ విజ్ఞాన శాస్త్రవేత్త శ్రీ కె.వి. రమణయ్య మాట్లాడుతూ, వరి పంటను పదేపదే ఒకే పొలంలో వేయడం వల్ల భూమి చౌడుబారుతుందని, గంధక శాతం అధికమవుతుందని తెలిపారు. అలాంటి పొలాలలో 20-20-0-13 వంటి మందులను వాడరాదని, ప్రతి రెండు సీజన్‌లకు ఒకసారి ఎకరానికి 20 కిలోల జింక్ సలేఫేట్ వేయడం ద్వారా జింక్ లోపాన్ని నివారించవచ్చు సూచించారు.సస్యరక్షణ శాస్త్రవేత్త డి. బాలరాజు మాట్లాడుతూ, వరిలో వచ్చే తెగులు మరియు పురుగుల నివారణకు రసాయన మందులకు బదులుగా జీవ కీటక మరియు జీవ శిలీంద్రనాశనులను వాడుకోవాలని అన్నారు. పేర్కొన్నారు. నారు నాటే ముందు ఎన్‌పీకే సూక్ష్మజీవుల మిశ్రమం మరియు సూడోమోనాస్ మిశ్రమాన్ని నారుమడిలో కలిపి, నారు కట్టలను 15 నిమిషాలు ఆ మిశ్రమంలో ముంచి నాటితే పంట ద ృఢంగా, ఆరోగ్యంగా పెరుగుతుందని వివరించారు. తదుపరి, అగ్గి తెగులు, పొడ




తెగులు, ఎండు తెగులు, కండం కుళ్ళు తెగుళ్ల నివారణకు సూడోమోనాస్ జీవ శిలీంద్రనాశని ప్రతి 20 లీటర్ల పంపు నీటికి 100 మిల్లీల చొప్పున రెండు సార్లు పిచికారి చేయాలని సూచించింది. ప్రదర్శన క్షేత్రాలను రైతులతో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో వెలుగోడు మండల వ్యవసాయ అధికారిణి స్వాతి , నంద్యాల డీఆర్సీ నుండి ఉమా మహేశ్వరి , అలాగే వివిధ గ్రామాల నుండి వచ్చిన 70 మంది వరి రైతులు పాల్గొన్నారు.

# ట్రంప్ వేసే టారిఫ్ లపై మోడీ మౌనం వీడాలి

## -సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె. ప్రభాకర్ రెడ్డి




నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 14 . (నంది పత్రిక ):అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్ నాటి నుండి నేటి వరకు ప్రతిరోజు ఏదోరకంగా ఇతర దేశాల పైన ముఖ్యంగా భారతదేశం పై అనేక రకాల టారిఫ్ లను పెద్ద ఎత్తున విధించడం జరుగుతుందని అయితే మోడీ ప్రభుత్వం ట్రంప్ చేసే దాడి పైన మాట్లాడకుండా ఏదో ఒక సందర్భంలో ఇద్దరూ ప్రాణమిత్రులను అంటూ పొగుడుకుంటూ భారతదేశ ప్రజల అభివృద్ధిని విస్మరించడం సరైనది కాదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే ప్రభాకర్ రెడ్డి అన్నారు. స్థానిక సిపిఎం జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి ఏసురత్నం అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ నాగరాజు,యేసు రత్నం, నాగేశ్వరరావు,నరసింహ నాయక్ రామచంద్రుడు లతోపాటు జిల్లా కమిటీ సభ్యులు రణధీర్ రత్నమయ్య లక్ష్మణ్ నరసింహ బాల వెంకట్ నక్కి శ్రీకాంత్ ఎం రమేష్ నాయక్ మధు శేఖర్ ఎం సుధాకర్ పి సుధాకర్లు పాల్గొనడం జరిగింది. అనంతరం సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ అనేక ఇబ్బందులు పడుతున్నారని ముఖ్యంగా హెచ్ వన్ బి వీసా లక్ష డాలర్ ధరలకు పెంచడం వలన అమెరికాకు వెళ్లాలంటే దాదాపు కోటి రూపాయలు అయ్యే అవకాశం ఉందని దీనివలన అక్కడ ఉద్యోగం కావాలని కోరుకున్న వాళ్ళందరికీ నిరాశే మిగులుతుందని అదేవిధంగా అక్కడ జీవనం సాగించ వారిపైన రోజురోజుకు దాడులు పెరిగిపోతున్నాయని దాడులు చేపట్టిన వారిపైన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గమని, అదే విధంగా దేశ ప్రజల పైన టారిఫ్లను పెద్ద ఎత్తున పెంచి మన రాష్ట్రంలో ఉన్న వ్యవసాయం పైన వస్త్ర పరిశ్రమల పైన పెద్ద ఎత్తున భారం పడడం వలన కార్మికుల కు రైతులకు చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని వీటి పైన ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఏమాత్రం మాట్లాడకుండా ఉండడం సరైనది కాదని మోడీ పాలస్తీనా ఇజ్రాయిల్ దాడిని నేనే ఆపానని వాళ్ళ పైన శాంతిని చేకూర్చడంలో ప్రధాన పాత్ర నాదేనంటూ చెప్పడం దానికి వత్తాసుగా మోడీ అభినందించడం ఒకరినొకరు పొగుడుకోవడం సరిపోతుంది తప్ప దేశ ప్రజలను నాశనం చేసేటువంటి వాటిపైన మాట్లాడకుండా స్నేహాన్ని బలపరుచుకుంటూ దేశ ప్రజలను నాశనం చేసేటటువంటి విధానాలను వ్యతిరేకించకుండా ఉండడం చాలా దుర్మార్గమని దేశ ప్రజలంతా ఆలోచిస్తున్నారని అన్నారు అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాక ముందుకు ఇచ్చిన హామీలను పూర్తిగా నెరవేర్చామని గొప్పలు చెప్పుకుంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందని ముఖ్యంగా అమరావతిని ప్రపంచ గర్వించే స్థాయికి తెస్తామని చెప్తూ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో కూరుకు పోయేలా చేస్తూ ఉందని అరచేతుల్లో వైకుంఠం చూపించే విధంగా కూటమి పార్టీల పాలన ఉందని,ట్రంప్ టారిఫ్ లపై మోడీ గారిని మాట్లాడమని చెప్పేలా ధైర్యం చేయడం లేదని కనీసం ప్రయత్నం కూడా చేయడం లేదని నంద్యాల కర్నూలు జిల్లాకు వస్తున్న సందర్భంగా ఏ విధంగా జిఎస్టి సభను సక్సెస్ చేయాలని ప్రయత్నం తప్ప జిఎస్టిని తెచ్చింది ఎవరు? ఎన్ని లక్షల కోట్లు వసూలు చేశారు ప్రజలు ఏ విధంగా గత ఎనిమిదేళ్ల కాలంలో జిఎస్టి ద్వారా చాలా నష్టపోయారని, ప్రజలకు వివరించే కార్యక్రమం సిపిఎం పార్టీగా రాబోయే కాలంలో చేపడతామని ప్రతి ఇంటికి వెళ్లి జిఎస్టి పైన ప్రజల్లో విస్తృతమైన అవగాహన కల్పించేలా ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాలని ప్రతి కార్యకర్త అంతా కలిసి దిశా నిర్దేశం చేయాలి అని అన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేసిన ఎన్ఎండి ఫిరోజ్



నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 14 . (నంది పత్రిక ):నంద్యాల స్థానిక 7 వ వార్డు నందు వార్డ్ ఇంచార్జ్ సైలాబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వార్డులో ఇంటింటికి తిరిగి స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కుల మతలకు అతీతంగా సూపర్ సిక్స్ పథకాలు అందరికీ అందజేస్తున్నామని, అదేవిధంగా 'క్యూఆర్ కోడ్ సౌకర్యంతో కూడిన ఈ కార్డును స్కాన్ చేయడం ద్వారా లబ్ధిదారుడు సరుకులు తీసుకున్న వివరాలు వెంటనే ప్రభుత్వానికి చేరుతాయిని . దీంతో పంపిణీలో పారదర్శకత పెరుగుతుందని. పోర్టబిలిటీ విధానం ద్వారా రాష్ట్రంలో ఎక్కడైనా రేషన్ తీసుకునే వెసులుబాటు కల్పించాం.' పేర్కొన్నారు. ప్రజలకు జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాలను అందించడంలో ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది :- ఎన్ఎండి ఫిరోజ్. నంద్యాల స్థానిక 7 వ వార్డు నందు జీఎస్టీ తగ్గింపుపై ప్రజల్లో అవగాహన పెంచడానికి ఉద్దేశించిన ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ"సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్" అనే నినాదంతో నిర్వహించిన కార్యక్రమం ప్రజల చైతన్యం నింపుతుందన్నారు . పన్ను శ్లాబులను 5% మరియు 18% శాతానికి తగ్గించడం ద్వారా సామాన్య, మధ్యతరగతి ప్రజలకు, ముఖ్యంగా పండుగల సీజన్‌లో, భారీ ఆర్థిక ఊరట లభించిందని తెలిపారు.



# నకిలీ నీటితో ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం

ప్రస్తుత జీవన విధానంలో స్వచ్ఛమైన తాగునీరు మనిషి మౌలిక హక్కు మాత్రమే కాదు, ఆరోగ్యానికి ఆధారస్తంభం కూడా. అయితే, ఇటీవల కాలంలో పట్టణాలు, నగరాల పరిసర ప్రాంతాలలో అనుమతులు లేకుండా నడుస్తున్న నకిలీ తాగునీటి ప్లాంట్లు ప్రజారోగ్యంపై ఘోరమైన ముప్పును సృష్టిస్తున్నాయి. అనుమతి లేకుండా, పరిశుభ్రతా ప్రమాణాలను పక్కన పెట్టి వ్యాపారం చేస్తున్న ఈ సంస్థలు ప్రజల ప్రాణాలతో ఆటలాడుతున్నాయంటే అతిశయోక్తి కాదు. ఇది కేవలం చట్ట ఉల్లంఘన కాదు ౦ మన ఆరోగ్య వ్యవస్థను లోపల నుంచే దెబ్బతీసే మౌన విపత్తు. ఈ నకిలీ ప్లాంట్లలో శుద్ధి ప్రక్రియ పేరు మాత్రమే. చాలాచోట్ల రీవర్స్ ఆస్మోసిస్ వంటి శాస్త్రీయ పద్ధతులు ఉపయోగించడం లేదు. సాధారణ పంపు నీటిని రసాయనాలు, క్లోరిన్ కలిపి సీసాల్లో నింపి "మినరల్ వాటర్" పేరుతో విక్రయిస్తున్నారు. ఈ నీటిలో హానికరమైన బ్యాక్టీరియా, వైరస్‌లు, రసాయన కాలుష్యాలు, భారీ లోహాలు వంటి అనేక ప్రమాదకర మూలకాలు ఉండే అవకాశం ఎక్కువ. ఇటువంటి కలుషిత నీటిని తాగడం వలన టైఫాయిడ్, కలరా, పచ్చకామెర్లు వంటి వ్యాధులు విస్తరిస్తున్నాయి. చిన్నారులు, వృద్ధులు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు వీటి బారిన ఎక్కువగా పడుతున్నారు. ఈ నకిలీ నీరు ప్రజల ఆరోగ్యాన్ని మాత్రమే కాదు, ప్రభుత్వ వ్యవస్థపై ప్రజల నమ్మకాన్నీ దెబ్బతీస్తోంది. ఈ వ్యాపారం విస్తరించడానికి ప్రధాన కారణం అధిక లాభాల వేట. తక్కువ పెట్టుబడితో నీటిని నింపి అమ్మడం ద్వారా కోట్లు సంపాదించాలనే దురాశే దీనికి ప్రేరణ. ప్రభుత్వ పర్యవేక్షణ వ్యవస్థలో సమన్వయం లేకపోవడం, తనిఖీలు జరగకపోవడం, చట్టపరమైన లోపాలు ఉండటంతో ఈ అనైతిక వ్యాపారానికి బలమైన వెన్నుదన్నుగా మారాయి. ప్రజల్లో స్వచ్ఛమైన నీటిని గుర్తించే అవగాహన లేకపోవడంతో నకిలీ ఉత్పత్తులు సులభంగా చెలామణి అవుతున్నాయి. తక్కువ ధర అనే ఆకర్షణతో సాధారణ ప్రజలు తెలియకుండానే ఈ నీటిని కొనుగోలు చేస్తున్నారు. ఈ ముప్పును అరికట్టడానికి ప్రభుత్వం బలమైన చర్యలు చేపట్టాలి. ఆహార భద్రతా సంస్థలు, స్థానిక మున్సిపల్ సంస్థలు సంయుక్తంగా తరచుగా తనిఖీలు నిర్వహించాలి. అనుమతి లేని ప్లాంట్లను తక్షణమే మూసివేయాలి. ప్రజల ఆరోగ్యాన్ని హానిచేసిన వారిపై కఠినమైన శిక్షలు విధించి, నాన్-బెయిలబుల్ కేసులు నమోదు చేయాలి. ప్రతి తాగునీటి ఉత్పత్తి కేంద్రం భారత ప్రమాణాల సంస్థ నిర్దేశించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి. నీటి నాణ్యతా పరీక్షా ఫలితాలను ప్రతి ప్లాంటు బహిరంగంగా ప్రదర్శించాలి. ప్రజలు నకిలీ ప్లాంట్లను గుర్తించి ఫిర్యాదు చేయడానికి ప్రత్యేక హెల్ప్‌లైన్ లేదా ఆన్‌లైన్ వేదికను ఏర్పాటు చేయాలి. ప్రజల్లో అవగాహన పెంచేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టి, అసలు మినరల్ వాటర్ మరియు నకిలీ ఉత్పత్తులను గుర్తించే పద్ధతులపై స్పష్టమైన సమాచారాన్ని అందించాలి. ముగింపులో, నకిలీ మినరల్ వాటర్ ప్లాంట్ల వ్యాపారం మన సమాజం ఎదుర్కొంటున్న ఒక ప్రమాదకర వాస్తవం. ఇది కేవలం చట్టపరమైన సమస్య కాదు ౦ ప్రజల ఆరోగ్యంపై బాంబు పేల్చినట్టే. ప్రజల ప్రాణాలను కాపాడటానికి ప్రభుత్వ యంత్రాంగం కఠినమైన సంకల్పంతో ముందుకు రావాలి. స్వచ్ఛమైన నీటిని అందించడం అనేది కేవలం సేవ కాదు ౦ అది ప్రజల పట్ల ఉన్న పవిత్ర బాధ్యత.

(సి. హెచ్. ప్రతాప్)

## నకిలీ మద్యం బాటిల్ ను గుర్తించడానికి ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్..

## మద్యం ప్రియులు యాప్ ను డౌన్లోడ్ చేసుకోండి

## ఎక్సైజ్ సీఐ సతీష్, ఎస్ఐ కమలాకర్



బనగానపల్లె అక్టోబర్ 14 నందిపత్రిక మద్యం ప్రియులు మద్యం దుకాణాల వద్ద మద్యం తీసుకునే ముందు అది కల్తీ యా లేక నాణ్యమైనదా అని తెలుసుకునేందుకు ప్రభుత్వం వారు తీసుకువచ్చిన ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని బనగానపల్లె ఎక్సైజ్ సీఐ సతీష్ కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఎస్ రవికుమార్ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ప్రవేశపెట్టినటువంటి ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ప్రతి ఒక్కరూ డౌన్లోడ్ చేసుకొని మద్యం బాటిల్ ను స్కాన్ చేస్తే మద్యం బాటిల్ నాణ్యతను తెలుసుకోవడానికి వీలవుతుందని అలాగే అది కల్తీ మధ్యమా ప్రభుత్వం తయారుచేసిన మధ్యమా అన్న విషయాన్ని తెలుసుకోవడానికి వీలుగా ఈ యాప్ ను రాష్ట్ర ప్రభుత్వం తీసుకరావడం జరిగిందని సీఐ సతీష్ ఎస్సై కమలాకర్ లు తెలిపారు. కనుక మద్యం ప్రియులు ప్రతి ఒక్కరూ చరవాణిలో ప్లే స్టోర్ ద్వారా ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ డౌన్లోడ్ చేసుకుని మద్యం దుకాణాలలో కొనుగోలు చేస్తున్నటువంటి మద్యం బాటిల్ను స్కాన్ చేస్తే నాణ్యత ఉన్న బాటలా కాదా అన్న విషయం అక్కడికక్కడే తెలుస్తుందని వారు చెప్పారు. అలాగే బెల్ట్ షాపులు గాని నాటు సారా గాని అక్రమంగా అమ్ముతున్నట్లు తెలిస్తే తమకు ప్రజలు సమాచారం ఇవ్వాలని ఆ సమాచారాన్ని గోప్యంగా ఉంచి నియంత్రణ చేపడతామని సీఐ తెలిపారు. నకిలీ మద్యం అమ్మిన 8008828467,9440902589 నంబర్ల పై సంప్రదించవలసిందిగా కోరారు.

## శ్రీశైలం వచ్చే భక్తులందరికీ విజ్ఞప్తి

### -ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా శ్రీశైలం రహదారి రాకపోకలపై తాత్కాలిక ఆంక్షలు





నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 14 . (నంది పత్రిక ):ఈ నెల 16వ తేదీన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శ్రీశైలం పుణ్యక్షేత్రాన్ని సందర్శించనున్న నేపథ్యంలో, భద్రతా కారణాల దృష్ట్యా శ్రీశైలం వైపు వెళ్లే రహదారులపై తాత్కాలిక ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మరియు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ సునీల్ షెరాన్ సంయుక్తంగా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. భద్రతా ఏర్పాట్లలో భాగంగా అక్టోబర్ 16న ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు శ్రీశైలం వైపు వాహన రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమయంలో హైదరాబాద్ నుండి శ్రీశైలం వైపు ప్రయాణించే భక్తులు, అలాగే దోర్నాల మార్గం ద్వారా శ్రీశైలం చేరుకునే యాత్రికులు తమ పర్యటన ప్రణాళికలను తగిన విధంగా సవరించుకోవాలని సూచించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ట్రాఫిక్ పోలీసులు ఇచ్చే సూచనలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని విజ్ఞప్తి చేశారు. ప్రధానమంత్రి పర్యటన అనంతరం సాధారణ వాహన రాకపోకలు పునరుద్ధరించబడతాయని తెలిపారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ భక్తులందరినీ సహకారం అందించాలని కోరారు.

## సూపర్ జి యస్ టి సూపర్ సేవింగ్ కార్యక్రమసభను విజయవంతం చేయాలి



కర్నూలు నంది పత్రిక... కర్నూలు జిల్లా వేల్పులగోపాల్ మాట్లాడుతూ నన్నూరు టోల్ ప్లాజ దగ్గర జరుగు భారతదేశ గౌరవ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ సూపర్ జి యస్ టి సూపర్ సేవింగ్ కార్యక్రమసభకు వస్తున్న సందర్బంగా స్వాగతం సుస్వాగతం ప్రాంగాన్ని ఏర్పాట్లను రాష్ట్ర వైద్య విద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ బిజెపి రాష్ట్ర సంఘట ప్రధాన కార్యదర్శి మధుకర్ రాష్ట్ర అధ్యక్షులు పి వి యన్ మాధవ్ యువ మోర్చా అధ్యక్షులు సునిల్ కలసి పరిశీలించడం జరిగింది జిల్లాలోని కర్నూలు కోడుమూరు పాణ్యం అసెంబ్లీ లో ఉన్నటువంటి మండలాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు ముఖ్యనాయకుల సమావేశం పాల్గొన్నారు నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గోని విజయవంతం చేయాలన్నారు ఈకార్యక్రమంలో బెస్తఈరన్న శ్రీనివాసులు రాఘవేంద్ర రజిత విరమ్మ అనంత్ తేజోరామ్ జగదీశ్ మధన్ మోహన్ వీరప్ప రాజశేఖర్ ఓబులేసు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన జీవనోపాదుల కల్పనకు మెప్మా అధికారులు కృషి చేయాలి :జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరంచీఫ్ బ్యూరో: అక్టోబర్ 14,నంది పత్రిక పట్టణ ప్రజలకు మెరుగైన జీవనోపాదుల కల్పనకు మెప్మా అధికారులు కృషీ చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు "మెప్మా లైవ్లీ హుడ్ ప్రమోషన్ సెల్ " గోడపత్రికను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లోని ప్రజలు వివిధ వ్యాపారాల స్థాపనకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేయించుకునేందుకు "మెప్మా లైవ్లీ హుడ్ ప్రమోషన్ సెల్ " ను ఏర్పాటు చేయడం జరిగిందని దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఒక కుటుంబం, ఒక వ్యాపార వేత్త అనే నినాదంతో 51 రకాల వ్యాపార యూనిట్ లకు సంబందించిన బ్రోచర్ ను రూపొందించడం జరిగిందన్నారు. బ్రోచర్లను పట్టణ ప్రజలకు పంపిణీ చేయాలని సూచించారు. వ్యాపారం చేయుటకు అశక్తి గలవారు ఆన్లైన్లో సులువుగా దరఖాస్తు చేసుకుని, ఒక మంచి ఆదాయ మార్గాన్ని ఇచ్చే వ్యాపారాన్ని ఏర్పాటు చేసుకొనుటకు అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. దీనిని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. గోడపత్రిక ఆవిష్కరణలో ఇంచార్జి మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ జి. హెప్సిబా, జిల్లా లైవ్లీ హుడ్ స్పెషలిస్ట్ సిహెచ్ నానీబాబు, జిల్లా ఐబీ సిహెచ్ మోహనరావు ఉన్నారు.

## సర్వజీవ హిత భావమే హిందుత్వం

### -డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తి.తి.దే






నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 14 . (నంది పత్రిక ):సృష్టిలోని సమస్తమైన జీవరాశియొక్క హితాన్ని కోరేది హిందుత్వం మాత్రమేనని, హిందుత్వమంటే మహోన్నతమైన జీవన విధానమని, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ఓర్వకల్లు మండలం, ఉప్పలపాడు గ్రామంలోని శ్రీ లక్ష్మీచెన్నకేశవ స్వామి దేవస్థానం నందు ఐదు రోజుల ధార్మిక కార్యక్రమాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు ప్రారంబోపన్యాసం చేశారు. తదనంతరం స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు, తెలుగు పండితులు గరుడాద్రి వనజ కుమారి శ్రీమద్రామాయణంపై చేసిన ధార్మిక ప్రవచనం భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ గౌరవాధ్యక్షులు, ఎ. నాగన్న, ఆలయకమిటీ అధ్యక్షులు అయ్యస్వామి, అయ్యన్న, లలితమ్మ, భజనమండలి అధ్యక్షులు మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాలలో వైటుకే ఫ్యాషన్స్ యాక్సిసరీస్ షాప్ ను ప్రారంభించిన ఎన్ఎండి ఫిరజ్





నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 14 . (నంది పత్రిక ):నంద్యాల పట్టణంలోని సిఎస్ఐ పెద్ద చర్చి సమీపంలో వైటూకే ఫ్యాషన్స్ అండ్ యాక్సిసరీస్ షాప్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తన చేతులా మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ గారు మాట్లాడుతూ వైటూకే ఫ్యాషన్స్ నిర్వాహకులు కళ్యాణ్, విషు?, నరహరి ని అభినందిస్తూ వ్యాపార రంగంలో దినదినాభివృద్ధి సాధిస్తూ వ్యాపారంలో నీలాదొక్కుకుని మరో 10 మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే కూటమి ప్రభుత్వం యువకుల్లో స్వయం ఉపాధిని పెంపొదిస్తూ సబ్సిడీ రుణాలను త్వరలో అందజేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకొని యువత వ్యాపార రంగంలో ముందుకుసాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మాజీ కౌన్సిలర్ కృపాకర్, జోసెఫ్, మల్లెల భాస్కర్, జార్జ్, శరత్, దేవనగర్ ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# గూగుల్ తో ఒప్పందంపై ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హర్షం.

**- రాష్ట్ర ఐటీ అభివృద్ధిలో గూగుల్ పెట్టుబడి ఒక గేమ్ చేంజర్.**
**- మొన్న క్వాంటం వ్యాలీ, నేడు గూగుల్ ఏఐ డేటా సెంటర్.**
**- సీఎం చంద్రబాబు, ఐటీ మంత్రి నారా లోకేష్ కష్టం ఫలిస్తోంది.**

ఏలూరు,చీఫ్ బ్యూరో అక్టోబర్ 14: నంది పత్రిక ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన గూగుల్ సంస్థ విశాఖపట్నంలో హైపర్ స్కేల్ డేటా సెంటర్ ను ఏర్పాటు చేయడం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిలో ఒక గేమ్ చేంజర్ గా మారనుందన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. మంగళవారం నాడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గూగుల్ సంస్థ మధ్య జరిగిన చారిత్రక ఒప్పందంపై హర్షం వ్యక్తం చేస్తూ ఏలూరు ఎంపీ ఒక ప్రకటన విడుదల చేశారు.

ఈ ఒప్పందంతో రాష్ట్ర ఐటీ పరిశ్రమ రూపు రేఖలు మారనున్నాయని , ఉమ్మడి రాష్ట్రంలో అనేక ఐటీ సంస్థలను, పరిశ్రమలను తీసుకువచ్చి హైదరాబాద్ ను చంద్రబాబు నాయుడు ఏ విధంగా అభివృద్ధి చేశారో గతంలో చూశామని, ఇప్పుడు చంద్రబాబు నాయుడుతోపాటు నారా లోకేష్ ప్రత్యేక దృష్టికి సారించడంతో అనేక సంస్థలు రాష్ట్రానికి క్యూ కడుతున్నాయన్నారు. వీరిద్దరి చొరవతో గత 16 నెలల్లోనే రాష్ట్రానికి 11 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు రావడం జరిగిందని, ఇప్పుడు గూగుల్ డేటా కంపెనీలో రాకతో ఆంధ్రప్రదేశ్ యువతకు ప్రపంచ స్థాయి ఉద్యోగ, నైపుణ్య అవకాశాలు లభించబోతున్నాయన్నారు.




పరిశ్రమలు తీసుకురావడంతోపాటు, విద్యార్థులకు నైపుణ్య శిక్షణ అందించి వారు ప్రపంచ స్థాయి అవకాశాలను అందుకునే విధంగా కూటమి ప్రభుత్వం శ్రద్ధ తీసుకుంటోందని, అంతేగాకుండా పాఠశాల స్థాయి నుంచి ఏఐ పాఠ్యాంశాలను స్కూల్ సిలబస్ లో చేర్చుతున్నామని ఎంపీ స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా గూగుల్ సంస్థ రానున్న ఐదు ఏళ్లలో సుమారు 15 బిలియన్ డాలర్ పెట్టుబడి విశాఖలో పెట్టనుందన్నారు. భారతదేశంలో ఈ కంపెనీకి ఇప్పటివరకు పెట్టిన అన్నిటికంటే ఇదే అతిపెద్ద పెట్టుబడి కాబోతోంది, ఇక్కడ నుంచి 12 దేశాలతో సబ్ సీ-కేబుల్ విధానం ద్వారా అనుసంధానం జరుగుతుందని,



దీనితో విశాఖ గ్లోబల్ కనెక్టివిటీ హబ్ గా మారనుందని సంతోషం వ్యక్తం చేశారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. రాష్ట్ర అభివృద్దే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తూ, మొన్న అమరావతికి క్వాంటం వ్యాలీ, నేడు విశాఖపట్నంకు గూగుల్ ఏఐ డేటా సెంటర్ తీసుకువచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి, ఐటీ పరిశ్రమల మంత్రి నారా లోకేష్ గారికి ఈ సందర్భంగా మనస్ఫూర్తిగా అభినందనలు తెలుపుతున్నానన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్.

## మండలంలో బాణసంచా విక్రయాలకు అనుమతి తప్పనిసరి..

### ఎస్ఐ ఎన్.రామ్మోహన్ రెడ్డి.

మహానంది అక్టోబర్ 14 (నంది పత్రిక):- మహానంది మండలంలో దీపావళి పండుగ సందర్భంగా బాణసంచా విక్రయాలకు అనుమతి తప్పనిసరి మహానంది ఎస్ఐ ఎన్.రామ్మోహన్ రెడ్డి అన్నారు.ఆయన మాట్లాడుతూ బాణసంచా నిర్వహించే నిర్వాహకులు ఖాళీ ప్రదేశాల్లో దుకాణాలు ఏర్పాటు చేయాలన్నారు.అగ్నిప్రమాదాలు చోటుచేసుకోకుండా తగిన భద్రత ప్రమాణాలు పాటించాలన్నారు. మండే స్వభావం ఉన్న పెట్రోలు,అగ్గి పెట్టెలు, ఇతర వస్తువులను అనుమతించరాదన్నారు.విధులు నిర్వహించే సిబ్బంది అగ్నిప్రమాదాలు సంభవిస్తే తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన ఉండాలన్నారు.అధికారులు సూచించిన ప్రదేశాల్లోనే బాణాసంచా దుకాణాలు ఏర్పాటు చేసి విక్రయాలు చేయాలని చెప్పారు.దుకాణాల మధ్య దూరం ఉండాలని పేర్కొన్నారు. ప్రతి దుకాణం వద్ద అగ్ని నిరోధక సిలిండర్లు,రెండు బకెట్ల పొడి ఇసుక, నీరు అందుబాటులో ఉంచాలన్నారు. నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## బోదకాలు వ్యాధి నిరోధానికి రక్త నమూనాలు సేకరణ

మహానంది అక్టోబర్ 14 (నంది పత్రిక):- మహానంది మండలం కేంద్రం తిమ్మాపురం గ్రామంలో బోదకాలు వ్యాధి నిరోధానికి రక్త నమూనాలు సేకరణ ప్రారంభించినట్లు ఎంపీహెచ్వో హుస్సేన్ రెడ్డి తెలిపారు. మంగళవారం రాత్రి 8 గంటల నుండి 350 మంది గ్రామస్తుల నుండి రక్త నమూనాలు సేకరించామన్నారు.వ్యాధి నిర్ధారణ కొరకు సేకరించిన రక్త నమూనాలు ప్రయోగశాలలో పరీక్ష చేస్తారన్నారు.ఈ కార్యక్రమంలో నంద్యాల మలేరియా సబ్మిట్ అధికారి వెంకటేశ్వర్ రెడ్డి,సూపర్వైజర్ నరసింహ రావు ,హెల్త్ అసిస్టెంట్ రహిమాన్, ఏఎన్ఎం దుర్గ దేవి,ల్యాబ్ టెక్నీషియన్ సికిందర్,మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## చెకుముకి సైన్స్ సంబరాలు విజయవంతం చేద్దాం.

### డాక్టర్ అగస్టిన్ రాజ్

జమ్మలమడుగు అక్టోబర్ 14 నంది పత్రిక జనవిజ్ఞాన వేదిక చెకుముకి సైన్స్ సంబరాలు విజయవంతం చేద్దామని క్యాంబెల్ హాస్పిటల్ సూపర్డెంట్ అగస్టీన్ రాజ్. జిల్లా కార్యదర్శి గుర్రం డేవిడ్ లు క్యాంబెల్ హాస్పిటల్ నందు పోస్టర్స్ విడుదల చేశారు అనంతరం వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో చెకుముకి సైన్స్ సంబరాలను ప్రతి ఏటా 8, 9 10 వ తరగతి విద్యార్థుల్లో ఉన్నటువంటి సృజనాత్మక శక్తిని వెలికి తీయడానికి ఈ సంబరాలు నిర్వహిస్తున్నారని వారన్నారు. అలాగే మండల అధ్యక్షులు రాఘవేంద్ర మాట్లాడుతూ... ఈ సైన్స్ సంబరాలు నాలుగు దశల్లో నిర్వహిస్తారని మొదటగా పాఠశాల స్థాయిఅక్టోబర్ 18, మండల స్థాయి నవంబర్ 1,జిల్లాస్థాయి నవంబర్ 23, రాష్ట్రస్థాయి డిసెంబర్ 12 13 14 తేదీలలో నిర్వహిస్తారని వారు తెలిపారు. ప్రభుత్వ ,ప్రైవేటు మరియు ఎయిడెడ్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాఠశాలలో ఉన్నటువంటి విద్యార్థులతో ఈ పరీక్షను రాయించాలని వారు కోరారు. అలాగే ఈ పోస్టర్స్ విడుదలలో వినయ్ కుమార్, నాయకులు. హరి లో మండల , జె వి వి సభ్యులు , తదితరులు పాల్గొన్నారు. డేవిడ్ రాజ్ జన విజ్ఞాన వేదిక జిల్లా. జిల్లా కార్యదర్శి. 9502494474



## రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా బ్రాహ్మణులకు లబ్ధి కల్పిస్తాం..

### చైర్మన్ బుచ్చి రాంప్రసాద్

ఆళ్లగడ్డ ప్రతినిధిఅక్టోబర్ 14 నంది పత్రిక రాష్ట్రంలో బ్రాహ్మణ జాతి ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తామని ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్ హామీ ఇచ్చారు. ఆళ్లగడ్డ లోని గాయత్రీ సభ మంటపం ప్రాంగణంలో మంగళవారం రాత్రి జరిగినశ్రీ గాయత్రి బ్రాహ్మణ సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

**సీఎం గోత్రనామాలతో అర్చన..** ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ బాబు ల పేరుతో అమ్మవారికి అష్టోత్తర శతనామ పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆయనకు అమ్మవారు తీర్థప్రసాదాలు అందజేసి వేద ఆశీర్వచనం పలికారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆళ్లగడ్డలో బ్రాహ్మణ సోదరులను కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనపై ఉంచిన గురుతర బాధ్యతలను నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తానని తెలిపారు. వేద పండితులు పాణ్యం దక్షిణామూర్తి ఈ సందర్భంగా మాట్లాడుతూ.. స్మార్తం, క్రమాంతం పూర్తి చేసుకున్న వేద పండితులకు టీటీడీ పారాయణం కింద లబ్ధి కల్పించాలని చైర్మన్ రాంప్రసాద్ ను కోరారు. ఈ విషయంపై కూడా ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామరాజు, కార్యదర్శి నగర డోణ సుధీర్, ఆళ్లగడ్డ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు గేమరాజు గణపతి రావు, కృష?మూర్తి, రిటైర్డ్ జిల్లా జడ్జి కాశీభట్ల శివప్రసాద్ పాల్గొన్నారు.




## టీచర్ గా డ్రైవర్ కుమారుడు...

నంది పత్రిక / చాగలమర్రి న్యూస్ నంద్యాల జిల్లా చాగలమర్రిలోని భూమా నగర్ కాలనీకి చెందిన ఎస్. కరీముల్లా కుమారుడు రసూల్ టీచర్ గా ఎంపికయ్యారు. ఉపాధ్యాయ వృత్తిపై మక్కువతో డీఎస్సీ పరీక్ష రాశారు. మొట్టమొదటి అటెంప్ట్ తోనే గవర్నమెంట్ ఉద్యోగం సాధించాడు. ఇటీవల విడుదల చేసిన ఫలితాలలో 51వ ర్యాంకు సాధించి స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ ఉద్యోగం సాధించాడు. పోస్టింగ్ రామిరెడ్డి పల్లె కడప జిల్లాలో విధులు నిర్వర్తన అపాయింట్మెంట్ ఆర్డర్ పొందారు. ఆయనను కుటుంబ సభ్యులు పలువురు అభినందించారు. తాను కష్టపడి చదివి ఫలితాన్ని సాధించాడని పలువురు , కాలినివాసులు , బంధువులు తదితరులు అభినందించారు.



## తుడిచెర్లలో కడియం సురేష్ యాదవ్ కుమారుని రిసెప్షన్‌కు.. ప్రముఖులు



జూపాడు బంగ్లా అక్టోబర్: 14: (నంది పత్రిక)మండలం పరిధిలోని తుడిచెర్ల గ్రామంలో కడియం సురేష్ యాదవ్ కుమారుని వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నందికొట్కూరు నియోజకవర్గం శాసనసభ్యులు గిత్త జై సూర్య, నందికొట్కూరు మండల కన్వీనర్ మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి, రాష్ట్ర గౌడ సంఘం చైర్మన్ గురుమూర్తి , రాష్ట్ర వడ్డెర సంఘం మాజీ చైర్మన్ దేవల్ల మురళి తదితర ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రిసెప్షన్‌కు విచ్చేసిన అతిథులను, ముఖ్యంగా ఎమ్మెల్యే గిత్త జయ సూర్య, మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి, గురుమూర్తి, దేవల్ల మురళి రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, ప్రజలు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. కడియం సురేష్ యాదవ్ కుమారుని వివాహ రిసెప్షన్ ప్రముఖులంతా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదిస్తూ నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని వారు దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నీటి చైర్మన్ పరమేశ్వర్ రెడ్డి, ఖాతా రమేష్ రెడ్డి, టిడిపి అధికార ప్రతినిధి సి. గిరీశ్వర్ రెడ్డి, పోతులపాడు మాజీ గ్రామ సర్పంచ్ రవికాంత్.

## శ్రీశైలం వచ్చే భక్తులందరికీ విజ్ఞప్తి

### ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా శ్రీశైలం రహదారి రాకపోకలపై తాత్కాలిక ఆంక్షలు

నంద్యాల, అక్టోబర్ 14(నంది పత్రిక) శ్రీశైలం ప్రతినిధి ఈ నెల 16వ తేదీన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శ్రీశైలం పుణ్యక్షేత్రాన్ని సందర్శించనున్న నేపథ్యంలో, భద్రతా కారణాల దృష్ట్యా శ్రీశైలం వైపు వెళ్లే రహదారులపై తాత్కాలిక ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మరియు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ సునీల్ షెరాన్ సంయుక్తంగా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. భద్రతా ఏర్పాట్లలో భాగంగా అక్టోబర్ 16న ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు శ్రీశైలం వైపు వాహన రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమయంలో హైదరాబాద్ నుండి శ్రీశైలం వైపు ప్రయాణించే భక్తులు, అలాగే దోర్నాల మార్గం ద్వారా శ్రీశైలం చేరుకునే యాత్రికులు తమ పర్యటన ప్రణాళికలను తగిన విధంగా సవరించుకోవాలని సూచించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ట్రాఫిక్ పోలీసులు ఇచ్చే సూచనలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని విజ్ఞప్తి చేశారు. ప్రధానమంత్రి పర్యటన అనంతరం సాధారణ వాహన రాకపోకలు పునరుద్ధరించబడతాయని తెలిపారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ భక్తులందరినీ సహకారం అందించాలని కోరారు.



## నేషనల్ వెటరన్స్ లో వెండి పథకం సాధించిన ఏం.బి.బి.ఏ అధ్యక్షుడు




రాజేంద్రనగర్ నంది పత్రిక 14:రాజేంద్రనగర్ నియోజకవర్గ మణికొండ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.రామ్మోహన రావు గతంలో దేశ విదేశాలలో వివిధ రకాల ఆటలు ఆడి గోల్డ్ మెడల్స్ సాధించి ఘనత వహించిన వ్యక్తిగా అందరికీ సుపరిచితుడే. ఈ నెల 8 మొదలుకొని 12 సాయంత్రం వరకు గుజరాత్ రాష్ట్రం లోనీ సూరత్ నగరంలో 4 వ నేషనల్ వెటరన్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఛాంపియన్ షిప్ సూరత్ 2025 పేరిట జాతీయ స్థాయి మాస్టర్స్ వెటర్న్ స్పోర్ట్స్ మేట్ లో వివిధ రాష్ట్రాల నుండి 600 మందికి పైగా అథ్లెటిక్స్ లలో పాల్గొన్న అథ్లెటీస్, వాకింగ్ ట్యాక్ (అన్ని రకాల కిలోమీటర్ల) వివిధ రకాలలో జరిగిన దరిమిలా అట్టి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలలో రామ్మోహన రావు 11.5 మీటర్స్ షాట్ పుట్ త్రోలో పాల్గొని రెండవ స్థానాన్ని కైవసం చేసుకునీ వెండి పథకం సాధించిన శుభ సందర్భముగా వారిని సముచితముగా సన్మానించిన మణికొండ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ముఖ్య సలహాదారుడు అందె లక్ష్మణ్ రావు, సంస్థ చీఫ్ పాట్రను ఆలస్యం నవీన్ కుమార్, ముఖ్య కార్యదర్శి వీ. శ్రీనివాస్ రావు, కోశాధికారి హరి హరనాథ్ రెడ్డి



## సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలోగ్రామ ధార్మిక సభ

సిరివెళ్ల (నంది పత్రిక) సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో మంగళవారం నాడు శ్రీ చెన్నకేశవ వీరభద్ర స్వామి ఆలయంలో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామ ధార్మిక సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల జిల్లా మహిళా సహ కన్వీనర్ అనురాధ మరియు సిరివెళ్ల మండల మహిళా కన్వీనర్ మల్లీశ్వరి సమరసత సేవా ఫౌండేషన్ నంద్యాల జిల్లా ధర్మ ప్రచారక్ శివ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో కూడా వారానికి ఒకసారి ధార్మిక సభలు నిర్వహించాలని ఉద్దేశంతో ఈ యొక్క కార్యక్రమాన్ని చేపట్టామని గ్రామాలలో ఆధ్యాత్మిక వైభవాలను తీసుకురావడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రతి గ్రామంలో కూడా భక్తి భావాన్ని పెంపొందించడానికి అందరినీ కలుపుకొని ఈ కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు.



# అక్టోబర్ 14 నుండి ఘనంగా ప్రారంభమైన భీమవరం సూపర్ జిఎస్టి బెనిఫిట్ బజార్



**ప్రదర్శనను తిలకించిన రాజ్యసభ సభ్యులు పాకా వెంకట సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.**
**జువ్వలపాలెం రోడ్ లోని కాస్మాపాలిటన్ క్లబ్ నందు భీమవరం సూపర్ జిఎస్టి బెనిఫిట్ బజార్ అక్టోబర్ 19 వరకు కొనసాగుతుంది.**

భీమవరం:చీఫ్ బ్యూరో అక్టోబర్ 14,నంది పత్రిక అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూరుస్తున్న జీఎస్టీ ఫలాల ప్రచారాన్ని జన బహుళ్య%శీ%లోనికి విస్తృతంగా తీసుకెళ్లాలని రాజ్యసభ సభ్యులు పాక వెంకట సత్యనారాయణ అన్నారు జువ్వలపాలెం రోడ్డులోని కాస్మోపాలిటన్ క్లబ్ నందు ఏర్పాటుచేసిన భీమవరం సూపర్ జిఎస్టి బెనిఫిట్ బజార్ ను రాజ్యసభ సభ్యులు పాక వెంకట సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అన్ని షాపులలో ప్రదర్శించిన వస్తువులను పరిశీలించి జీఎస్టీ తగ్గింపు పై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇదే ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిధ రకాల మోటర్ బైక్ ల ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జిఎస్టి ప్రయోజనాలను అనేక విధాలుగా కలుగ చేయడం జరిగిందన్నారు. బెనిఫిట్ బజార్ నందు ప్రదర్శన, అమ్మకం ఐదు రోజులపాటు కొనసాగుతాయని, నచ్చిన వస్తువులను కొనుగోలు చేసే అవకాశం కూడా ప్రజలు సద్వినియోగం చేసుకుంటూనే అవగాహన కూడా ఏర్పరచుకోవచ్చని తెలిపారు. వ్యవసాయ యంత్ర పరికరాలపై పెద్ద మొత్తంలో జిఎస్టి తగ్గిందని, దీనిపై అవగాహన కలిగించడానికి రైతులను జిఎస్టి బజార్ తీసుకువచ్చి అవగాహన కల్పించాలని సూచించారు. మహిళా సంఘాల అత్పత్తులు, చేనేత పరిశ్రమల ఉత్పత్తులు వినియోగించేలా ప్రతి ఒక్కరు ఆలోచన చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిఎస్టి తగ్గింపుతో వచ్చిన ఆర్థిక లాభంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. అన్ని రంగాల్లో జీఎస్టీ స్లాబ్ లను పెద్ద మొత్తంలో తగ్గించడం జరిగిందని, ఈ విషయం ప్రజల్లోనికి తీసుకెళ్లడానికి గ్రామ గ్రామాన ఇంటింటా ప్రచారాన్ని చేయడం జరిగింది అన్నారు. నేడు ప్రారంభించిన భీమవరం సూపర్ జీఎస్టీ బెనిఫిట్ బజారు కాస్మోపాలిటన్ క్లబ్ నందు అక్టోబర్ 19 వరకు కొనసాగుతుందన్నారు. అన్ని రకాల వస్తువులను ప్రదర్శించడం జరుగుతుందని, అమ్మకాలు కూడా ఉన్నాయని తెలిపారు. ప్రజలు, అధికారులు, సిబ్బంది వారి కుటుంబ సభ్యులతో బెనొఫిట్ బజార్ను సందర్శించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు జీఎస్టీ నోడల్ అధికారి టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత మూడు మూడు వారాలుగా వివిధ కేటగిరిలలో జిఎస్టి తగ్గింపు ప్రచారాన్ని చేపట్టి పూర్తి చేయడం జరిగిందన్నారు. నాలుగో వారం అన్ని ప్రొడక్షను ఒకే ప్రాంతంలో ఉంచి అవగాహనతో పాటు అమ్మకాలనీ కూడా చేపట్టడం జరిగిందని, దీనినే సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అక్టోబర్ 19న కాస్మోపాలిటన్ క్లబ్ లోనే దియా ఫెస్టివల్ పేరిట కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.భీమవరం బెనిఫిట్ బజార్ లోగోను రాజ్యసభ సభ్యులు, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య పన్ను శాఖ డిప్యూటీ కమిషనర్ కెపి శైలజ, డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ టి.సుశీల, భీమవరం ఆర్టీవో కే ప్రవీణ్ కుమార్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కే రామచంద్రారెడ్డి, జిల్లా చేనేత జౌళి శాఖ అధికారి అప్పారావు, డి ఆర్ డి ఏ పిడి ఎం ఎస్ ఎస్ వేణుగోపాల్, ఎల్ డి ఎం ఏ.నాగేంద్ర ప్రసాద్, తహసిల్దార్ రావి రాంబాబు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు, ట్రేడ్ అసోసియేషన్ సభ్యులు, షాపుల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# భూసార పరీక్షా ఫలితాలను అనుసరించి ఎరువుల వాడకం పైన అవగాహన





**భూసార పరీక్షాఫలితాల ఆధారంగా ఎరువులు వాడుకోవాలి. డి ఆర్ సి ఇంచార్జి డి డి ఏ మర్రిపాటి.నాగరాజు భూసార పరీక్షలు - రైతులకు వరం లాంటివి డి ఆర్ సి ఏవో పట్నం పద్మజ మరియు కె సుచిత్ర భూసార పరీక్షలు - రైతుకు శ్రీరామ రక్ష అన్న మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి**

ముద్దనూరు అక్టోబర్ 14 నంది పత్రిక ముద్దనూరు మండలం లోని రాజుగురువాయపల్లె మరియు పెనికలపాడు గ్రామంలో భూసార పరిరక్షణ పథకం పైన మరియు భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వాడే విధానం పైన అవగాహన సమావేశంలో జిల్లా వనరుల కేంద్రం నుండి వచ్చిన డి డి ఏ ఇంచార్జ్ యమ్.నాగరాజు గారు మరియు వ్యవసాయ అధికారులు పట్నం పద్మజ గారు, కె సుచిత్ర గారు పాల్గోన్నట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిషా?రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో డీడీఏ యమ్ నాగరాజు మాట్లాడుతూ భూసార పరీక్షా ఫలితాల ఆధారంగా ఎరువులు వాడే విధానంలో మెళకువలు గురించి రైతులకు అవగాహన కల్పించారు. అలాగే భూసార పరీక్షా ఫలితాలను అనుసరించి సిపారస్ చేసిన మేరకే ఎరువులు వాడుకోవాలి అని సూచించారు.రైతులు విత్తనం వేసేటప్పుడు తప్పనిసరిగా విత్తనశుద్ధి చేసుకోవాలి అని సూచించారు.వ్యవసాయ అధికారిణి పట్నం పద్మజ మాట్లాడుతూ భూసార పరీక్షా ఫలితాల ఆవశ్యకత గురించి రైతులకు వివరించారు.మట్టి నమూనాలు వలన కలిగే ప్రయోజనాల గురించి వివరించారు.ఆయా పంటలకు సిపారస్ చేసిన మేరకే ఎరువులు వాడుకోవాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారిణి కె.సుచిత్ర మాట్లాడుతూ భూసార పరిక్షా ఫలితాల ఆధారంగా ఎరువులు వాడుకోవాలి అని తెలిపారు. భూమిలో ఏయే పోషకాలు ఎంత మేరకు ఉన్నాయి అనేది భూసార పరీక్షా ఫలితాలు ద్వారా తెలుసుకోవచ్చు అన్నారు .ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిషా?రెడ్డి మాట్లాడుతూ ప్రతి రైతుకు భూసార పరీక్షా రైతుకు శ్రీరామ రక్ష అన్నారు.ప్రతి రైతు ఫలితాలను అనుసరించి ఎరువులు వాడుకుంటె తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించి ఎక్కువ ఆదాయం పొందేందుకు ఎంత గానో భూసార పరీక్షా పలితాలు ఉపయోగపడతాయి అన్నారు.ఆయా పంటలకు సిపారస్ చేసిన మేరకే ,సూచించిన మేరకే ఎరువులు వాడుకుంటే మంచి దిగుబడులు సాధించవచ్చును అన్నారు.తదుపరి ఈ కార్యక్రమంలో రైతులకు భూసార పరీక్షా ఫలితాల పత్రాలను అందించారు .పాడి పంటలు నెల వారి మాసపత్రిక పుస్తకాలను రైతులకు అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు సందీప్,నాగ మణి పక ృతి వ్యవసాయ విభాగం యల్ 1 యూనిట్ ఇంచార్జ్ రామ సుధ,సచివాలయ సిబ్బంది యాసిన్,అచ్యుతుడు, శ్వేతా, తదితర సిబ్బంది,మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ప్రత్యేక నిధులతో మున్సిపాలిటీ అభివృద్ధి



**ఎమ్మెల్యే గిత్త జయసూర్య.**

నందికొట్కూరు అక్టోబర్ 14 ( నందిపత్రిక ) నందికొట్కూరు మున్సిపాలిటీ ని ప్రభుత్వ ప్రత్యేక నిధులతో పట్టణంలోని కేజీ రహదారిపై డివైడర్లు మరియు లైటింగ్ మరియు అభివ ృద్ధి కార్యక్రమాలు సుమారుగా 6 కోట్ల నిధులతో చేపట్టడం జరుగుతుందని, సీఎం చంద్రబాబు నాయకత్వంలో అభివ ృద్ధి విషయంలో రాజీ పడేది లేదని ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. మంగళవారం నందికొట్కూరు మున్సిపాలిటీలో జై కిసాన్ పార్క్ నందు చైర్మన్ సుధాకర్ రెడ్డి అధ్యక్షతన, కమిషనర్ ఎస్ బేబీ ఆధ్వర్యంలో కౌన్సిల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య హాజరై పాల్గొన్నారు. అనంతరం కౌన్సిల్ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులను రాజకీయాలకు అతీతంగా అభివ ృద్ధి చేయుటలో ప్రతి ఒక్కరి సహకారంతో ముందుకు వెళ్దాం అన్నారు. అదేవిధంగా ప్రజా సమస్యలు అజెండా రూపంలో తీర్మానాల విషయంలో ఎక్కడ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అభివ ృద్ధి అజెండగా ముందుకు వెళ్లాలన్నారు. ప్రజల తమ సమస్యలను పరిష్కారం కోసం విన్నవించినప్పుడు వారిని పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరించారు. సీఎం చంద్రబాబు నాయుడు సహకారంతో మున్సిపాలి అభివ ృద్ధి కోసం ప్రత్యేక నిధులను పట్టణంలోనే కేజీ రహదారి పై వ్యవసాయ మార్కెట్ యార్డ్ నుండి శ్లోకా స్కూల్ జమ్మిచెట్టు వరకు డివైడర్లు మరియు లైటింగ్ పచ్చదనం కోసం ప్రతిపాదన లు సిద్ధం చేయడం జరిగిందని, నిధులు కూడా త్వరలోనే మంజూరు అవుతాయని ఎమ్మెల్యే అన్నారు. డివైడర్లు మరి లైటింగ్ కోసం మూడు కోట్ల ఖర్చు, మున్సిపల్ లోనే అన్ని వాళ్ళ అభివ ృద్ధి కోసం మరో మూడు కోట్లు రూపాయల ఖర్చుతో అభివ ృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరుగుతుందన్నారు. అనంతరం చైర్మన్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని ప్రజలకు సురక్షితమైన నీరు అందించడమే, కాకుండా అభివ ృద్ధి విషయంలో ముందుకెళ్లాల్సిన అవసరం అందరి పైన ఉందన్నారు. మారుతి నగర్ కాలనీ నీటిముంపుకు గురవుతుందని ప్రత్యేక నిధులతో డ్రైనేజ్ కాలువ నిర్మాణం కోసం ఎమ్మెల్యే గారు చొరవ చూపాలని ఆయన కోరారు. అదేవిధంగా రెండో వార్డ్ కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్ సమావేశంలో మాట్లాడుతూ తమ వాడు నందు జంతువధశాలకు స్థలము మరియు వధ వద్ద క ృంగిపోయిన కాలువ నిర్మాణ పనులకు, కుక్కల బెడద కు తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ద ృష్టికి తీసుకువచ్చారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మొల్ల రబ్బాని, మున్సిపల్ కోఆప్షన్ మెంబర్స్ అబ్దుల్ గఫార్, శ్రీనివాసన్ రెడ్డి, కౌన్సిలర్ చిన్న రాజు, రాహుఫ్, షేక్ నాయబ్, అల్లూరి క్రిష?, ధర్మరెడ్డి, లాలు ప్రసాద్, దీశెట్టి సుమలత, వీర బొమ్మ రూప దేవి, రాధిక, సుజాత వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# రాయలసీమ హక్కుల అమలుకు తక్షణ కార్యాచరణ చేపట్టండి.

**- ప్రధాని మోడీకి లేఖ ద్వారా విజ్ఞప్తి చేసిన బొజ్జా దశరథరామిరెడ్డి**

నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 14 . (నంది పత్రిక ):గౌరవ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అక్టోబర్ 16న ఉమ్మడి కర్నూలు జిల్లాకు విచ్చేయనున్న సందర్భంగా రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి స్వాగతించారు. ఈ పర్యటన నేపథ్యంలో రాయలసీమ ప్రాంతానికి చట్టబద్ధంగా కల్పించబడిన హక్కులను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రధానమంత్రికి ఒక విజ్ఞాపన పత్రాన్ని మెయిల్ ద్వారా పంపారు.మంగళవారం నంద్యాల సమితి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బొజ్జా మాట్లాడుతూ రాయలసీమ సమగ్ర అభివ ృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం వెంటనే చేపట్టాల్సిన కీలక అంశాలను లేఖలో పొందుపరిచినట్లుగా ఆయన తెలిపారు.రాష్ట్ర విభజన చట్టం ప్రకారం ప్రత్యేక ప్యాకేజీ తక్షణమే విడుదల చేయాలనీ

?రాష్ట్రం విడిపోయి 11 సంవత్సరాలు గడిచినా, వెనుకబడిన రాయలసీమ జిల్లాలకు కేటాయించిన ప్రత్యేక ప్యాకేజీ నిధులను కేంద్రం విడుదల చేయడంలో విఫలమైందనీ, ?ఈ నిధులను వెంటనే విడుదల చేసి, రాయలసీమలో "పర్యావరణ పరిరక్షణ కమిషన్" ఏర్పాటు చేయాలని లేఖలో బొజ్జా విజ్ఞప్తి చేసారు. దీని ద్వారా చెరువుల



నిర్మాణం-పునరుద్ధరణ, వాటిని వాగులు, వంకలు, కాలువలతో అనుసంధానం చేయాలని సామాజిక అడవుల పెంపకంతో పర్యావరణ పరిరక్షణ చేసి, పెన్నా నదిని పునరుద్ధరణ చేసే కార్యక్రమాలను చేపట్టాలని కోరారు.కేంద్రీక ృత అభివ ృద్ధి విధానాన్ని పాలకులు ఎంచుకోవడం వల్ల ఏర్పడిన నిధుల కొరత వలన ?రాష్ట్ర విభజన చట్టం హక్కులు కల్పించిన తెలుగుగంగ, గాలేరునగరి, హంద్రీనీవా, వెలిగొండ ప్రాజెక్టులను రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేయడంలో విఫలమైందని, ఈ ప్రాజెక్టుల నిర్మాణాన్ని కేంద్ర ప్రభుత్వం బాధ్యతగా తీసుకొని, తగిన నిధులను విడుదల చేసి త్వరితగతిన పూర్తి చేయాలని ప్రధానికి ఉత్తరంలో బొజ్జా విజ్ఞప్తి చేశారు.విభజన చట్టంలోని పేర్కొన్న కడప ఉక్కు జాతీయ స్థాయి వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్, హైకోర్టు లను రాయలసీమలో ఏర్పాటు చేయాలని ఈ ఉత్తరంలో బొజ్జా కోరారు.

## పీఎం వి బి ఆర్ వై పథకం అమలుపై సంబంధిత అధికారులతో సమీక్ష: కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం:చీఫ్ బ్యూరో అక్టోబర్ 14, నంది పత్రిక ప్రధానమంత్రి వికసిప్ భారత్ రోజ్ గార్ యోజన పథకంపై ప్రైవేట్ రంగం యాజమాన్యాలకు విస్త ృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు మంగళవారం జిల్లా కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పీఎంవిబిఆర్ వై పథకం అమలుపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్గార్ యోజన పథకాన్ని భారత ప్రధాని ఆగస్టు 1,2025న ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రధానమంత్రి వికసిత్త భారత రోజ్గార్ యోజన పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం రెండు సంవత్సరాల కాలంలో 3.5 కోట్లకు పైగా ఉద్యోగాలు కల్పించే లక్ష్యంతో ప్రోత్సాహకాలను అందించనున్నట్లు తెలిపారు. 2025 ఆగస్టు ఒకటి నుండి 2027 జులై 31 మధ్యకాలంలో కల్పించిన ఉద్యోగాలకు ఈ పథకం ప్రయోజనాలు వర్తిస్తాయి అన్నారు. తొలిసారిగా ఈపీఎఫ్ లో నమోదు చేసుకున్న ఉద్యోగులకు వారి ఒక నెల ఈపీఎఫ్ వేతన మొత్తాన్ని 15 వేల వరకు రెండు విడతలలో అందించడం జరుగుతుందన్నారు. ఈపీఎఫ్ లో నమోదు చేసుకున్న సంస్థలు కనీసం 6 నెలల పాటు నిరంతర ప్రాతిపదికన కనీసం ఇద్దరు నుండి 5 మంది అదనపు ఉద్యోగులను నియమించుకోవాల్సి ఉంటుందన్నారు. ప్రైవేటు రంగ సంస్థలు ఈపీఎఫ్ పోస్టర్లో ఎంప్లాయ్ లాగిన్ నందు నమోదు చేసుకోవాల్సి ఉంటుందని, దీనికి జీఎస్టీ, పాన్, బ్యాంక్ అకౌంట్ జత చేయాలన్నారు. ఈ పథకం అన్ని రంగాల్లో ముఖ్యంగా తయారీ రంగంలో ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. అలాగే మొదటిసారిగా ఉద్యోగం లో చేరే యువతకు ప్రోత్సాహాలను అందిస్తుందన్నారు. దేశంలోని శ్రామిక శక్తినంతటని అధికారిక రంగంలోనికి మార్చడం ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశంగా తెలిపారు. ఈ సమావేశంలో భీమవరం పిఎఫ్ ఎనోర్స్మెంట్ అధికారి డి. ఎలీషా రావు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు మంగపతి రావు, జిల్లా ఉపాధి కల్పనాధికారి వి.వరలక్ష్మి, సహాయ ఉపాధి కల్పనాధికారి పి.నిరుపమ, యంగ్ ప్రొఫెషనల్ ఎం.క ృషా?రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# ప్రధానమంత్రి పర్యటన రాయలసీమకు ఎంతో ప్రతిష్టాత్మకమైనది

**- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**







కర్నూలు నంది పత్రిక..... ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ నెల 16వ తేదీన కర్నూలు జిల్లాలో నిర్వహించనున్న మహాసభ ఏర్పాట్లపై కర్నూల్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సహచర మంత్రులతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు, జిల్లా ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్న మాట్లాడుతూ ప్రధానమంత్రి పర్యటన మన రాష్ట్రానికి, ముఖ్యంగా రాయలసీమకు ఎంతో ప్రతిష్టాత్మకమైనది. ఈ సభలో వేలాదిమంది ప్రజలు పాల్గొనబోతున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, రవాణా, పార్కింగ్, నీరు, వైద్య సదుపాయాలు, భద్రత, వేదిక ఏర్పాట్లు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సభ విజయవంతం కావడం మన అందరి బాధ్యత. ఏ ఒక్క విభాగం నిర్లక్ష్యం వహించకూడదు. ప్రతి శాఖ అధికారులూ, నాయకులూ తమ బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించాలి. రోడ్లు, ట్రాఫిక్ మార్గాలు, వసతి, భద్రతా ఏర్పాట్లు సవ్యంగా ఉండేలా ముందుగానే ప్రణాళికలు సిద్ధం చేయాలి. ప్రజలు సౌకర్యంగా సభ ప్రాంగణానికి చేరుకుని, తిరిగి సురక్షితంగా వెళ్లేలా అన్ని చర్యలు చేపట్టాలని మంత్రి స్పష్టం చేశారు. కూటమి పక్షాలన్నీ ఒకే దిశగా ఆలోచించి, సమన్వయ భావంతో పని చేయాలని ఆయన సూచించారు. మనందరం ఒక జట్టుగా క ృషి చేస్తేనే సభ చారిత్రాత్మకంగా నిలుస్తుంది. ప్రధాని పర్యటన రాష్ట్ర అభివ ృద్ధికి మరిన్ని అవకాశాలను తెస్తుంది. అందువల్ల ప్రతి ఒక్కరూ తమ శ్రద్ధను, సమయాన్ని, క ృషిని ఈ సభ విజయవంతానికి అంకితం చేయాలని అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. సమావేశంలో సభ ప్రాంగణం, వేదిక డిజైన్, ప్రజల రాకపోకల మార్గాలు, పార్కింగ్ జోన్లు, భద్రతా బందోబస్తు తదితర అంశాలపై సమీక్ష జరిగింది. అధికారులు తగిన సూచనలు అందించి, అవసరమైన మార్పులు, మెరుగుదలలపై చర్చించారు. ఈ సభలో ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త తన వంతు పాత్ర పోషిస్తే, కర్నూలు సభను దేశం మొత్తానికి ఆదర్శంగా నిలబెట్టగలమని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.



## అప్ గ్రేడ్ సిఐ ఆర్ జీ సుబ్రమణ్యం ను కలిసిన -టిడిపి నేత కే ఎన్ పల్లి సురేష్, సర్పంచ్ నాగభూషణం

మడకశిర నంది పత్రిక న్యూస్ అక్టోబర్ 14: నియోజకవర్గం పరిధిలోని గుడిమండ మండలం కుంబర నాగేపల్లి గ్రామంలో మారమ్మ దేవి ఉత్సవాల దీపోత్సవ నిమిత్తం విడుదలకు హాజరైనటువంటి మడకశిర అర్బన్ సీఐ ఆర్ జి సుబ్రహ్మణ్యం ని మర్యాద పూర్వకంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర రైతు విభాగ అధికార ప్రతినిధి కె ఎన్ పల్లి సురేష్ మరియు స్థానిక సర్పంచ్ నాగభూషణం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ మాత మారమ్మ దేవి ఉత్సవాలు గ్రామంలో ప్రశాంతంగా గ్రామ దేవత పండుగను జరుపుకోవాలని సిఐ సుబ్రహ్మణ్యం సూచించడం జరిగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పండగ కార్యక్రమాలు జరగాలని, అలానే శాంతిభద్రతలకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా పండుగ జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై రాజ కుల్లాయప్ప మరియు పోలీస్ సిబ్బంది ప్రతిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.





## బీచ్ రిసార్ట్స్ కు మౌలిక వసతులు అభివృద్ధిపై అధికారులతో సమీక్ష జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరం: చీఫ్ బ్యూరో అక్టోబర్ 14నంది పత్రిక జిల్లాలో పర్యాటకం విస్తరించేలా మౌలిక వసతుల అభివ ృద్ధికి అధికారులు క ృషి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ చాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి బీచ్ రిసార్ట్స్ కు మౌలిక వసతులు అభివ ృద్ధిపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో పర్యాటకం విస్త ృతంగా అభివ ృద్ధి చెందాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దీనిలో భాగంగా సముద్ర తీర ప్రాంతాన్ని ఆనుకొని పర్యాటకం అభివ ృద్ధికి దోహదపడుతున్న రిసార్ట్స్ కు మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. రిసార్ట్స్ కు త్రీ ఫేజ్ విద్యుత్తు ఏర్పాటును 20 రోజుల లోపుగా పూర్తి చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే వారికి అవసరమైన మంచినీటి సౌకర్యం, తదితర వసతుల ఏర్పాటుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఏపీ ఈపీడీసీఎల్ ఎస్.ఇ పులి ఉషారాణి, నరసాపురం డిఈ మధు కుమార్, జిల్లా టూరిజం అధికారి అప్పారావు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు మంగపతి రావు, డిపిఓ ఎం రామ్నాథ్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ అధికారి శ్రీనివాస్, మొగల్తూరు తహసిల్దార్ రాజ్ కిషోర్, హరిత సహస్ర బీచ్ రిసార్ట్స్ ప్రతినిధి నాగేంద్ర, పోస్టల్ లైన్ రిసార్ట్స్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 16 న కర్నూలు లో ప్రధానమంత్రి పర్యటన

**వాహనాలకు ట్రాఫిక్ మళ్లింపు.**
**కర్నూలు జిల్లా ప్రజలు సహకరించాలి...**
**జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్**

కర్నూలు నంది పత్రిక.....అక్టోబర్ 16 వ తేది న భారత ప్రధానమంత్రి గారు కర్నూలుకు విచ్చేస్తున్న సందర్భంగా ఉదయం నుండి సాయంత్రం వరకు కర్నూలు మీదుగా ఇతర ప్రాంతాలకు వెళ్ళవలసిన వాహనాలకు ట్రాఫిక్ మళ్లింపు ఈ క్రింద విధంగా ఉంటుంది.కడప నుండి కర్నూలు మీదుగా హైదరాబాదు వైపుకు వెళ్లే వాహనాలు. పాణ్యం, గడివేముల, మిడ్తూరు, బ్రాహ్మణ కొట్టూరు, కోళ్లబాపురం, పూడూరు, అలంపూర్ బ్రిడ్జి, అలంపూర్ చౌరస్తా నుండి హైదరాబాదు వైపు వెళతాయన్నారు.కడప నుండి కర్నూలు వైపు వెళ్ళే వాహనాలు. పాణ్యం, మిడ్తూరు, నందికొట్కూరు, కోళ్లబాపురం, పూడూరు, అలంపూర్ బ్రిడ్జి, అలంపూర్ చౌరస్తా నుండి కర్నూలు కు చేరుకుంటాయన్నారు. నంద్యాల నుండి బెంగళూరు వైపు వెళ్ళే వాహనాలు.పాణ్యం, బనగానపల్లె, ఎన్.రాచర్ల, డోన్, బెంగళూరు పాణ్యం, తమ్మరాజుపల్లె, బేతంచెర్ల, డోన్, బెంగళూరుసోమయాజుల పల్లె, బేతంచెర్ల, డోన్, బెంగళూరు శ్రీశైలం నుండి కర్నూలు రోడ్డుఆత్మకూరు నుండి అనంతపురం వైపు వెళ్ళు వాహనాలు ఆత్మకూరు - బండి ఆత్మకూరు, పాణ్యం, బనగానపల్లె, ఎన్.రాచర్ల, డోన్, అనంతపురం మీదుగా వెళతాయి.ఆత్మకూరు నుండి బళ్ళారి వైపు వెళ్ళు వాహనాలుఆత్మకూరు - బ్రాహ్మణకొట్కూరు, కోళ్లబాపురం, పూడూరు, అలంపూర్ బ్రిడ్జి %c%అలంపూర్ చౌరస్తా, శాంతినగర్, బళ్ళారి మీదుగా వెళతాయి.అనంతపురము నుండి హైదరాబాదు వైపు వెళ్ళు వాహనాలు.గుత్తి- జొన్నగిరి, తుగ్గలి, పత్తికొండ, ఆస్పరి, ఆదోని, మంత్రాలయం, మాధవరం, రాయచూరు, హైదరాబాదు మీదుగా వెళతాయి.గుత్తి - జొన్నగిరి, తుగ్గలి, పత్తికొండ, ఆస్పరి, ఆదోని, ఎమ్మిగనూరు, నందవరం, నాగలదిన్నె, ఐజ, హైదరాబాదు మీదుగా వెళతాయి.అనంతపురం నుండి నంద్యాల వైపు వైపువెళ్ళువాహనాలు.అనంతపురము - ప్యాపిలి, ఎన్.రాచర్ల, బనగానపల్లె, పాణ్యం, నంద్యాల డోన్ - బనగానపల్లె, నంద్యాల మీదుగా వెళతాయి.బళ్ళారి నుండి హైదరాబాదు వైపు వెళ్ళు వాహనాలు. ధనాపురం క్రాస్ - ఆదోని, మాధవరం, రాయచూరు, హైదరాబాదు ఆదోని సిరిగుప్ప చెక్ పోస్టు - ఆదోని, ఎమ్మిగనూరు, నందవరం, నాగలదిన్నె, ఐజ, శాంతినగర్ ఉల్చాల వై జంక్షన్ - ఎల్కూరు బంగ్లా, విషా? టౌన్ షాపు, సంతోష్ నగర్ మీదుగా వెళతాయన్నారు. నంద్యాల నుండి కర్నూలు వైపు వెళ్ళే వాహనాలు. తమ్మరాజుపల్లి, బేతంచెర్ల, డోన్, కర్నూలు తమ్మరాజుపల్లి, కాల్వబుగ్గ, ఎంబాయి, రామళ్లకోట, వెల్దుర్తి, కర్నూలు మీదుగా వెళతాయన్నారు. ఓర్వకల్లు నుండి హైదరాబాదు వైపు వెళ్ళే వాహనాలు. ఓర్వకల్లు కన్నమడకల, చౌట్కూరు, కడుమూరు, మిడ్తూరు, నందికొట్కూరు, హైదరాబాదు పూడిచెర్ల, కేతవరం,



గార్గేయపురం, బ్రాహ్మణకొట్కూరు, హైదరాబాదు ఎల్లమ్మగుడి, పడిదెంపాడు, పూడూరు, ర్యాలంపాడు, అలంపూరు మీదుగా వాహనాలు వెళతాయన్నారు. అలాగే చాలా పెద్ద కార్యక్రమం ముగిసేంత వరకు లారీలు మరియు ఇతర భారీ వాహనాలు ఉదయం 8.00 నుండి రాత్రి 9.00 గంటల వరకు ఆపివేయబడును.కావున కర్నూలు పట్టణం మీదుగా ప్రయాణం చేయదలచిన వారు పై తెలిపిన ట్రాఫిక్ మళ్లింపు ను దృష్టిలో ఉంచుకొని పోలీసువారికి సహకరించవలసిందిగా కర్నూలు జిల్లా ఎస్.పి. విక్రాంత్ పాటిల్, ఐ.పి.ఎస్. తెలిపారు.

# దళితులకు పెద్దపీట వేసింది టిడిపి..

**దళితులు ఆర్థికంగా ఎదిగారంటే కారణం తెలుగుదేశం పార్టీనే..**
**తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి, ప్రస్తుతం వేమూరు నియోజకవర్గం ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు..**



నంద్యాల, నంది పత్రిక నంద్యాల జిల్లా బ్యూరో, అక్టోబర్ 14:- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే దళితులకు పెద్దపీట వేసింది ఏ పార్టీ అంటే కేవలం ఒక తెలుగుదేశం పార్టీ అని గుంటూరు జిల్లా వేమూరు నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి నక్క ఆనంద్ బాబు అన్నారు. ఈనెల 16న దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉమ్మడి జిల్లా పర్యటన సందర్భంగా ఆళ్లగడ్డ నియోజకవర్గం స్పెషల్ ఇంచార్జిగా నక్క ఆనంద్ బాబు వచ్చారు. ఆయన బస చేస్తున్న నంద్యాల పట్టణంలోని సూరజ్ గ్రాండ్ లో దళిత సంఘ నాయకులు మంగళవారం సాయంత్రం కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా నక్క ఆనందబాబు మాట్లాడుతూ జాతీయపార్టీలతో విసుగు చెందిన దళితులకు టిడిపి పార్టీ అండగా నిలిచిందన్నారు. దళితులు ఈరోజు ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగారంటే కారణం కేవలం తెలుగుదేశం పార్టీ అని గర్వంగా చెప్పొచ్చన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆయన కుమారుడు నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రం రోజురోజుకు అంచలంచలుగా ఎదుగుతుందన్నారు. ఈనెల 16న ఉమ్మడి కర్నూల్, నంద్యాల జిల్లాల పర్యటనకు వస్తున్న మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేయాలని ప్రతి ఒక్క దళితున్ని కోరుతున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాయలసీమ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, మాల మహానాడు సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నక్క జయన్న, ఆళ్లగడ్డ నియోజవర్గ మాల మహానాడు నాయకులు గుర్రం సుధాకర్, స్టీఫెన్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గంటల గిరి, మాల మహానాడు నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు నక్క మధు, కన్న కేశలు, కోటపాడు ఏసేపు, నక్క తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోషణ మాసోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే మురళీ నాయక్.





కేసముద్రం, అక్టోబర్ 14(నంది పత్రిక): కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని రైతు వేదికలో మంగళవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ్ అభియాన్ కార్యక్రమానికి మహబూబాబాద్ ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ నెలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఐసిడిఎస్ ద్వారా ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పోషణ్ అభియాన్ మాసోత్సవాలు నిర్వహిస్తుంటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిళలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, శిశువులు తీసుకోవాల్సిన పౌష్టిక ఆహారం, పోషకాహార లోపాలపై అవగాహన కల్పించారు. పౌష్టిక ఆహారం లోపం వల్ల రక్తహీనత, జనన బరువు తగ్గడం మొదలగు ఆరోగ్య సమస్యలు ఏర్పడుతాయని, గర్భిణీ స్త్రీలు సరైన పౌష్టికాహారం తీసుకుంటేనే తల్లి, బిడ్డ ఎలాంటి పోషకాహార లోపం లేకుండా ఆరోగ్యంగా ఉంటారన్నారు. పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రు పాలు పట్టించాలని, ఆరు నెలలు తల్లి పాలు మాత్రమే బిడ్డకు ఆహారంగా ఇవ్వాలని, తల్లి పాలలో వ్యాధి నిరోధక శక్తి ఉంటుందని, బిడ్డ ఎదుగుదలకు ఎంతగానో దోహద పడతాయన్నారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు, శిశువులకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న పౌష్టిక ఆహార పదార్థాలను సమయానికి అందజేయాలని ఎమ్మెల్యే అంగన్వాడీ టీచర్లకు, ఆరోగ్య కార్యకర్తలకు సూచించారు. పోషకాహార లోపాలను అధిగమించడానికి అంగన్వాడీ వర్కర్లు మహిళలకు మరింత అవగాహన కల్పించే విధంగా కృషి చేయాలని కోరారు. అంగన్వాడీ సెంటర్లలో నెలకొన్న సిబ్బంది కొరత, మౌలిక సదుపాయాల సమస్యలను త్వరలో వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఐదు మంది గర్భిణీ మహిళలకు శ్రీమంతం వేడుక, చిన్నారులకు విద్యాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ శిరీష, తహశీల్దార్ వివేక్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, వైద్య అధికారి నంది కిషోర్, వ్యవసాయ అధికారి వెంకన్న, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, ఆర్ టి ఏ సభ్యులు రావుల మురళి, మాజీ సొసైటీ చైర్మన్ బండారి వెంకన్న, అంగన్వాడీ సూపర్ వైజర్ లు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు జిల్లా తదితరులు పాల్గొన్నారు.





## మహానందిలో ఏపీ శాప్ చైర్మన్ పూజలు



మహానంది, అక్టోబర్ 14 (నంది పత్రిక):- మహానంది పుణ్యక్షేత్రంలో రాష్ట్ర శాప్ చైర్మన్ రవీంద్ర పూజల పూజలు నిర్వహించారు. మంగళవారం రాత్రి ఆలయానికి వచ్చిన వీరికి అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకుని, అభిషేకం, కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు.పూజలు అనంతరం వేదపండితులు వేద ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.వీరి వెంట టిడిపి నాయకులు తదితరులు ఈ పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి పర్యటనకు పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు ...

**రాష్ట్ర విపత్తు నిర్వహణ మరియు హోం శాఖ మంత్రి వర్యులు వంగలపూడి అనిత .**
**మహిళా, శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి వర్యులు గుమ్మడి సంధ్య రాణి .**



కర్నూలు నంది పత్రిక......అక్టోబర్ 16 న కర్నూలు జిల్లాలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పర్యటించనున్న నేపథ్యంలో నన్నూరు రాగమయూరి గ్రీన్ హిల్స్ వద్ద ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్లో భద్రతా చర్యల పై ఆరా తీసి ఉన్నతస్థాయి పోలీసు అధికారులతో మాట్లాడారు. రాష్ట్ర విపత్తు నిర్వహణ మరియు హోం శాఖ మంత్రి వర్యులు వంగలపూడి అనిత , మహిళా, శిశు సంక్షేమ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి వర్యులు గుమ్మడి సంధ్య రాణి లు ఈ సందర్భంగా మాట్లాడుతూ,.ప్రధాన మంత్రి పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లు క్రమబద్ధంగా, సమన్వయంతో కొనసాగాలని" అధికారులను ఆదేశించారు. భద్రతా వ్యవస్థ పర్యవేక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, కమ్యూనికేషన్ సౌకర్యాలు, ప్రజా సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిఐజి సత్యయేసుబాబు, డిఎస్పీ బాబు ఉన్నారు.

## సర్పంచ్ ఆధ్వర్యంలో కల్తీ మద్యం నివారణకై కదిలిన కామినేని పల్లె మహిళలు



శిరివెళ్ల అక్టోబర్ 14 : ఆళ్లగడ్డ మాజీ శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి పిలుపుమేరకు కల్తీ మద్యం నివారణకై శిరివెళ్ల మండలం కామినేని పల్లె గ్రామంలో నుండి మహిళలు వైసిపి నాయకులు, కార్యకర్తలు సర్పంచ్ మెరువ చిన్న నరసింహారెడ్డి ఆధ్వర్యంలో భారీగా కదలి వెళ్లినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎం సి నరసింహారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో మద్యం షాపులు ఎక్కడ ఉందేది కూడా జనాలకు తెలియదని సమయం పాటించేవారని గ్రామానికి దూరంగా మద్యం దుఃఖానాలు ఉండేవని బెల్టు షాపులు బెడద ఇంతలా ఉండేదికాదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కల్తీ మద్యం లేకుండా చేయాలని డిమాండ్ చేశారు .అనంతరం ఆళ్లగడ్డ మాజీ శాసనసభ్యులు గంగుల భిజేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో ఎక్సైజ్ శాఖ అధికారులకు వినతి పత్రం అందజేసినట్లు సర్పంచ్ ఎం సి నరసింహారెడ్డి పేర్కొన్నారు.

## " చీఫ్ మినిస్టర్ కప్ - 2025 -26" క్రీడాకారుల వివరాలు



ములుగు జిల్లా బ్యూరో, అక్టోబర్ 14( నంది పత్రిక) రాష్ట్ర క్రీడల డైరెక్టర్ ఆదేశాల ప్రకారం తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం జిల్లా, రాష్ట్ర స్థాయిలో చీఫ్ మినిస్టర్ కప్ %--% 2025 -26 జరుపుకొనుటకు అవసరమైన నిర్దిష్ట సమాచారం కొరకు రిటైర్డ్ పిడిఎస్/పిఇ టి లు మాజీ జాతీయ క్రీడాకారులు ప్రస్తుత జాతీయ క్రీడాకారుల పేరు, హోదా, క్రీడా పేరు, ఫోన్ నెం, గ్రామ్ పంచాయత్/మండల్/జిల్లా వివరాలను సమర్పించాలని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ, హైదరాబాద్ వారు కోరనైనది. ఇట్టి సమాచారం యం. సర్దార్ సింగ్ జిల్లా యువజన క్రీడల అధికారి కార్యాలయం ములుగు నందు నేరుగా 15.10.2025 న ఉదయం 10 గం., కు సమర్పించ వలసినదిగా ఒక ప్రకటనలో తెలిపినారు. సమాచార నిమితము ఫోన్ నెం 9676534013 ను సంప్రదించగలరు.

## తెలంగాణ రైజింగ్ విజన్ -2047 సర్వేలో ప్రజలు, ఉద్యోగులు పాల్గొనాలి

ములుగు జిల్లా బ్యూరో, అక్టోబర్ 14( నంది పత్రిక) తెలంగాణా రాష్ట్రాన్ని రానున్న రోజుల్లో అభివృద్ధి, సంక్షేమ రంగాలలో అగ్రగామిగా నిలబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ విజన్ -2047 డాక్యుమెంటు ను రూపొందిస్తోంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా రూపొందిస్తున్న ఈ విజన్ 2047 డాక్యుమెంట్ రూపకల్పనలో ప్రతి ఒక్క పౌరుడి భాగస్వామ్యం ఉండేలా సిటిజన్ సర్వే చేపట్టారు. అక్టోబర్ 10వ తేదీన ప్రారంభమైన ఈ సర్వేలో రాష్ట్ర ప్రజలు, ఎన్.ఆర్.ఐ లు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు. కాగా ఈ తెలంగాణ రైజింగ్ విజన్ -2047 సర్వేలో రాష్ట్రంలో వివిధ శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థల్లో విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరూ పాల్గొని తమ విలువైన సలహాలు, సూచనలు అందించాల్సిందిగా కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం సర్క్యులర్ జారీ చేసింది. ఈ నెల 25 వ తేదీ వరకు జరిగే విజన్-2047 సర్వేలో అందరు ఉద్యోగులు పాల్గొనడంతో పాటు ఈ సర్వే యొక్క లింక్ ను, క్యూ ఆర్ కోడ్ ను తమ తమ కార్యాలయాల్లో ప్రదర్శించడంతో పాటు విస్తృత ప్రచారం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా రామ క్రిష్ణా? రావు జారీ చేసిన ఆ సర్క్యులర్ లో ఆదేశించారు. ఈ సర్వేలో పాల్గొనేందుకుగాను .తెలంగాణ.గవర్నమెంట్. ఇన్/ తెలంగాణారైసింగ్/ అనే లింక్ ద్వారా పాల్గొనాలని సీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.




## వేర్వేరు కేసులలో నేరస్థులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచిన పోలీసులు.

కేసముద్రం, అక్టోబర్ 14(నంది పత్రిక): కేసముద్రం పోలీస్ స్టేషన్ పరిధిలో వేర్వేరు కేసులలో తప్పించుకు తిరుగుతున్న నేరస్థులను కేసముద్రం ఎస్ఐ క్రాంతి కిరణ్ మంగళవారం అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచారు. 2018లో ఐపీసీ అండర్ సెక్షన్ 506, 509 కేసు న%శ%.73/2018 నేరస్థుడు మండలంలోని ధర్మారం గ్రామ పంచాయతీ పరిధి వెంకట్ తండాకు చెందిన బానోతు సురేష్(25), 2021లో ఐపీసీ అండర్ సెక్షన్ 324 కేసు న%శ%.144/2019 నేరస్థుడు కేసముద్రం స్టేషన్ పరిధి గిర్ని తండాకు చెందిన అంగోతు భద్రు(35) లు కోర్టుకు హాజరు కాకుండా తప్పించుకు తిరుగుతుండడంతో అడిషనల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జారీ చేసిన నాన్ బెయిల్ వారెంట్ ప్రకారం పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. 2025 లో ఇనుగుర్తి గ్రామంలో ఖాళీ జాగ గురించి జరిగిన గొడవలో ఒక వ్యక్తిని ఇనుపరాడ్ తో వెయ్యిపై కొట్టి గాయపరిచిన మోటామారి మహేందర్(42) పైన 186/2025 ప్రకారం కేసు నమోదు చేయగా మంగళవారం కేసముద్రం%శ% ఎస్ఐ క్రాంతి కిరణ్ అరెస్ట్ చేసి ముగ్గురిని మహబూబాబాద్ కోర్ట్ లో హాజరు పరిచారు. మేజిస్ట్రేట్ ఉత్తర్వుల మేరకు జైలుకు పంపించారు.



## వైద్యులు మరియు వైద్య సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంది వైద్య సేవలు అందించండి

**రెండు తాత్కాలిక ఆసుపత్రులు**
**ఆసుపత్రి అడిషనల్ డి ఎం ఈ - సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు.**

కర్నూలు నంది పత్రిక.....కర్నూలు రాగమయూరి వద్ద ఏర్పాటు చేసిన గౌరవ ప్రధాన మంత్రి వర్యులు నరేంద్ర మోదీ పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ జీఎస్టీ సభా ప్రాంగణంలో రెండు తాత్కాలిక ఆసుపత్రులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ప్రముఖులతో పాటు ప్రజలకు అత్యవసర సమయంలో ప్రాథమిక సేవలందించ నున్నట్లు తెలిపారు.వైద్యులు మరియు వైద్య సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండి వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలియజేశారు. ప్రముఖులకు పది పడకల ఆసుపత్రి, సామాన్య ప్రజలకు 20 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేసి, ఆసుపత్రికి తరలించేందుకు వీలుగా 15 పార్కింగ్ ప్రదేశాల్లో 104, 108 అంబులెన్సును సిద్ధంగా ఉంచుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆసుపత్రి ఇంచార్జ్ సి ఎస్ ఆర్ ఎం ఓ, డా.వెంకటరమణ, డిసిహెచ్ఎస్, డా.జఫ్రుల్లా, అసోసియేట్ ప్రొఫెసర్, డా. శివబాల, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నంది పత్రిక

బుధవారం 15-10 -2025

# అన్ని అర్హతలు ఉన్న ఒకేషనల్ కాలేజ్ లెక్చరర్ లకు న్యాయస్థానం ద్వారా రెగ్యులరైజేషన్ సాధించి తీరుతాం.

**ముఖ్యమంత్రి, ప్రభుత్వంపై వస్తున్న ఆరోపణల్లో రెగ్యులర్ కాని వారి ప్రస్తావన తేవడం సిగ్గుచేటు. ఒకేషనల్ క్వాలిఫైడ్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆకుల రవిశంకర్.**



**కేసముద్రం, అక్టోబర్ 14(నంది పత్రిక):** ఒకేషనల్ క్వాలిఫైడ్ లెక్చరర్స్ పై గత ప్రభుత్వం మానవతా ద ృక్పథం చూపలేదని, మా వద్ద డబ్బులు, అప్పటి మినిస్టర్ ల వద్ద, అధికారుల వద్ద పలుకుబడి ఉండి ఉంటే మేము కూడా రెగ్యులర్ అయ్యే వాళ్ళమని క్వాలిఫైడ్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆకుల రవిశంకర్ దుయ్యబట్టారు. మాకు రెగ్యులర్ చేపిస్తామని మమ్మల్ని వెంట తిప్పుకున్నవారే నేడు నీతులు వల్లించడం సిగ్గు చేటన్నారు. మాకు తెలంగాణ బైఫరకేషన్ సమయాన కమలనాథన్ కమిటీ తెలంగాణ ఒకేషనల్ కు 842 శాంక్షన్ పోస్ట్ లు కేటాయించిన కానీ ఇప్పుడు 613 పోస్ట్ లు ఉన్నట్లు చూపిస్తున్నారు. అధికారుల తప్పుల వలన పోస్ట్ లు దారిమల్లి ఇప్పుడు లేవు అంటున్నారు. మా పోస్ట్ లు వేరే గ్రూప్ లలో ఉన్నాయని చెప్పుతున్నారు. వాటిని కన్వర్ట్ చేసి రెగ్యులర్ చెయ్యండి అని రెగ్యులర్ కానీ వోకేషనల్ అధ్యాపక ఆడపడుచులు, అక్క చెల్లెళ్ళు అందరూ గత ప్రభుత్వ మంత్రి హరీష్ రావు ఇంట్లో కూర్చొని రాఖీ పౌర?మి రోజు కన్నీటి పర్యంతమైనా అతడి మనసు కరగలేదని, మమ్మల్ని కావాలని చిన్నచూపు చూశారని రవిశంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. తమకు జీవో 16 కొట్టి వేస్తున్నట్టు సమాచారం లేదని, ఒకవేళ ఉండి ఉంటే మేము డివిజనల్ బెంచ్ కు మా క్వాలిఫైడ్ లెక్చరర్స్ అసోసియేషన్ వాదన వినిపించి ఉండేవారిమని అన్నారు. ఇప్పటికైనా ఆర్టికల్ 14 ఉల్లంఘించి జరిగిన నియామకాలను మేము ప్రశ్నిస్తామన్నారు. తమకు కూడ సమానత్వపు హక్కు దక్కేవరకు విశ్రమించకుండా పోరాడుతామన్నారు. కోర్టు ద్వారానే రెగ్యులర్ అయ్యేందుకు న్యాయస్థానాల్లో పోరాడుతున్నామని, సమానత్వపు హక్కును సాధించి తీరుతామని పేర్కొన్నారు. కొన్ని సంఘాలు తమకు సహాయం చేయకపోగా హానిచేసిన సందరాలు కూడా ఉన్నాయన్నారు. మీరు అన్నట్లుగా మా దగ్గర డబ్బులు లేక మేము రెగ్యులర్ కాలేదేమో అని ఇప్పుడు అనిపిస్తుందని రవిశంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టు నుండి రెగ్యులర్ అయినా వారి లాగే మేము వాళ్ళతో పాటే జాయిన్ అయ్యాము. ఇంకా రెగ్యులర్ కానీ మేము రోస్టర్ సిస్టం పాటిస్తూ, రూల్ అఫ్ రిజర్వేషన్ ప్రకారం ఆర్ జె డి నోటిఫికేషన్ ఇస్తే జాయిన్ అయిన వాళ్ళము మాలో 90 శాతం ఉన్నాము. కానీ 20 సంవత్సరాల నుండి పని చేస్తున్న మమ్మల్ని పోస్ట్ లు లేవు అని రెగ్యులర్ చెయ్యలేదు. పోస్ట్ లు లేకుండ 20 సంవత్సరాల నుండి ఎలా తమతో విద్యాబోధన చేపించుకున్నారో అధికారులు సమాధానం చెప్పాలన్నారు. రెగ్యులర్ అయిన వాళ్లలో కొందరికి పోస్ట్ లు లేకున్నా 2017లో 170 జి.ఓ ప్రకారం పోస్టు శాంక్షన్ చేసి 16 జి.ఓ కు విరుద్ధంగా రెగ్యులర్ చేశారు, బాండ్ లేని వాళ్ళని, వేరే స్టేట్ లొ డిస్టెన్స్ లో చదివిన వారిని, లెక్చరర్ పోస్ట్ లలో జాయిన్ అయ్యాక క్వాలిఫికేషన్ తెచ్చుకున్న వాళ్ళని, పెర్సెంటేజ్ తక్కువగా ఉన్న ప్రతి ఒక్కరిని రెగ్యులర్ చేశారు, కానీ ఒకేషనల్ లో అన్ని అర్హతలు ఉన్న, ఉస్మానియా, కాకతీయ, నాగార్జున యూనివర్సిటీ లలో రెగ్యులర్ కోర్స్ లు చదివినా, ఇంటర్ బోర్డు వాళ్ళు ఇచ్చిన నోటిఫికేషన్ ద్వారా జాయిన్ అయినా మమ్మల్ని రెగ్యులర్ చెయ్యక పోవడం వలన వాళ్ళు నిజంగా డబ్బులు ఇచ్చి రెగ్యులర్ అయ్యారేమో అనే అనుమానం కలుగుతుందన్నారు. మాకు అన్ని అర్హతలు ఉన్నాయి, మాకు ఏమి ప్రాబ్లమ్ లేదు కావున మేము రెగ్యులర్ అవుతాం అని ఎలాంటి పైరవి చేసుకోలేదు, ఎవ్వరికి డబ్బులు ఇవ్వలేదు. ఏ మినిస్టర్ ను కలవలేదు ఆలా చెయ్యడం వలన నెమో అన్ని అర్హతలు ఉండి మేము ఇప్పుడు రెగ్యులర్ కాకుండా మిగిలి పోయినం అన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షులుగా ఉన్నప్పుడు కలిస్తే అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ కి బహిరంగ లేఖ వ్రాసారు. ఇంతమందిని రెగ్యులర్ చేసి 411 మందిని ఎందుకు రెగ్యులర్ చెయ్యలేదు అని, అయినా అప్పటి ప్రభుత్వం రెగ్యులర్ చెయ్యలేదు. ప్రస్తుత ముఖ్యమంత్రి మా క్వాలిఫికేషన్, సర్టిఫికెట్ లు మరోసారి చెక్ చేపించి మమ్మల్ని రెగ్యులర్ చేపించగలరని వేడుకుంటున్నాము. మీరు ప్రజా ప్రభుత్వం అని, ఆడవాళ్లకు అన్ని రకాలుగా అండగా ఉంటున్నారు. రెగ్యులర్ కాకుండా ఉన్న మా 411 మంది లెక్చరర్ లలో 225 మహిళలే ఉన్నారు. రెగ్యులర్ అయిన వాళ్ళతో పాటు జాయిన్ అయ్యి అన్ని అర్హతలు ఉన్న రెగ్యులర్ కాక మానసికంగా క్రుంగి 5 గురు లెక్చరర్ లు చనిపోయారు. మానసికంగా బాధ పడుతున్న మాకు న్యాయం చెయ్యగలరని ముఖ్యమంత్రిని వేడుకుంటున్నామన్నారు. ఇప్పటికైనా ఒకేషనల్ అధ్యాపకుల పట్ల చిన్నచూపు పక్కనపెట్టి గత ప్రభుత్వం చేసిన తప్పును ఈ ప్రజా ప్రభుత్వం సరిదిద్దాలని కోరారు. తమను తక్షణమే రెగ్యులర్ చేసి ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన కింద గ్రామాల అభివృద్ధికి ప్రణాళిక పై అధికారులకు సమీక్ష: జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరంచీఫ్ బ్యూరో: అక్టోబర్ 14,నంది పత్రిక.** జిల్లాలో పీఎంఏజీవై ఆదర్శ గ్రామాలకు సంబంధించి గ్రామ అభివ ృద్ధి ప్రణాళికను రూపొందించి పనులు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు మంగళవారం భీమవరం కలెక్టరేట్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన క్రింద గ్రామాల అభివ ృద్ధికి ప్రణాళిక పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడత 11 గ్రామాలను, రెండో విడత 14 గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా ఎంపిక చేసి 11 గ్రామాలకు బడ్జెట్ను కేటాయించడం జరిగిందని తెలిపారు. 11 గ్రామాల్లో పనులను చేపట్టడం జరిగిందని అన్నారు. రెండు విడతలుగా ఎంపిక చేసిన గ్రామాల్లో గ్రామాభివ ృద్ధి ప్రణాళికలను వెంటనే సిద్ధం చేసి పనులను ప్రారంభించారని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో ఎం.శ్రీహరి, డిపిఓ ఎం.రామ్నాథ్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ముక్కంటి, ఇన్చార్జి జిలా ఎస్సీ వెలేరే అధికారి ఏ.సూరిబాబు, డీఈవో ఇ. నారాయణ, డి ఆర్ డి ఏ పిడి ఎమ్మెస్ ఎస్ వేణుగోపాల్ పాల్గొన్నారు.

## జిల్లాలో ఈ-పంట, ఈ- కెవైసి నూరుశాతం పూర్తి చేయాలి - వ్యవసాయాధికారులతో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి టెలి కాన్ఫరెన్స్



**ఏలూరు, చీఫ్ బ్యూరో అక్టోబర్, 14 :నంది పత్రిక** జిల్లాలో ఈ-పంట, ఈ- కెవైసి నూరుశాతం పనులు త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి వ్యవసాయాధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి మంగళవారం సాయంత్రం ఈ-పంట, ఈ- కెవైసి లపై వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బందితో కలెక్టర్ టెలి కానారేన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందరరేగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో 4. 92 లక్షల ఎకరాలకు సంబంధించి ఈ - పంట నమోదు చేయాల్సి ఉండగా, 96. 6 శాతం 4. 77 లక్షల ఎకరాలలో పూర్తి చేసి, రాష్ట్రంలో రెండవ స్థానంలో నిలిచామన్నారు. దీనిలో 1. 85 లక్షల ఎకరాలలో వరి సాగు ఉన్నదన్నారు. అదేవిధంగా ఈ-కెవైసి కూడా వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. తుఫాను, వరదలు వంటి ప్రక ృతి వైపరీత్యాల సమయంలో రైతులు భీమా, పరిహారం పొందాలంటే ఈ-పంట, ఈ- కెవైసి నమోదై ఉండాలన్నారు. కావున గ్రామ స్థాయిలోని వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులకు ఈ-పంట, ఈ- కెవైసి లపై అవగాహన కలిగించి నూరు శాతం ఈ-పంట, ఈ- కెవైసి పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ భాషా, వ్యవసాయ శాఖ ఏడి లు, మండల వ్యవసాయ శాఖాధికారులు, ప్రభ ృతులు పాల్గొన్నారు.

## వాయు కాలుష్య నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టండి

**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి**

**వైయస్సార్ కడప జిల్లాచీఫ్ బ్యూరో అక్టోబర్ 14: నంది పత్రిక** కడప నగరంలో వాయు కాలుష్య నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నందు నేషనల్ క్లియర్ ఎయిర్ ప్రోగ్రాం కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో వాయు కాలుష్య నియంత్రణ అమలుపై ఏర్పాటైన జిల్లా స్థాయి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన జరిగింది. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ...కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ఆదేశాల మేరకు దేశంలోని వాయుకాలుష్యం కలిగిన 132 నగరాలలో కాలుష్య నియంత్రణకు ప్రణాళికబద్దముగా చర్యలు తీసుకోవాలని ఆదేశించినదన్నారు. వాటిలో కడప నగరం ఒకటని, ఈ ప్రాంతంలో వాయు కాలుష్యం వ్యాపించడంపై మూలకారణాలు తెలుసుకుని, వాటిని నియంత్రించేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికబద్ధంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా కాలుష్య నియంత్రణకు నగరంలో పెద్దఎత్తున మొక్కల నాటే కార్యక్రమాన్ని నిర్వహించాలని, వాహనాల ద్వారా కాలుష్యం వ్యాపించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలో వాయు కాలుష్యం వ్యాప్తి చెందే ముఖ్యమైన ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాలలో వాయు కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. నగర ప్రజలకు స్వఛమైన గాలిని అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. వాయు కాలుష్య నియంత్రపై తీసుకోవలసిన చర్యలపై ప్రజలకు కూడా అవగాహన కలిగించేందుకు కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.



## మంచి మనస్సు కలిగిన వ్యక్తి జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్

**జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ గా, సబ్ కలెక్టర్ గా రాఘవేంద్ర మీనా జిల్లాకు చేసిన సేవలు ఎనలేనివి : జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్**

**తిరుపతి, చీఫ్ బ్యూరో అక్టోబర్ 15 నంది పత్రిక:** జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ గా పని చేసి పరిశ్రమల డైరెక్టర్ గా, బదిలీ పై ఢిల్లీకి వెళ్తున్న సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా చేసిన సేవలు ఎనలేనివి అని, జిల్లాలో సమర్ధవంత%శీ%గా పనిచేశారని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ కొనియాడారు. మంగళవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పరిశ్రమల డైరెక్టర్ గా, గా బదిలీపై వెళ్తున్న జాయింట్ కలెక్టర్ శు భం బన్సల్, బదిలీపై ఢిల్లీకి వెళ్తున్న రాఘవేంద్ర మీనా కు ఆత్మీయ వీడ్కోలు సమావేశం మున్సిపల్ కమిషనర్ మౌర్య, డి ఆర్ ఓ నరసింహులు తో కలిసి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ అధ్యక్షతన కలెక్టరేట్లో సమావేశ మందిరంలో ఏర్పాటు చేశారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జాయింట్ కలెక్టర్ మంచి మనసున్న వ్యక్తి అని, వారు సమర్ధవంతంగా జాయింట్ కలెక్టర్ గా తమ బాధ్యతలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. క్లిష్టమైన తిరుపతి జిల్లా లో రెవెన్యూ కు సంబంధించిన భూ సమస్యల పై పరిష్కార దిశగా %శ్రీ%ఎంతో క ృషి చేశారని తెలిపారు. కష్టపడ్డారని తెలిపారు. భూ సమస్యలకు సంబంధించి ఎక్కడ ఎక్కువ మంది లబ్ధి పొందుతారు అలాంటి విషయాలపై క్షుణ?ంగా పరిశీలించి పరిష్కారం చూపారని తెలిపారు. జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఇతర విఐపి లు జిల్లాకు సందర్శించినప్పుడు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాయింట్ కలెక్టర్ ఎంతో సపోర్టుగా ఉన్నారని అన్నారు. ఫైల్స్ విషయంలో ఎలాంటి పొరపాట్లు కనిపించకుండా డ్రాఫ్టింగ్ చాలా అదుతేంగా చేశారని వాటి మీద నైపుణ్యం కలిగి ఉన్నారని తెలిపారు. జిల్లాలో శ్రీ సిటీ, నాయుడుపేట సెజ్ , క్రిసిటీ పనులను పరిష్కరించారని తెలిపారు. ఎవరిని ఎక్కడ కూడా నొప్పించకుండా చాలా మెచ్యూరిటీ లెవెల్ లో జిల్లాలో పనిచేశారని ఎలాంటి కల్మషం లేని వ్యక్తి అని తెలిపారు. పిజి ఆర్ ఎస్ కు సంబంధించి అర్జిదారుల ఇంటి వద్దకే నేరుగా వెళ్లి వారి సమస్యలకు పరిష్కారం చూపిన గొప్ప దయగల వ్యక్తి అని తెలిపారు. వారి పనితీరును రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి పరిశ్రమల డైరెక్టర్ గా పదవి రావడం చాలా గొప్ప విషయం అని ఇరువురికి అంతా మంచి జరగాలని కోరుకున్నారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో నేను జాయింట్ కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి జిల్లా కలెక్టర్ గారు ఎంతో సపోర్టుగా ఉండి సూచనలు, సలహాలు ఇచ్చి నాయకత్వంతో ముందుకు నడిపించారని, కలెక్టర్ గారికి ధన్యవాదాలు అన్నారు. తిరుపతి జిల్లా వంటి క్లిష్టమైన జిల్లా అని చాలా ఛాలెంజ్ గా తీసుకొని ఈ జిల్లాలో పనిచేయడం జరిగిందని తెలిపారు. రెవెన్యూ కు సంబంధించి వెబ్ ల్యాండ్ కరెక్షన్స్, మ్యుటేషన్, రైల్వే, నేషనల్ హైవే పెండింగ్ పనులకు సంబంధించిన అన్ని విషయాలలో సమర్థవంతంగా పనిచేయడానికి సంబంధిత రెవెన్యూ అధికారులు చాలా తోడ్పాటును అందించారని వారందరికీ కూడా పేరుపేరునా క ృతజ్ఞతలు అని తెలిపారు. గూడూరు సబ్ కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో పరిశ్రమలు చాలా ప్రాధాన్యత ఉందని వాటికి సంబంధించిన వెబ్ ల్యాండ్ కరెక్షన్స్, ఏపీఐఐసీ భూములకు సంబంధించిన రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, 22%ూ% ముఖ్యమైన పెండింగ్ పనులను కలెక్టర్ గారి ఆధ్వర్యంలో అన్ని సకాలంలో పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి మన్ననలు జాయింట్ కలెక్టర్ గారు పొందడం జరిగిందన్నారు. రైల్వే, నేషనల్ హైవే కి సంబంధించిన పనులలో జాయింట్ కలెక్టర్ స్థాయిలో ప్రతి రికార్డులను క్షుణ?ంగా పరిశీలించి వాటి పరిష్కారానికి క ృషి చేశారని తెలిపారు. ప్రతి సోమవారం జరిగే గ్రీవెన్స్ లో వచ్చే ప్రతి అర్జీలను క్షుణ?ంగా పరిశీలించి, అర్జీ దారులతో ఆత్మీయగా సమస్యలు విని పరిష్కారం చేశారని అన్నారు.అనంతరం జాయింట్ కలెక్టర్, గూడూరు సబ్ కలెక్టర్ దంపతులను జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, డిఆర్ఓ, ఆర్డీవోలు, తాసిల్దార్లు, పలువురు అధికారులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఆర్ డి ఓ లు రామ్మోహన్, భాను ప్రకాష్ రెడ్డి, కిరణ్మయ, జిల్లా అధికారులు, ఆర్డీఓ లు, తాసిల్దారులు, రెవెన్యూ అసోసియేషన్ సభ్యులు పలువురు పాల్గొన్నారు.




## ఎన్ హెచ్ ఆర్ సి. ఖిలా వరంగల్, గీసుకొండ మండల కమిటీల నియామకం

**ఖిలా వరంగల్ మండల అధ్యక్షులుగా కనుకుంట్ల దిలీప్**

**గీసుకొండ మండల అధ్యక్షులుగా వనపర్తి సర్వేశ్వర్**

**నియామక పత్రాలు అందించిన వరంగల్ జిల్లా అధ్యక్షులు మెరుగు రాంబాబు**




**ములుగు జిల్లా బ్యూరో, అక్టోబర్ 14( నంది పత్రిక )** జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఆదేశానుసారం జిల్లాలోని ఖిలా వరంగల్ మరియు గీసుకొండ మండల కమిటీ ఎన్నిక వరంగల్ జిల్లా అధ్యక్షులు మెరుగు రాంబాబు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఖిలా వరంగల్ మండల కమిటీ అధ్యక్షులుగా కనుకుంట్ల దిలీప్ ని మరియు గీసుగొండ మండల అధ్యక్షునిగా వనపర్తి సర్వేశ్వర్ ను ఎన్నుకోవడం జరిగింది. ఖిలా వరంగల్ మండల ప్రధాన కార్యదర్శిగా కొండబత్తిని పవన్., ఉపాధ్యక్షులుగా సాంబే సంపత్, ప్రచార కార్యదర్శిగా నమాని సాయి పవన్, ని ఖిలా వరంగల్ మండల్ కమిటీగా నియమించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి ఈ సందరరేగా జిల్లా అధ్యక్షులు రాంబాబు మాట్లాడుతూ అవినీతి రహిత సమాజం కోసం చేస్తున్న పోరాటంలో నీతి నిజాయితీగా రాష్ట్ర, జిల్లా కమిటీల ఆదేశాల మేరకు పనిచేయాలని ఆయన సూచించారు. నూతనంగా మండల అధ్యక్షునిగా నియామకమైన కనుకుంట్ల దిలీప్ గారు మాట్లాడుతూ అవినీతి రహిత సమాజం కోసం మరియు కమిటీ నియమ నిబంధనలకు లోబడి మా యొక్క విధులు నిర్వహిస్తానని ఆయన తెలిపారు. ఈ యొక్క కార్యక్రమానికి రాష్ట్ర ఈసీ సభ్యులు జవహర్లాల్ నెహ్రూ నాయక్, గ్రేటర్ వరంగల్ అధ్యక్షులు కోమాండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి నాయకపోడు లక్ష్మీ దేవర్లకు విడదీ సత్రాన్ని ఏర్పాటు చేయాలి

**జాతీయ ఎస్టీ కమిషన్ జాటోత్ హుస్సేన్ నాయక్ ని కలిసిన ఆదివాసి నాయకపోడ్ ములుగు జిల్లా అధ్యక్షులు కొత్త సురేందర్**



**ములుగు జిల్లా బ్యూరో, అక్టోబర్ 14( నంది పత్రిక )** ఆదివాసి నాయకుడు సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్త సురేందర్ హైదరాబాద్ లోని మాదాపూర్ కార్యాలయం లోని జాతీయ ఎస్టీ కమిషన్ కలసి వినతి పత్రాలు అందజేశారు . ఈ కార్యక్రమంలో ఉద్దేశించి మాట్లాడుతూ సమ్మక్క సారల మహా జాతరను పురస్కరించుకొని మేడారం మహా జాతరలో ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా సమ్మక్క సారలమ్మ కు ఆడబిడ్డ అయినా ఆదివాసి నాయకపోడ్ కులదైవం ఆరాధ్య దైవమైన లక్ష్మీదేవరా ప్రతి మేడారం మహా జాతరకు జంపన వాగులో స్నానం ఆచరించి తథానంతరం సమ్మక్క సారమ్మ గద్దలను ఆదివాసీ నాయకపోడు ఆచార సంస్కృతి సంప్రదాయం ప్రకారం పూజలు నిర్వహించి తథానంతరం లక్ష్మీ దేవర్లు చెట్టుకు పుట్టకు ఎక్కడపడితే అక్కడ దేవర్లకు ఒక స్థానం అంటూ లేకుండా జనావాసంలో తొక్కుటలో ఉండటం జరుగుతుంది దీనివల్ల ఆదివాసి నాయకపోడ్ కులస్తులకు కీడు సంభవించే అవకాశం ఉందని ఆదివాసీ నాయకపోడ్ కులస్తులు పేద్దలు భావిస్తున్నారు . కావున తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లక్ష్మీ దేవర్లు మేడారం మహా జాతరకు దాదాపుగా 150కి పైగా లక్ష్మీదేవర్లు మహా జాతరను ఆచరించే మొక్కలు అప్పజెప్పడం జరుగుతుంది కావున ఈ మొక్కలు అప్పజెప్పిన అనంతరం లక్ష్మీ దేవర్ల విడతి సత్రాన్ని ఏర్పాటు చేయవలసిందిగా జాటోత్ హుస్సేన్ నాయక్ వారు కోరడం జరిగింది. అదే విధంగా ములుగు గట్టమ్మ దేవాలయం వద్ద అభివ ృద్ధి చేసేవిధంగా కార్యాచరణ చేయవలసిందిగా కోరారు . గట్టమ్మ దేవాలయానికి కావలసిన నిధులను వెంటనే రిలీజ్ చేయాలని కోరడం జరిగింది.

## వేధింపులు ఎదురైతే ధైర్యంగా ఫిర్యాదు చేయాలి.

**షీ టీం ఎస్సై సునంద.**




**కేసముద్రం, అక్టోబర్ 14(నంది పత్రిక):** అపరిచితుల ఫోన్ కాల్స్‌కి ఎవరు కూడా వ్యక్తిగత వివరాలు ఇవ్వకూడదని, అమ్మాయిలకు ఎక్కడైనా ఎప్పుడైనా వేధింపులు ఎదురైతే ధైర్యంగా ఫిర్యాదు చేయాలని షీ టీం ఎస్ఐ సునంద అన్నారు. మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశాల ప్రకారం కేసముద్రం పిఎస్ పరిధిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం షీ టీం, భరోసా, మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షీ టీం ఎస్సై సునంద విద్యార్థిని విద్యార్థులతో మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు లోను కాకుండా తమ భవిష్యత్తుపై ద ృష్టి సారించాలన్నారు. మైనర్ డ్రైవింగ్ చట్టరీత్యా నేరమని, విద్యార్థినిల భద్రతే షీ టీం లక్ష్యమని తెలిపారు. సమాజంలో మహిళలు ఎక్కువగా తెలిసిన వ్యక్తుల నుండే వేధింపులకు గురవుతున్నారని, అలాంటి సందరాల్లో ఎలాంటి భయం లేకుండా షీ టీంను సంప్రదించాలని, ఫిర్యాదు దారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఫిర్యాదుల కోసం అత్యవసర నంబర్: 100, షీ టీం వాట్సాప్ నెంబర్:8712656935, సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ:1930 లలో సంప్రదించాలన్నారు. అలాగే విద్యార్థినిలు టి- సేఫ్ యాప్ ఉపయోగించడం ద్వారా ప్రయాణాన్ని సురక్షితంగా చేసుకోవచ్చని, సోషల్ మీడియాలో వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని తెలియజేస్తూ అనుమానాస్పద లింకులను క్లిక్ చేసి సైబర్ నేరాల బారిన పడకూడదని సూచించారు. ఒకవేళ సైబర్ నేరాల బారిన పడినా అధైర్య పడకుండా వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్1930 ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ సందరరేగా గుడ్ టచ్-బ్యాడ్ టచ్ అవగాహన, పోక్సో చట్టం, మహిళా, బాలల రక్షణ చట్టాల గురించి, మైనర్ డ్రైవింగ్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ మల్లికార్జున, హైస్కూల్ ఇన్చార్జి హెచ్ఎం జి.శ్రీనివాస్, కాలేజీ, స్కూల్ అధ్యాపక బ ృందం, షీ టీం సిబ్బంది ఎఎస్ఐ సుధాకర్, హెడ్ కానిస్టేబుల్ సుధాకర్, మహిళా కానిస్టేబుల్ లు అరుణ, పార్వతీ, భరోసా రేణుక, మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం సిబ్బంది సుప్రజ తదితరులు పాల్గొన్నారు.

## రేపు ప్రధాని నరేంద్ర మోడీ సభను విజయవంతం చేద్దాం

**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 14, నంది పత్రిక** ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఈ నెల 16 వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటనలో సభను ఆళ్లగడ్డ నియోజక వర్గం లోని నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేద్దామని ఆళ్లగడ్డ తాలూకా కోఆర్డినేటర్ ఎమ్మెల్యే నక్క ఆనంద్ బాబు, కో- కోఆర్డినేటర్ బుచి రాంప్రసాద్, ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్, రెగ్యులర్ అబ్జర్వర్ పీవీ పవన్ కుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం వారు ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ నివాసంలో టిడిపి సీనియర్ నాయకుడు భార్గవ్ రామ్, యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి లతో, ఆళ్లగడ్డ తాలూకాలోని 6 మండలాల కన్వీనర్లతో సమావేశంలో నిర్వహించారు. ఈ సందరరేగా వారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సభను విజయవంతం చేయుతకు ప్రణాళికను చర్చించారు. అనంతరం సీనియర్ నాయకుడు భార్గవ్ రామ్, యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి లు ఎమ్మెల్యే నక్క ఆనంద్ బాబు, బూచి రాంప్రసాద్, ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్, ఆళ్లగడ్డ అబ్జర్వర్ పివి పవన్ కుమార్ రెడ్డి లను శాలువా, బొకే లతో సన్మానించారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GSTIN 37AMRPM5719R1ZX EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id:nandipatrika@gmail.com